==================================================================
Language in India www.languageinindia.com ISSN 1930-2940 Vol. 19:6 June 2019
==================================================================

# A Study of Idioms and Proverbs Translation in *Kanyasulakm* Drama (From English and Hindi Translations)

## With a Brief Introduction to the Telugu Dissertation in English

**AVVK. Chaitanya**

==============================================================

Translation is the transfer of information from one language (Source Language) to another (Target Language). The method to translate is not as simple as the word sounds. The process of translation depends on the text or content or genre of a particular work. This transforms translation from mere process to a science creating many more methods -- Poetry translation, Prose translation, Scientific translation, Literary translation, etc.

Poetry translation is considered to be tough. However, prose translation is not a cake walk. When the problems of these two forms coexist in the same text, this becomes a great challenge to the expertise of the translator.

Translation of idioms and proverbs is one such challenge. For this reason, I choose to analyze the translation of idioms and proverbs from Telugu to English and Hindi. For this I selected the *Kanyasulkam* drama and its English and Hindi translations. *Kanyasulkam* is the well-appreciated drama from the early years of 20th century written by Gurajada Apparao.

The first chapter contains three parts. The first part explains the language in *Kanyasulkam* drama. The present research mainly focuses on the idioms and proverbs in the drama because they are part of every language (mostly vernacular).

Guraja Apparao, the writer of this social drama, strongly believed that the colloquial language is the best medium to increase the readability. Hence, he used colloquial as well as dialect forms and expression (mainly of Kalingandhra region) in his drama.

The second part contains the definitions and features of idioms and proverbs. Understanding the features of idioms and proverbs will make translation somewhat easier.

The second chapter contains two parts. The first part explains the significance of idioms and proverbs in *Kanyasulkam* drama. Some idioms and proverbs unfold the nature of characters while some others helped in elevating the irony and satire. A few of them related to the historical aspects too. The second part deals with the translation methods of Idioms and Proverbs.

The first part of third chapter reviews briefly the English translation of *Kanyasulkam* by Velcheru Narayana Rao entitled 'Girls for Sale'. In view of Narayana Rao, no one has fully understood Guraja Apparao's social outlook in writing *Kanyasulakm* to date. Some of the reasons he presented were not good enough to support his theory.

The second part of third chapter analyzes the methods employed for the translation of idioms and proverbs. Narayana Rao adopted five ways to translate idioms and proverbs of *Kanyasulkam* (Telugu) into English. Surely the translation of idioms and proverbs is a difficult task.

Narayana Rao mostly applied 'Sense for Sense' translation method. The prime reason for choosing the above method lies in the cultural distance between the Source Language (Telugu) and Target language (English). The translator used 'Deletion' as one of the methods which needs serious discussion. A few of the translated idioms and proverbs didn't give the exact meaning as in Source Language; a few gave completely different meaning. Hence it is suggested that the translator should have focused more rigorously on this point.

Like the third chapter, the fourth chapter is also divided into two main parts.

The first part reviews the Hindi translation of *Kanyasulkam* by M.B.V.A.R. Sharma entitled *Kanyasulk*. The Hindi translation seems to be quite appropriate in Hindi. This might be because of the similarity in social and cultural structures of Source Language (Telugu) and Target Language (Hindi) societies. Even though Hindi and Telugu are not sister languages, they exist in close proximity. Based on the two reasons mentioned earlier, these two languages are less alien to one another when compared to English. Yet in some places, footnotes are required even for the Hindi readers to understand Telugu culture.

The second part of the chapter analyzes the practices taken by the translator in translating idioms and proverbs from Telugu to Hindi. Sharma applied four methods to translate them and the most extensively used one was 'Sense for Sense' translation. But it is also noticed that the number of equivalent idioms and proverbs is much greater between the original and Hindi version than between Telugu original and the translated version in English.

It is quite necessary that the translator should focus on each and every aspect while translating. If one rushes to translate in a a hurry, this may affect the quality of translated work. To lessen the burden on translator, unique tools are required. Bilingual dictionary for idioms and proverbs is one such tool. Thus, the translator can focus more on other issues. The dictionary will help to prevent deletions. The present research analysis suggests the construction of Bilingual dictionary of idioms and proverbs for different languages.

# Kan'yāśulkam nāṭakam - jātīyālu, sāmetala anuvāda pariśīlana
# (*āṅgla, Hindī bhāṣala anuvādālalō*)

# A Study of Idioms and Proverbs Translation in *Kanyasulakm* Drama
# (From English and Hindi Translations)

**A Dissertation Submitted to the University of Hyderabad in Partial Fulfillment of the Degree of Master of Philosophy In TELUGU**

By

**AVVK CHAITANYA**

**avvk.chaitanya@gmail.com**

**Department of Telugu**
**School of Humanities**
**University of Hyderabad**
**Hyderabad – 500046**
**June, 2016**

# కన్యాశుల్కం నాటకం - జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన

*(ఆంగ్ల, హిందీ భాషల అనువాదాలలో)*

## A Study of Idioms and Proverbs Translation in Kanyasulakm Drama
## (*From English and Hindi Translations*)

**ఎం. ఫిల్. పట్టం కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పరిశోధనా వ్యాసం**


**పరిశోధన**
**ఎ. వి. వి. కె. చైతన్య**

**పర్యవేక్షణ**

**ఆచార్య జి. అరుణ కుమారి**

**తెలుగు శాఖ**

**మానవీయ శాస్త్రాల విభాగం**

**హైదరాబాదు విశ్వవిద్యాలయం**

**హైదరాబాదు – 500046**


**జూన్, 2016**

# DECLARATION

I, ***AVVK Chaitanya*** hereby declare that this Dissertation entitled ***"Kanyasulkam Natakam – Jatheeyalu, Samethala Anuvada Pariseelana" (Angla, Hindi Bhashala Anuvadalalo)*** is my bonafide research work and is free from plagiarism.

**AVVK. Chaitanya**

# కృతజ్ఞతలు

నిరంతర ప్రోత్సాహంతో, నిండైన మనసుతో, సవిమర్శనాత్మక సూచనలతో ఈ పరిశోధనకు అన్ని విధాలా సహకరించిన పర్యవేక్షకులు ఆచార్య జి. అరుణ కుమారిగారికి సుమనఃపూర్వక సవినయ నుతంజలి.

ఎమ్. ఎ. లో తమ బోధనల ద్వారా నన్నీ స్థాయికి చేర్చిన తెలుగు శాఖ అధ్యాపకవర్గం ఆచార్య నడుపల్లి శ్రీరామరాజుగారికి(విశ్రాంత ఆచార్యులు), ఆచార్య శరత్‌జ్యోత్స్నా రాణిగారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణగారికి, ఆచార్య జి. అరుణ కుమారిగారికి, ఆచార్య రేమిల్ల వెంకట రామకృష్ణశాస్త్రిగారికి, డాక్టర్ దార్ల వెంకటేశ్వరరావుగారికి, డాక్టర్ పిల్లలమర్రి రాములుగారికి, డాక్టర్ పమ్మి పవన్‌కుమార్‌గారికి, డాక్టర్ బి. భుజంగరెడ్డిగారికి, డాక్టర్ డి. విజయలక్ష్మిగారికి, డాక్టర్ డి. విజయకుమారిగారికి నతమస్తకంగా నమస్కరిస్తున్నాను.

కన్యాశుల్కం నాటకాన్ని పాఠంగా బోధించి, అందులో అధ్యయనాత్మకమైన కొత్త వెలుగులు చూపించిన ఆచార్య తుమ్మల రామకృష్ణగారికి, అనువాద శాస్త్ర బోధనతోపాటు, ఆ శాస్త్ర అధ్యయనం వైపు ప్రోత్సహించిన డాక్టర్ బి. భుజంగ రెడ్డిగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

తన ఆదరణ, ప్రేరణలతో నన్ను శాశ్వత ఋణగ్రస్తుడిని చేసిన సున్నారి కృష్ణయ్యకు కైమోడ్పులు.

ప్రాణ మిత్రులు, నిస్వార్థ చెలిమి చెలమలు ఈశ్వర రావు, విహారిలను, గ్రీష్మంలోనూ వసంతాలను దర్శించగల సహృదయ సాహితీ మిత్రులు ప్రవీణ్, హరితగార్లను ఈ సందర్భంలో స్మరించకుండా ఉండలేను.

నన్ను అభిమానించి, అన్నివేళలా సహకరించే తమ్ముళ్ళు భాస్కర గుప్త, సాయి గౌతమ, నాగరాజు, ప్రభాకర్, రవి, మస్తానయ్యలకు ప్రేమాశీస్సులు.

తెలుగు శాఖ బోధనేతర సిబ్బంది భవానీ శంకర్, రాంబాబు, గణేశగార్ల సహాయ, సహకారాలకు ధన్యవాదాలు.

నా ఎదుగుదలకు తోడ్పడిన మనుషులకు, నా అభివృద్ధిని ఆకాంక్షించే మనస్సులకు వందన సహస్రాలు.

చైతన్య

ముగ్గురమ్మలకు

తొలి గురువు అమ్మకు

మలి గురువు అక్కకు

తొలి తెలుగు గురువు సుజాత మేడమ్‌కు

# విషయ సూచిక

**అధ్యాయం – 1: పరిచయాలు** **1-15**

1. 1. కన్యాశుల్కం భాష - పరిచయం -8

1. 2. జాతీయాలు, సామెతలు - పరిచయం -8

1. 2. 1. జాతీయాలు - పరిచయం -8

a. జాతీయాలు – నిర్వచనాలు -9

b. జాతీయాలు – లక్షణాలు -10

c. జాతీయాలు – వర్గీకరణ -11

1. 2. 2. సామెతలు - పరిచయం -12

a. సామెతలు – నిర్వచనాలు -12

b. సామెతలు - లక్షణాలు -14

c. సామెతలు – వర్గీకరణ -15

**అధ్యాయం -2: పరిశీలనలు** **16-35**

2. 1. కన్యాశుల్కం నాటకం - జాతీయాలు, సామెతల పరిశీలన -17

2. 1. 1. కన్యాశుల్కం నాటకం - జాతీయాల పరిశీలన -28

2. 1. 2. కన్యాశుల్కం నాటకం - సామెతల పరిశీలన -23

2. 2. జాతీయాలు, సామెతల అనువాద విధానాలు - పరిశీలన -28

2. 2. 1. జాతీయాల అనువాద విధానాలు – పరిశీలన -31

2. 2. 2. సామెతల అనువాద విధానాలు – పరిశీలన -34

**అధ్యాయం – 3: కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) లోని జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన** **36-75**

3. 1. కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం(**Girls for Sale**) పరిశీలన -37

3. 2. కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం(**Girls for Sale)** లోని జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన -46

3. 2. 1. కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) లోని జాతీయాల అనువాద పరిశీలన -48

3. 2. 1. a. తెలుగు జాతీయాలు -ఇంగ్లీషు జాతీయాలు -48

3. 2. 1. b. భావానువాదం -52

3. 2. 1. c. పదానువాదం -60

3. 2. 1. d. జాతీయాలు - పదబంధ క్రియలు -62

3. 2. 1. e. తొలగింపు -64

3. 2. 2. కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) లోని సామెతల అనువాద పరిశీలన -66

3. 2. 2. a. తెలుగు సామెత -ఇంగ్లీషు సామెత -67

3. 2. 2. b. భావానువాదం -68

3. 2. 2. c. పదానువాదం -69

**అధ్యాయం – 4: కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం(कन्याशुल्क)లోని జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన** **76-116**

4. 1. కన్యాశుల్కం నాటకం - హిందీ (कन्याशुल्क) అనువాదం పరిశీలన -77

4. 2. కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం (कन्याशुल्क) లోని జాతీయాలు, -78
సామెతల అనువాద పరిశీలన

4. 2. 1. కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం (कन्याशुल्क) లోని జాతీయాల అనువాద పరిశీలన -79

4. 2. 1. a. తెలుగు జాతీయాలు - హిందీ జాతీయాలు -80

4. 2. 1. b. భావానువాదం -88

4. 2. 1. c. పదానువాదం -94

4. 2. 1. d. తొలగింపు -97

4. 2. 2. కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం (कन्याशुल्क) లోని సామెతల అనువాద పరిశీలన -99

4. 2. 2. a. తెలుగు సామెత – హిందీ సామెత -100

4. 2. 2. b. భావానువాదం -103

4. 2. 2. c. పదానువాదం - 105

4. 2. 2. d. తొలగింపు -108

**ముగింపు** **111-115**

**అనుబంధం** (కన్యాశుల్కం నాటకం - జాతీయాలు, సామెతల పట్టిక) **116-152**

**వాడుకున్న పుస్తకాల పట్టిక** **153-157**

# అధ్యాయం - 1
# పరిచయాలు

## 1. 1. కన్యాశుల్కం భాష - పరిచయం:

కన్యాశుల్కం నాటకం గొప్పది అని చెప్పడానికి తగిన కారణాలలో ఒకటి అందులోని భాష. గురజాడ అప్పారావు ఈ నాటకాన్ని రెండు ప్రయోజనాలను ఆశించి రచించానని చెప్పుకున్నారు, ఒకటి సాంఘిక సంస్కరణ, రెండు భాషా సంస్కరణ. గ్రామ్యమని పండితులు నిరసించిన వ్యావహారిక భాషలో సాహిత్య రచన, విద్యాబోధన చేయవచ్చని గిడుగు రామ్మూర్తి పంతులు సిద్ధాంతపరమైన ఉద్యమం నడిపారు. గురజాడ తన రచనల ద్వారా ఈ సిద్ధాంతానికి అనువర్తనంగా సాహిత్య, ప్రక్రియా పరమైన ఉద్యమాన్ని నడిపారు. “No argument in favor of a Vernacular Literature is needed with persons who are conversant with the history of English dialects and the Prakrits, and I know it is: not arguments that will evolve a new Literary Dialect for Telugu. A great writer must write and make it. Let us prepare the ground for him” [సాహిత్యంలో వాడుక భాష అవసరాన్ని గురించి ఇంగ్లీషు, ప్రాకృత భాషల చరిత్ర తెలిసినవారితో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. చర్చలవల్ల తెలుగులో (వాడుక భాషా ప్రాధాన్యం గల) కొత్త సాహిత్య భాష తయారుకాదన్న విషయం నాకు తెలుసు. ఒక గొప్ప రచయిత రచనల ద్వారా మాత్రమే అది సాధ్యం. అలాంటి రచయితకు పునాదిని ఏర్పరుద్దాం], (గోపాలకృష్ణ, పెన్నేపల్లి (సం). 2012: 215). పైన చెప్పినట్టు సాహిత్యంలో వ్యావహారిక భాషా వాడకానికి గురజాడ బలమైన పునాదినే అందించారు. భాష పరంగా గురజాడ వాణి, బాణీ గట్టిగా వినిపించింది కన్యాశుల్కంలోనే, అది కూడా మలికూర్పులో. తన సమకాలికులైన వీరేశలింగం పంతులు, కొమర్రాజు లక్ష్మణరావు, చిలకమర్తి లక్ష్మీ నరసింహం, పానుగంటి లక్ష్మీనరసింహం వంటి సాహితీవేత్తలు సరళ గ్రాంధిక భాషలో రచనలు చేసేవారు. వ్యావహారిక భాషకు దగ్గరగా ఉన్నా గ్రాంధిక భాషా లక్షణాలు కూడా సరళ గ్రాంధికంలో

కనిపిస్తాయి. ఈ సరళ గ్రాంధికం వల్ల భాషకు జరిగే మేలు కంటే కీడే ఎక్కువని గురజాడ అభిప్రాయం. పూర్తిగా వాడుక భాషలో రాసిన కన్యాశుల్కం ద్వారా తన వాదనకు సరిపోయే ఉపపత్తులను చూయించారు గురజాడ అప్పారావు.

"తొలికూర్పు వ్యావహారిక భాషలో వున్నా, గ్రాంధిక భాషాశైలి కొంతవరకూ కనిపిస్తుంది. పాత్రల పేర్లలోనేకాక వాక్యాల్లో, క్రియల్లో కూడా గ్రాంధిక ఛాయలు కనిపిస్తాయి "(వీరయ్య, నరాల. 1985: 106). ఉదాహరణకు కన్యాశుల్కము తొలికూర్పు ప్రథమాంకం, ఒకటో రంగంలో గిరీశం స్వగతం –"సాయంకాలమైనది. పూటకూళ్ళమ్మకు సంతలో సామాను కొనిపెట్టుతానని నెలరోజులైనది పదిరూపాయలు పట్టుకువెళ్ళి డ్యాన్సింగు గర్లుకింద ఖర్చు పెట్టినాను. యీవేళ ఉదయము పూటకూళ్ళమ్మకూ నాకూ యుద్ధము అయిపోయినది. బుర్ర బద్దలు కొడదామా అన్నంతకోపం వచ్చినది. కాని, పూర్ రిచర్డు చెప్పినట్లు పేషెన్సు వుంటేనే కాని లోకములో పని జరగదు"( గోపాలకృష్ణ, పెన్నేపల్లి (సం). 2012:).

తొలికూర్పు ముందుమాటలో గురజాడ కన్యాశుల్కం హాస్యనాటకం అని చెప్పడంవల్ల సంప్రదాయ భాషాపండితులు తొలికూర్పు భాషను అంతగా పట్టించుకోలేదు. మలికూర్పు ముందుమాటలో గురజాడ వ్యక్తం చేసిన అభిప్రాయాలు, నాటకంలోని వ్యావహారిక భాష, పండితుల విమర్శలకు అవకాశం ఇచ్చాయి. రెండుకూర్పుల మధ్య జరిగిన ఈ భాషా పరిణామానికి గిడుగువారి వ్యావహారిక భాషోద్యమం, రెండవ కూర్పులో పెరిగిన నాటక విస్తృతి కారణాలు."లుబ్ధుని లోభితనం, కన్యాశుల్కం ప్రధాన అంశాలుగా సాగిన నాటకం కన్యాశుల్కం తొలికూర్పు. నాటక సమస్య కన్యాశుల్కమే అయినా సమకాలీన సమస్యలన్నీ మలికూర్పులో చోటుచేసుకున్నాయి"( వీరయ్య, నరాల. 1985: 101 - 102). సమస్యలతోపాటుగా సమకాలీన సమాజ భాషనూ గురజాడ వాడడంతో నాటకం స్థాయి పెరిగింది, విశిష్టమైందిగా నిలిచింది. "సాంఘిక వాస్తవికతను దర్పణంలోవలె యథాతథంగా ప్రతిబింబించిన కళాఖండం మనభాషలోనే కాదు మరే ఇతర భారతీయ భాషల్లోనైనా మొదటిదీ, ఆఖరిదీ కన్యాశుల్కమే అనుకుంటాను" (శ్రీ, శ్రీ. 1951: 51). శ్రీశ్రీ చేసిన ఈ ప్రశంస మలికూర్పుకే చెందుతుంది. అందుకే

సాహిత్యకారులనూ, పరిశోధకులనూ మలికూర్పే ఎక్కువగా ఆకర్షించింది. గురజాడ ఆలోచనలన్నీ రూపుకట్టుకుంది మలికూర్పులోనే. “It more thoroughly represents my mind than the first edition which came only from the surface”. ఇన్ని విశిష్టతలకు కారణమైన మలికూర్పు భాషను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

కన్యాశుల్కం నాటక భాషను ప్రధానంగా మాండలిక భాషగా పేర్కొంటారు. మాండలికం అనేది ఒక భాషలోని వ్యవహార వైవిధ్యాన్ని సూచిస్తుంది. ఒక భాష స్థానిక ప్రత్యేకతలు కలిగి వుండి కూడా, ఇతర ప్రాంతాల్లో (ప్రత్యేకతలు లేకుండా) అదే భాషను మాట్లాడే వారికి అర్థం అవుతూ వున్నపుడు, అటువంటి భాషను ‘మాండలికం’ అంటారు. కాలక్రమంలో ఏవైనా మాండలికాలు ఆ భాషను మాట్లాడే ఇతర ప్రాంతాలవారికి అర్థంకాని పక్షంలో అవి ప్రత్యేక భాషలుగా మారతాయి. మళయాళ భాషను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. కన్యాశుల్కం నాటకంలో వందేళ్ళ కిందటి విజయనగరం ప్రాంత మాండలికం కనిపిస్తుంది. కళింగాంధ్ర మాండలికంలో భాగమైనా ఈ ప్రాంత వ్యవహారానికి కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. అప్పటికే విజయనగరం, విశాఖపట్టణం ప్రాంతాలు విద్యావంతులకు నిలయంగా ఉండేవి. మహారాజాకళాశాల ఆంగ్లవిద్యను ప్రోత్సహించడంవల్ల సంస్కృతాంధ్ర పండితులతోబాటు పాశ్చాత్య విద్యనభ్యసించినవారూ వుండేవారు. దీనితో ఇంగ్లీషు భాషా పదాలూ, నిజాం సంస్థానానికి దగ్గరగా వుండడంవల్ల ఉర్దూ, అరబ్బీ, పర్షియన్ పదాలూ, ఒరిస్సా రాష్ట్రానికి పక్కనే ఉండడం వల్ల ఒరియా పదాలూ కళింగాంధ్ర ప్రాంత వ్యవహారంలో చేరాయి. “ఈ విధంగా కొత్తమాటలకు పాదైన ప్రదేశాన్ని మాండలిక కేంద్రప్రాంతం అంటారు” (కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014: 417). “ఇలా చూసినపుడు కన్యాశుల్కంలోని మాండలిక శైలి కేవలం దేశీయమైన గ్రామీణ శైలి మాత్రమేకాక వివిధ భాషా రూపాలతో కూడిన మిశ్రశైలిగా కూడా కనిపిస్తుంది” (నరసింహమూర్తి, యు. ఎ. 2014: 718). ఎక్కువ అనే అర్థంలో ’లావు’ అన్న పదాన్నీ, నగలు అన్న అర్థంలో ’సరుకులు’ అనే పదాన్నీ వాడడం మాండలిక రూపాలకు ఉదాహరణ. పదాది ’ల’ కారానికి బదులు ’న’కారం వాడడం నేటికీ ఈ ప్రాంత వ్యవహారంలో కనిపిస్తుంది. ఉదాహరణకు అసిరి చూడలేదు అనడానికి ’సూపునేదు’ అంటాడు. లక్షోపలక్షలు అనడానికి

’నచ్చాపనచ్చలు’ అనడంలో సంయుక్తాక్షరం ద్విత్వంగా మారింది. ఇదికూడా మాండలిక భాషా లక్షణమే.

కన్యాశుల్కంలోని భాషను పాత్రోచితమైనదిగా కూడా చెప్పాలి. పాత్రల విద్యాసంస్కారాలను అనుసరించి ఆనాటి సమాజంలోని ప్రజల భాషకు దగ్గరగా గురజాడ పాత్రల భాషను తీర్చిదిద్దారు. అగ్నిహోత్రావధాన్లు, లుబ్ధావధాన్లు వేదం చదువుకున్నా గ్రామాల్లో నివసించేవారు. వీరిభాషలో సంస్కృత ప్రభావ రూపంగా ఊష్మధ్వనులు, మహాప్రాణాలూ అవసరంలేని చోట్ల కూడా వాడడం కనిపిస్తుంది. అగ్నిహోత్రావధాన్లు “అన్నీ వేదాల్లోనే ఉన్నాయిష”, అన్నచోట ’ఉన్నాయిట’ లో ‘ట’కారానికి బదులు ‘ష’కారం వాడాడు. కరటకశాస్త్రికూడా ‘మహాకవుల నాటకాల్లో అష్లా(ట్లా)గే జరిగినట్లు రాశారండి’ అంటాడు. బంట్రోతు Photographer అనే ఆంగ్ల పదాన్ని ’ఫొటిగరాపులు’గా ఉచ్చరిస్తాడు. ఇది పాత్రోచిత ప్రయోగానికి చక్కని ఉదాహరణ. మర్యాద, గౌరవం అనే అర్థాలనిచ్చే ఆబ్‌రూ (ఉర్దూ) పదం ’ఆబోరు’గా మారింది. ”Constable అనే ఆంగ్లపదానికి తెలుగులో వెలుగొందిన శబ్దరూపం కనిష్టీబు. అనుచిత విభాగంవల్ల కనిస్టీబులు లోని ’లు’ అనే అక్షరాన్ని బహువచనంగా భావించి “కనిష్టీబు” అనే ఏకవచన రూపాన్ని తెలుగువారు కల్పించారు. 19వ శతాబ్దంలో “కనిష్టీబు” పదం సర్వేసర్వత్ర కళింగ మండలంలో వ్యవహరింపబడేది” (చక్రధర రావు, ఎల్. 1992: 88).

ఇక గిరీశం మాటల్లోని ఇంగ్లీషు కలిసిన తెలుగు, రాబోయే తరాల్లో భాషావ్యవహారం పొందే మార్పును సూచిస్తుంది. మధురవాణిని వృత్తిచేత తక్కువగా భావించినా ఆమె చదువుకున్నదనీ, గిరీశం దగ్గర కొంతకాలం ఇంగ్లీషు కూడా నేర్చిందనీ తెలుస్తుంది. అందువల్ల విద్యావంతుల భాషనే అనుసరించింది. పోలిశెట్టి, దుకాణదారు, బైరాగి, మునసబు మొదలైన పాత్రలన్నీ విజయనగరం మాండలికమే మాట్లాడినా ఆయా పాత్రల సామాజిక నేపథ్యాలనుబట్టి పదాల వాడకంలో, విరుపులలో, వాక్య నిర్మాణంలో తేడాలు కనిపిస్తాయి. నాటకంలోని ఏ పాత్రా హాస్యం పుట్టించేందుకు మాట్లాడినట్లు అనిపించదు. జీవిత వాస్తవికతను చిత్రించిన ఈ నాటకంలో సహజంగా జీవితంలో ఉండే సునిశితమైన హాస్యం కనిపిస్తుంది. ఇటువంటి హాస్యం

కరుణతో నిండిన విషాదాన్ని పంచుతుందేకాని నవ్వించదు. సన్నివేశగతమైన ఇటువంటి హాస్యానికి పునాది పాత్రోచితమైన సజీవ భాష.

కన్యాశుల్కంలోని భాష పాత్రోచితంగా ఉండడంతో పాటుగా సందర్భానుగుణంగా కూడా ఉంటుంది. సాధారణంగా సంభాషణల్లో ఒకవ్యక్తి మాట్లాడే తీరు అవతలి వ్యక్తి స్థాయిని, విద్యాసంస్కారాలనీ అనుసరించి ఉంటుంది. ఇంట్లో ఒకలా, స్నేహితులతో ఇంకోలా, వేదికలపై మరోలా మాట్లాడుతుంటారు. సందర్భోచితమైన ఇటువంటి భాషావైవిధ్యం కన్యాశుల్కంలో అడుగడుగునా కనిపిస్తుంది. నోరుతెరిస్తే ఇంగ్లీషు, తెలుగులను కలగాపులగంచేసి మాట్లాడే గిరీశం అగ్నిహోత్రావధాన్ల ముందుమాత్రం వీలైనంత తెలుగులోనే మాట్లాడాడు. సారాకొట్టు సన్నివేశంలో దుకాణదారు ద్రేహం, ద్రయ అని లేని రేఫను పదాదిలో చేర్చి మాట్లాడతాడు. ఇవి మాండలికపదాలు కావు. అలాగని ప్రత్యేకించి హాస్యం కోసం చేసిన మార్పులూ కావు. విద్యాగంధం లేకపోయినా శిష్టోచ్చారణ చేసి తన గొప్పతనాన్ని చాటుకోవాలని అనుకొనే పాత్ర దుకాణదారు. అందుకే ఈ పాత్ర సంభాషణల్లో కృతక శబ్దరూపాలు కనిపిస్తాయి. నాటకం మొదట్లో మధురవాణి గిరీశం, రామప్పపంతులుతో మాట్లాడిన తీరును, చివరి సన్నివేశంలో సౌజన్యారావుతో మాట్లాడిన తీరును గమనిస్తే సందర్భోచిత సంభాషణ స్పష్టంగా తెలుస్తుంది. నాటకం చివర మధురవాణి భాషలోని తేడాకు ఆ పాత్ర పొందిన పరిణామం ఒక కారణం అయితే, ఎదుటి వ్యక్తి సౌజన్యారావు కావడం రెండవకారణం. ఒళ్ళుమండడం, కరావుడు చుట్టడం, చేయితడపడం వంటి జాతీయాలు, రెడ్డొచ్చాడు మొదలాడు అన్నాట్ట, అడిగితేనేగాని అమ్మయినా పెట్టదు, అట్నుంచి నరుక్కురావడం వంటి సామెతలు కన్యాశుల్కం నాటక భాషకు మరింత సొగసునూ, తెలుగుదనాన్నీ చేకూర్చాయి.

'కన్యాశుల్కం నాటకం విశ్వసాహిత్యానికి ఎక్కలేక పోయిందనీ అందుకుగల ప్రధాన కారణాల్లో ఒకటి అందులోని భాష ఒక ప్రాంతానికి ఒదిగిపోవడం అనీ, గిరీశం సంభాషణల్లో ఎక్కువగా కనిపించే ఇంగ్లీషు అనీ గుంటూరు శేషేంద్ర శర్మ, గొల్లపూడి మారుతిరావు వంటివారు విమర్శించారు' (శేషేంద్ర శర్మ, గుంటూరు., మారుతిరావు, గొల్లపూడి. 1960: 5-6). దీనికి

సమాధానంగా కన్యాశుల్కం తొలి మలి కూర్పుల తులనాత్మక పరిశీలన చేసిన నరాల వీరయ్యగారు "గ్రామీణ ప్రాంతాల్లోని వారికికూడా సందర్భాన్ని బట్టి కన్యాశుల్కం చాలా వరకూ అర్థమవుతుంది. ఇంతకూ నిరక్షరాస్యులకూ, విశాలజీవితానుభవం లేనివాళ్ళకూ పూర్తిగా అర్థమయ్యే రచన ఎవడూ చేయలేడు" అని వివరించారు. వీరయ్యగారి అభిప్రాయం సరైనదనే చెప్పాలి. గురజాడ కన్యాశుల్కం రచించిన కాలాన్ని సాంఘిక, రాజకీయ, ఆర్థికపరమైన ఇంకా చాలా కారణాలవల్ల ఒక సంధిదశగా చెప్పవచ్చు. ఈ లక్షణం భాష విషయంలోనూ కనిపిస్తుంది. గిరీశం భాష ఇందుకు నిదర్శనం. అన్ని శతాబ్దాలకూ, అన్ని కాలాలకూ మకుటాయమానం కాగల సర్వమానవ సమ్మతమైన రచనను విశ్వసాహిత్యంగా పై విమర్శకులు నిర్వచించారు. కన్యాశుల్కం ప్రధాన సమస్యగా కనిపిస్తున్నా, స్వార్థం పరమావధిగా కరడుగడుతున్న, మానవ మనస్తత్వ చిత్రణ నాటకంలో కనిపిస్తుంది. ఒక్క కన్యాశుల్కాన్ని మినహాయిస్తే బాల్యవివాహాల నుండి వేశ్యావృత్తి వరకూ కన్యాశుల్కం నాటకంలోని సమస్యలన్నీ నేటికీ భారతీయ సమాజంలో ఉన్నాయి. వాస్తవిక సమాజాన్ని చిత్రించే ఏ రచనా సర్వమానవ సమ్మతిని సాధించలేదు. కారణాలేవైనా మానవ సమాజం వర్గాలుగా విడిపోవడం నాగరికత తొలినాళ్ళ నుండీ కనిపిస్తుంది. రాజరికం నుండి అధికారం ప్రజల చేతుల్లోకి మారాక ఈ పరిణామం మరింత వేగాన్ని పుంజుకుంది. అందువల్ల భిన్నాభిప్రాయాలు ఉండడం అనేది వాస్తవిక, ప్రగతిశీల సమాజ లక్షణం. ఏ అంశంలోనైనా పరిపూర్ణత అసాధ్యం అన్నది విజ్ఞానశాస్త్ర సిద్ధాంతం. అదేవిధంగా సమాజంలో పరిపూర్ణ సమ్మతి అన్నది కేవలం ఊహల్లోనే సాధ్యం. అందులోనూ వాస్తవ సమాజంలో ఎక్కువ మంది అభిప్రాయానికే ప్రాధాన్యం, సర్వ మానవ సమ్మతికి కాదు (సాధ్యం కాదు కనుక). కాబట్టి కన్యాశుల్కం నాటకం తన (ఇతివృత్త) పరిధిని అనుసరించి వీలైనంత వరకూ విశ్వజనీనతను సాధించింది.

మొత్తంమీద కన్యాశుల్కంలోని భాష సందర్భానికి సరిపోయేట్టు సాగే, పాత్రోచితమైన, మాండలిక మిశ్రశైలి. ప్రతివ్యక్తి భాషలోనూ పై లక్షణాలన్నీ కొద్దో గొప్పో కనిపిస్తాయి. భాషా నిర్మాణంలోని ఈ లక్షణాలను చూడగలిగిన గురజాడ నిశిత పరిశీలన కారణంగానే కన్యాశుల్కంలోని సజీవ భాష రూపొందింది. ""కరుకుగా, మొరటుగా, స్వచ్ఛంగా, పదునుగా

వుండే గురజాడ భాష - ఆనాటి కవిత్వాన్ని అతి మార్దవంలోంచి, నిరర్థక సౌకుమార్యంలోంచి, నిర్జీవ ప్రౌఢిలోంచి తప్పించడానికి అవసరమైన సంజీవని(నారాయణ రావు, వేల్చేరు. 2008: 69). గురజాడ వచనానికి కూడా పై మాటలు వర్తిస్తాయి. 20వ శతాబ్ది సాహిత్య ప్రయోజనం ఆనందం, ఉపదేశాలతో ఆగిపోలేదు. మానవజీవితంలోని సంక్లిష్టతలను నిజాయితీగా ప్రతిబింబించడం, కొత్త ఎత్తులవైపుకు మానవుడి ప్రయాణాన్ని ప్రోత్సహించడం, నేటి సాహిత్య ప్రయోజనాలు. శతాబ్ది ప్రారంభంలోనే ఈ ప్రయోజనాలను ఆశించి రచనలు చేసిన దార్శనికుడు గురజాడ. ఆయన రచనలకు మరింత మెరుగులు పెట్టింది ఆయన వాడిన భాష. అందుకు కన్యాశుల్కం ప్రత్యక్ష నిదర్శనం.

## 1. 2. జాతీయాలు, సామెతలు - పరిచయం:

### 1. 2. 1. జాతీయాలు - పరిచయం:

చమత్కారం, నుడికట్టు, భాషీయం, నానుడి అనే పదాలను జాతీయానికి పర్యాయంగా వాడతారు. జాతీయాల వాడకం భాషకు చక్కదనాన్ని, భావానికి చిక్కదనాన్ని, తేలికగా అర్థమయ్యే తీరునూ అందిస్తుంది. "అన్యభాషను నేర్చుకోవడం సులభం కాని, ఆ భాషలోని జాతీయాలను అవగాహన చేసుకోవడం గగనం" (విజయలక్ష్మి, మూలె. 1999: 01).

### 1. 2. 1. a. జాతీయాలు - నిర్వచనాలు:

జాతీయాలకు సాహితీవేత్తలు, నిఘంటువులు ఇచ్చిన నిర్వచనాల ద్వారా వాటి స్వరూపాన్ని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు.

i. "సామాన్యంగా విడివిడిగా వొడి మాటలుగా ఉన్నవే అపూర్వ సమ్మేళనంతో ఆ మాటలకు విడివిడిగా దేనికీ లేని ఏదో ఒక అపూర్వ భావ వ్యక్తీకరణకు మూలమై విశిష్ట పదబంధాలుగా భాషలో నిలిచిపోతున్నాయి" (పదబంధ పారిజాతం. 1963: 05).

ii. "స్థూలంగా చెప్పాలంటే రెండు పదాలకు రెండు అర్థాలు వేరు వేరుగా ఉంటాయి. కాని రెండు పదాలు కలిస్తే మరో అర్థం వస్తుంది. అదే జాతీయాల ప్రత్యేకత" (వెంకటప్పయ్య, వెలగా. 2013: 07).

iii. "Idiom- A phrase which means something different from the meaning of the separate words from which it is formed" [ఒక పదబంధంలోని విడివిడి పదాల అర్థాల కంటే వేరైన అర్థాన్నిచ్చే దానిని జాతీయం అంటారు), (Longman dictionary. 1995)].

iv. "An expression established in the usage of a language that is peculiar to itself either in grammatical construction or in having a meaning that can't be derived as a whole from the conjoined meanings of its elements" [భాషా వ్యవహారంలో వ్యాకరణ నిర్మాణపరంగాను లేదా దాని లోని విడి విడి పదాల అర్థాలను కలిపితే వచ్చే మొత్తం అర్థం కంటే వేరైన అర్థాన్నివ్వగలిగే ప్రత్యేకత కలిగిన అభివ్యక్తిని జాతీయం అంటారు (Websters dictionary. 2003: 412)].

v. "An idiom is an expression whose meaning cannot be deduced from the literal definitions and the arrangement of its parts, but refers instead to a figurative meaning that is known only through common use" [సాధారణ నిర్వచనాల ద్వారా, దానిలోని విడి విడి పదాల అమరిక ద్వారా జాతీయం అర్థాన్ని గుర్తించలేం. జాతీయం అనేది ఆలంకారికార్థం కలిగిన ఒక అభివ్యక్తి. ఈ అర్థాన్ని రోజువారీ వాడకం ద్వారా మాత్రమే తెలుసుకోగలం (Mohammad Reza Bateni. 2010: 05)].

1. 2. 1. b. జాతీయాలు - లక్షణాలు:

**i.** మూలె విజయలక్ష్మిగారు (1999: ii) జాతీయాల పదకోశంలో ఇచ్చిన జాతీయాల లక్షణాలు-

-లక్షణార్థ ప్రాధాన్యం

-సాదృశ్యపూర్వకం

-అనుభవాల మూలం

- ఆలంకారిక చమత్కృతి

-సాంప్రదాయికత

-సారవంతం- సంక్షిప్తత

ii. Bateni జాతీయాలకు సంబంధించి మూడు లక్షణాలను ప్రతిపాదించారు. అవి:

-Non-compositionality (జాతీయాల అర్థం వాటిలోని విడివిడి పదాల అర్థాలకంటే వేరైనది).

-Non-sunstitutionality (జాతీయాలలోని పదాలకు బదులు అదే అర్థం కల వేరే పదాలనుంచడం కుదరదు).

-Non-modifiability (జాతీయాలలోని పద నిర్మాణ క్రమాన్ని (వ్యాకరణపరంగా) మార్చలేము).

iii. Rosamund Moon (1998) జాతీయాలకు కొన్ని లక్షణాలను చెప్పారు. అవి:

-Institutionalization (వ్యాప్తి- దీని ద్వారా పదబంధానికి స్థిరమైన అర్థం ఏర్పడుతుంది).

-Lexicogrammatical fixedness (నైఘంటుక/నిశ్చయ అర్థం- జాతీయానికి పటిష్టమైన అర్థం ఏర్పడడం).

-Non-compositionality (జాతీయాల అర్థం వాటిలోని విడివిడి పదాల అర్థాలకంటే వేరుగా ఉండడం).

-Orthography (జాతీయాలు పదబంధాలుగా ఉండడం).

-Syntactic integrety (వ్యాకరణ అనిబద్ధత).

పై ముగ్గురు వివరించిన లక్షణాలన్నీ ఇంచుమించు ఒకటిగానే కనిపిస్తాయి. ఈ లక్షణాల ద్వారా జాతీయాలను, జాతీయాల మాదిరి కనిపించే పదబంధాల నుండి వేరు చేయవచ్చు.

### 1. 2. 1. c. జాతీయాలు - వర్గీకరణ:

జాతీయాలకు స్థిరమైన వర్గీకరణ విధానం అంటూ లేదు. ఏర్పడే విధానం, ప్రయోగ సందర్భం, వ్యాప్తి వంటి వివిధ అంశాల ఆధారంగా జాతీయాలను ఎవరికివారు రకరకాలుగా వింగడించుకున్నారు.

I. వ్యాప్తిని బట్టి జాతీయలను మూలె విజలక్ష్మిగారు(1999: ) మూడు రకాలుగా విభజించారు. అవి:

-సార్వదేశిక జాతీయాలు, ఉదా: తుంగలో తొక్కు

-ప్రాదేశిక జాతీయాలు, ఉదా: పుంగనూరు జవాను

-మాండలిక జాతీయాలు, ఉదా: దొండుపల్లె గొల్లోడు

II. Oxford Idioms Dictionary (1983: xi) నిర్మాణ పరంగా జాతీయాలను నాలుగు విభాగాలు చేసింది.

-Noun phrases (నామ పదబంధాలు) ఉదా: a crashing bore

-Adjective phrases(విశేషణ పదబంధాలు) ఉదా: safe and sound

-Preposition phrases(ప్రత్యయ పదబంధాలు) ఉదా: at one's disposal

- Adverb phrases (క్రియా విశేషణ పదబంధాలు) ఉదా: in full swing

### 1. 2. 2. సామెతలు - పరిచయం:

సామ్యం అనే పదం నుండి సామెత అనే పదం ఏర్పడిందని చెబుతారు. సామెతలు ఒక జాతి జీవన విధానాన్ని తెలిపే వ్యాఖ్యానాల వంటివని చెప్పవచ్చు. భాషలోని సామెతలను అర్థం చేసుకోవాలంటే ఆ భాషా సంస్కృతులతో, జీవినవిధానంతో, చారిత్రక అంశాలతో పరిచయం ఉండాలి.

### 1. 2. 2. **a.** సామెతలు - నిర్వచనాలు:

సామెతల గురించి వివిధ సాహితీవేత్తల అభిప్రాయాలను చూద్దాం. సామెతకు సరియైన నిర్వచనం ఇవ్వడం సాధ్యం కాదనేది దివాకర్ల వెంకటావధానిగారి అభిప్రాయం. అతివ్యాప్తి, అవ్యాప్తి దోషాలు లేకుండా సామెతను నిర్వచించడం కష్టం అని చెప్తూ వారు సామెతను ఈ విధంగా నిర్వచించారు.

i. "సామెత అనగా జనవ్యవహారక్షుణ్ణమైన ఉక్తి అనే ఇప్పటికి తృప్తి పడవచ్చును. అనగా నలుగురి నోట పడినలిగిన మాట అని అర్థం" (వెంకటావధాని, దివాకర్ల. 2007: 03).

ii. “విశ్వనాథ సత్యనారాయణగారు "ఒక పిండితార్థాన్ని కొద్ది మాటలలో చెబుతుంది సామెత" అన్నారు (వెంకటావధాని, దివాకర్ల. 2007: 31).

iii. "ఉపదేశాత్మకంగానూ, సందేశాత్మకంగానూ మాత్రమే కాక, నిశిత విమర్శనా బాణంగానూ ఉపయోగింపబడుతుంది సామెత. సామెతలో స్థూలమైన అర్థ నిర్ణయం వెనుక గంభీరమైన జీవన మధుర దర్శనం అవుతుంది. అందుకే సామెత చతురోక్తి అయింది! చమత్కారోక్తి అయింది!" (వేదవతి, సి. 1983: నుడి - నానుడి నుండి).

iv. "A short , generally known sentence of the folk which contains wisdom, truth, morals, and traditional views in a metaphorical, fixed and memorizable form and which is handed down from generation to generation" [సామాన్య జనవ్యవాహారంలోని ఒక చిన్న వాక్యం జ్ఞానం, సత్యం, నియతి, సంప్రదాయ భావనలు, ఆలంకారికత వంటి లక్షణాలు కలిగి, స్థిరమైన, గుర్తుండిపోయే రూపంతో తరాల తరబడి వ్యాప్తిలో ఉన్నపుడు దానిని సామెతగా చెప్పవచ్చు (Meider. 1985: 119)].

v. " The proverb is a traditional, conversational, didactic genre with general meaning, a potential free conversational turn, preferably with figurative meaning" [సామెత అనేది సంప్రదాయికమైన, సంభాషణాత్మకమైన, సందేశాత్మకమైన

ప్రక్రియ. చాలా వరకూ ఆలంకారిక శైలిలో, సులభంగా సమాచారాన్ని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది (Norrick. 1985: 78)].

vi. "A short popular saying that expresses effectively some complete truth or useful thought" [(పరిపూర్ణమైన సత్యాన్ని లేదా మంచి ఆలోచనను చెప్పే చిన్నదైన, బాగా వ్యాప్తిలో ఉన్న మాట (Random House Dictionary)].

vii. "The Arabs say - A proverb is to speech what salt is to food" [సామెత అనేది భోజనంలో ఉప్పు లాంటిది (Burton Egbert Stevenson. 1948: 1905)].

సామెతల పుట్టుకను నిర్ణయించడం అసాధ్యం. ఎవరి అనుభవంలో నుండో వచ్చిన ఒక వాక్యం జనవ్యవహారంలో వ్యాప్తిని పొంది సామెతగా స్థిరపడుతుంది. జీవితంలోని అనేక సందర్భాలు, సంఘటనలూ సామెతల పుట్టుకకు కారణమౌతాయి. అందువల్ల సామెతల పుట్టుకను నిర్ధారించి చెప్పడం కష్టం.

### 1. 2. 2. b. సామెతలు - లక్షణాలు:

తెలుగులోనూ, ఇతర భాషల్లోనూ సామెతలపై పరిశోధనలు చేసినవారు సామెతలకు కొన్ని లక్షణాలను చెప్పారు. 'సామెత' అనే పేరుతో తెలుగులో సామెతలపై పరిశోధనాత్మక గ్రంథాన్ని వెలువరించిన సి. వేదవతిగారు సామెతల లక్షణాలను చెప్పారు.

i. "సరళత, సరసత, సహజత, సంక్షిప్తతతో పాటు, సర్రున దూసుకువచ్చే సూటిదనం సామెతకు ముఖ్య లక్షణాలు" (వేదవతి, సి. 1983: నుడి - నానుడి నుండి) అని చెప్పారు.

ii. "Rev. John Ward సామెతల కుండవలసిన లక్షణాలను ఈ విధంగా తెలిపాడు. అవి: 1. సంక్షిప్తంగా ఉండుట. 2. స్పష్టంగా ఉండుట. 3. బహుళ ప్రచారంలో ఉండుట. 4. అలంకారికమై ఉండుట. 5. ప్రాచీనత్వాన్ని కలిగి ఉండుట. మరియు 6. పలువురి నోళ్ళలో నలిగినటువంటి ఒక నిజం" (రామనరసయ్య, టి. వి. 2006:07).

iii. “Norrick (1985:78) సామెతలపై పరిశోధనలు చేసినవారి అభిప్రాయాలను క్రోడీకరించి సామెతల లక్షణాలను చెప్పారు. అవి:

-Proverbs are Self- contained (సామెతలు స్వయం సంపూర్ణమైనవి).

-Proverbs are (propositional) statement (సామెతలు నివేదన లేదా ప్రతిపాదనలుగా ఉంటాయి).

-Proverbs are (grammatical) sentences (వ్యాకరణపరంగా పూర్తి వాక్యరూపంలో ఉంటాయి).

-Proverbs are Tradition (సామెతలు సంప్రదాయికతను కలిగి ఉంటాయి).

iv. Trench (1853: 16-17) మూడు లక్షణాలను ప్రతిపాదించాడు. అవి:

-Shortness(Brevity) (సంక్షిప్తత)

-Sence (భావగర్భితంగా ఉండడం)

-Salt (దీనిని ’చక్కటి భావాన్ని వెంటనే స్ఫురింపజేస్తూ, ఎప్పుడూ గుర్తుండిపోయేలా చేసే లక్షణం’అని నిర్వచించాడు).

## 1. 2. 2. c. సామెతలు - వర్గీకరణ:

Norrick వాటిలోని భావం ఆధారంగా సామెతలను ఐదు రకాలుగా ప్రతిపాదించారు. అవి:

- Synecdoche Proverbs
- Metaphoric Proverbs
- Metonymic Proverbs
- Hyperbolic Proverbs
- Paradoxial Proverbs

పై సమాచారం అంతా జాతీయాలు, సామెతలను గుర్తించడానికీ, అర్థం చేసుకోవడానికీ అనువాద సందర్భంలో, ఏ విధమైన విధానంలో ఒక జాతీయాన్ని లేదా సామెతను అనువదించాలో కొంతమేరకు తెలుసుకోవడానికీ ఉపయోగపడుతుంది.

# అధ్యాయం -2
# పరిశీలనలు

## 2. 1. కన్యాశుల్కం నాటకం – జాతీయాలు, సామెతల పరిశీలన:

### 2. 1. 1. కన్యాశుల్కం నాటకం - జాతీయాల పరిశీలన:

ఒక వ్యక్తి భాషా సామర్థ్యాన్ని అతని భాషా వ్యవహారంలోని జాతీయాలు, సామెతల వాడకం ద్వారా అంచనా వేయవచ్చు. కన్యాశుల్కంలో సామెతలను కొన్ని పాత్రలే ప్రయోగించాయి. కానీ అన్ని పాత్రలూ జాతీయాలను వాడడం కనిపిస్తుంది. భాషలో సామెతలు, జాతీయాలను వాడడం సామాన్యుల అలవాటుగా, అనాగరిక లక్షణంగా మనవారే కాదు, కొందరు పాశ్చాత్యులు సైతం భావించారు. "Proverbs may be called the literature of the illiterate" [సామెతలను నిరక్షరాస్యుల భాషగా చెప్పవచ్చు (Fozzens, F.S., 49)]. అయితే కన్యాశుల్కంలో జాతీయాల వాడకాన్ని చూసినపుడు సామెతల వాడకంలో వున్న ఈ భావన జాతీయాల వాడకంలో అంతగా లేదేమో అనిపిస్తుంది. సౌజన్యారావు వంటి పండితులు సామెతలను వాడకపోయినా ఒకటి రెండు చోట్ల జాతీయాలను ప్రయోగించారు. నాటకంలో సామెతల కంటే జాతీయాల సంఖ్య పెరగడానికి భావనలోని ఈ తేడాను ఒక కారణంగా చెప్పవచ్చు. కన్యాశుల్కంలో జాతీయాలు సామెతలలాగానే పాత్రల స్వభావాలను వ్యక్తం చేస్తాయి, సంభాషణకు సునిశితమైన వ్యంగ్యాన్నీ, హాస్యాన్నీ అందిస్తాయి, అలాగే భాషకు సొంతదనంతోపాటుగా నిండుతనాన్ని అందిస్తాయి. మొదటి సామెతలాగానే మొదటి జాతీయంకూడా గిరీశం నోటినుండే వెలువడింది. యీ వూళ్ళోకి మరి మన ***పప్పువుడకదు*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం) అన్న సంభాషణలోని జాతీయం గిరీశం ప్రస్తుత స్థితికి అద్దం పడుతుంది. ఇంకా అక్కడే వుంటే తన భవిష్యత్తు ఏమిటనేది ***దేహశుద్ధి*** చేస్తారు(ప్రథమాంకం, ఒకటవ స్థలం) అనే మరో జాతీయం ద్వారా చెప్తాడు. ఒకే అర్థాన్నిచ్చే రెండు వేర్వేరు జాతీయాలను గురజాడ ప్రయోగించారు. అవి ***మైల పడడం*** (ప్రథమాంకం, రెండవ స్థలం), ***వాకిట***

***వుండడం*** (చతుర్థాంకం, ఐదవ స్థలం). ఋతుక్రమం సమయంలో ఆడవారిని వేరుగా ఉంచడం భారతీయ సమాజంలో ఉంది. ఆ సమయంలో ఆడవారి దైహికశక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి, ఇంటిలోని పనుల నుండి విశ్రాంతి కలిగించడానికి ఈ సంప్రదాయాన్ని ఏర్పరిచారని కొందరి వాదన. అయితే రాను రాను ఇది ఒక దుష్ట సంప్రదాయంగాను, స్త్రీలను చిన్నచూపు చూసే ఒక అనాగరిక వ్యవస్థకు ఉదాహరణగానూ మారిందన్నది నిజం. బయట ఉండడం, మూడు రోజులు లాంటి మరికొన్ని జాతీయాలను ఈ అర్థంలోనే వాడతారు. సంస్కృతిని సూచించే జాతీయాలూ ఈ నాటకంలో కనిపిస్తాయి. ***తల చెడడం*** (ద్వితీయాకం. ఒకటవస్థలం) అన్న జాతీయాన్ని భర్త చనిపోయిన ఆడవారిని ఉద్దేశించి చెప్తారు. కొంచెం కటువైన భాషలో ముండమోసింది అన్న జాతీయాన్ని వాడతారు. ఈ అర్థంలోనే ***నీ సిగదరగా*** (ప్రథమాంక, రెండవస్థలం) అన్న తిట్టు ఈ నాటకంలో కనిపిస్తుంది. భర్త చనిపోయిన ఆడవారి జుట్టు తీయడం భారతీయ సమాజంలో ఒకప్పుడు ఉండేది. ఆడవారిని తిట్టే పైతిట్టులో ఈ ఆచారం కనిపిస్తుంది. తెలుగు భాషలో ఇటువంటి జాతీయమేదీ మగవారి విషయంలో వున్నట్టు కనిపించదు. భారత సమాజాన్ని, సాహిత్యాన్నీ ఇతిహాసాలు, పురాణాలు ప్రభావితం చేశాయి, చేస్తున్నాయి. సామాన్య జనజీవితాలపై కూడా వీటి ప్రభావం కనిపిస్తుంది. అందుకు నిదర్శనం వారి భాషలో పురాణాలు, ఇతిహాసాలను అనుసరించి ఏర్పడిన జాతీయాలు. కన్యాశుల్కంలో ఇటువంటి జాతీయాలు అనేకం కనిపిస్తాయి. ***కర్ణ పిశాచి*** (ప్రథమాంకం, రెండవ స్థలం), అధర్వణ వేదంలోని తంత్రశాస్త్రంలో దీనిని ఒక విద్యగా చెప్పారు. కర్ణ పిశాచిని విద్యను సాధించినవారు ఎవరి గతాన్నైనా చెప్పగలరనేది నమ్మిక. ***బ్రహ్మ భేద్యంగా ఉండడం*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ఇదికూడా పురాణాల్లో కనిపించే ఒక అస్త్రాన్ని సూచిస్తుంది. ఎటువంటి కఠినమైన, శక్తివంతమైన దానినైనా భేదించేదిగా బ్రహ్మాస్త్రాన్ని చెప్తారు. అటువంటి అర్థంలోనే పై జాతీయం ఏర్పడింది. ***విశ్వప్రయత్నం*** (తృతీయాంకం, ఒకటవ స్థలం, నాల్గవస్థలం) అన్న జాతీయం విశ్వామిత్ర ప్రయత్నం నుండి వచ్చి ఉంటుంది. బ్రహ్మర్షి కావడానికి విశ్వామిత్రుడు ఎన్నో ప్రయత్నాలు చేశాడు. అడ్డంకులు ఏర్పడిన ప్రతీసారీ మరింత ధైర్యంతో, శ్రమించి సాధించాడు. ఈ అర్థంలోనే విశ్వప్రయత్నం అన్న జాతీయాన్ని వాడుతున్నారు. ***శల్య సారథ్యం*** (సప్తమాంకం, ఐదవస్థలం)

అన్న జాతీయం గిరీశం పని తనాన్ని తెలియజేస్తుంది. భారతంలో శల్యుడు కర్ణుడి రథసారథిగా సాధించింది అడుగడునా తన మాటలతో కర్ణుడిని నిరుత్సాహ పరచడం. ఏ వైపు ఉంటే ఆ వైపు వారినే కష్టాల పాలుజేసే పనితనం గిరీశం సొంతం కాబట్టే ఈ జాతీయం గిరీశం పాత్రకు అద్దంపడుతుంది. భారతీయ సాహిత్యం కాలాన్ని నాలుగు మహా యుగాలుగా విభజించింది. అందులో మొదటిది కృతయుగం. దీనికే సత్యయుగం అనిపేరు. ఈ కాలంలో ప్రజలు అబద్ధం అంటే ఏమిటో కూడా తెలియకుండా పసిపిల్లలంత అమాయకంగా ఉండేవారని చెబుతారు. అందుకే లోకజ్ఞానంలేని అమాయకులను ***సత్యకాలపువాళ్ళు*** అనడం పరిపాటి అయింది. కన్యాశుల్కంలో ఈ జాతీయాన్ని రెండు సందర్భాలలో ఒకసారి మధురవాణి విషయంలో(తృతీయాంకం, ఒకటవ స్థలం), మరొకసారి బుచ్చమ్మ విషయంలో(తృతీయాంకం, మూడవ స్థలం) ప్రయోగించారు గురజాడ. మధురవాణి సంగతి ఎలావున్నా బుచ్చమ్మ పరంగా ఈ జాతీయం సరిగ్గా సరిపోతుంది. కన్యాశుల్కం అనగానే గుర్తొచ్చే పాత్రలు రెండు. ఒకటి గిరీశం, రెండు మధురవాణి. తెలివితేటల్లోనూ, చాకచక్యంలోనూ ఇద్దరూ సమవుజ్జీలు. అయితే మధురవాణి గిరీశం కన్నా రెండాకులు ఎక్కువ చదివినట్టు కనిపిస్తుంది. గిరీశం నిజ స్వరూపాన్ని మొదటి అంకంలోనే పసిగట్టిందీ, చివరి అంకంలో బయటపెట్టిందీ కూడా మధురవాణే. భారతంలోని శకుని, కృష్ణుడి పాత్రలతో పై రెండు పాత్రలనూ పోల్చవచ్చు. అసలు భారత యుద్ధం జరిగింది శకుని, కృష్ణుల మధ్యలోనే అని చెప్పవచ్చు. కౌరవులు, పాండవులు కేవలం వీరిద్దరూ నడిపిన (చదరంగపు) పావులుగానే కనిపిస్తారు. కృష్ణుడి సామర్ధ్యం తెలుసు గనకనే పాండవుల నుండి కృష్ణున్ని వేరుచేయడానికి శకుని శతవిధాల ప్రయత్నించాడు. గురజాడకు ఈ ఉద్దేశం ఉందో లేదో తెలియదు కాని, నా అభిప్రాయానికి సరిపోయే విధంగా రెండు జాతీయాలను ఈ నాటకంలో వాడారు. గిరీశం ***పాచిక పారడం*** (తృతీయాంకం, మూడవ స్థలం) అన్న జాతీయాన్ని వాడాడు. అలాగే మధురవాణి ***చక్రం అడ్డేయడం*** (తృతీయాంకం, రెండవ స్థలం, చతుర్థాంకం, ఒకటవ స్థలం) అన్న జాతీయాన్ని రెండుసార్లు వాడుతుంది. గిరీశం వాడిన జాతీయం భారతంలోని శకుని పాచికలాటను సూచిస్తుంది. మధురవాణి వాడిన జాతీయం భారత యుద్ధంలో శ్రీకృష్ణుడు తన సుదర్శన చక్రాన్ని సూర్యుడికి అడ్డంపెట్టి సైంధవుడి చావుకూ,

అర్జునుడి ప్రాణ రక్షణకూ కారణమైన కథను గుర్తుకుతెస్తుంది. నాటకానికి సూత్రధారి గురజాడే అయినా, నాటకంలో సూత్రధారి మధురవాణి. అందువల్ల చక్రం అడ్డేయడం అన్న జాతీయం ఆ పాత్ర స్వభావాన్నే కాదు, నాటకంలో ఆ పాత్రకున్న ముఖ్యత్వాన్నీ తెలుపుతుంది. గిరీశం విషయంలో గురజాడ వాడిన మరో జాతీయం ***సత్యహరిశ్చంద్రుడు*** (తృతీయాంకం, మూడవ స్థలం). ఇది గిరీశం తనకు తానే ఇచ్చుకున్న బిరుదు కాడా. ఆధునిక భాషలో ఈ జాతీయాన్ని అబద్ధాలకోరు అన్న అర్థంలో వాడుతున్నారు. ఇలా చూసినపుడు గిరీశం ఇచ్చుకున్న బిరుదు సరైనదే. మొత్తంమీద గిరీశం స్వభావాన్ని గురించి అతని నోటివెంట ఏదో ఒక జాతీయం ద్వారానో, సామెత ద్వారానో చెప్పించారు గురజాడ. అటువంటిదే మరొక జాతీయం ***బకధ్యానం*** (చతుర్థాంకం, ఐదవ స్థలం), పంచతంత్రంలోని కొంగ-ఎండ్రి కథను అనుసరించి ఏర్పడిన జాతీయమిది. మంచిదానిలా నటిస్తూ ఎదుటివారిని నాశనం చేసిన కొంగ స్వభావం గిరీశంలో కూడా ఉందని చెప్పడం కోసమే గురజాడ పై జాతీయాన్ని వాడారనిపిస్తుంది. ఇలాగే ***నంగనాచి*** (తృతీయాంకం, రెండవ స్థలం) అన్న జాతీయాన్ని రామప్పంతులుపై ప్రయోగిస్తుంది మధురవాణి. ఇది నాటకంలో రామప్పంతులు పాత్ర స్వభావాన్ని పట్టి ఇచ్చే జాతీయం. నంగనాచి అనేది పుస్తకాలను తొలిచే వడ్లచిలుకకు మరోపేరు(దిట్టతనము కలిగియు బయటకు ఏమీ తెలియని దానివలె నుండునది. బ్రౌణ్య తెలుగు ఇంగ్లీషు నిఘంటువు. 2012: 383). చూడడానికి అందంగా కనిపించే ఈ పురుగు చేసే పని మాత్రం పుస్తకాలలోని కాగితాలను తిని వాటికి కాలదోషం పట్టించడం. మంచిగా కనిపిస్తూనే వంచనకు దిగే మోసగాళ్ళను గురించి తెలిపే ఈ జాతీయం రామప్పంతులు విషయంలో సార్థకత పొందింది. కన్యాశుల్కంలో భారతాన్ని అనుసరించి కనిపించే మరో జాతీయం ***భీష్మించుకు కూచోడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం). భారతంలో భీష్మప్రతిజ్ఞ కథను అనుసరించి తెలుగులో ఏర్పడింది. ప్రాంతీయతను అనుసరించి ఏర్పడిన జాతీయాలూ నాటకంలో ఉన్నాయి. ***ఉర్లాం బసవరాజుగారి సంభావన*** (తృతీయాంకం, రెండవ స్థలం). శ్రీకాకుళం ప్రాంతంలోని ఉర్లాం సంస్థానం జమీందారు బసవరాజుగారు. ప్రతి సంవత్సరం ఆయన పండితులకు పోటీలు నిర్వహించి వారి పాండిత్యానికి తగినట్టుగా సంభావనలు ఇచ్చేవారట. ఆ రోజుల్లో ఉర్లాం సంస్థానం నుండి సత్కారం, సంభావన పొందడం

ఒక ఘనతగా భావించేవారు. ***గుడ్డిగవ్వంత విలువ*** (తృతీయాంకం, మూడవ స్థలం). "1880-90 వరకు గవ్వలు చలామణిలో ఉన్నట్లు చెళ్ళపిళ్ళవారు కథలు - గాథలులో సమాచారమిచ్చారు. డబ్బుకు నాలుగు దమ్మిడీలు. దమ్మిడీకి రెండు టోళీలు. లోహంతో చేసే నాణేలలో అతి తక్కువ విలువ గలది టోళీ. టోళీకి కట్టున్నర(12) గవ్వలు. ఫుంజీ అంటే నాలుగు, కట్టు అంటే 8 గవ్వలు. చిల్లిగవ్వలేదు, గుడ్డిగవ్వకు మారడు అనే జాతీయాలు గవ్వల చలామణిని నిర్ధారిస్తాయి నిర్మాణంలోనే లోపం ఉండేది గుడ్డిగవ్వ. పెంకు పగిలి రంధ్రం పడి మారకానికి పనికిరానిది చిల్లిగవ్వ"(రవికృష్ణ, మోదుగుల(సంపా). 2012: 76). "అణా అంటే ఆరు పైసలు. రూపాయికి 16 అణాలు. డబ్బు అనేది ఒక నాణెం పేరు. మచిలీపట్టణం కేంద్రంగా ఈస్టిండియా కంపెనీ వాళ్ళు తమ నాణేలను ముద్రించుకొనేవాళ్ళట. ఆ నాణేలలో పెద్ద విలువది డబ్. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో దీని విలువను బాగా తగ్గించారు. ఈ పేరు తెలుగువారిలో డబ్బుగా వ్యాప్తిలోకి వచ్చింది. 1900 ప్రాంతాల వరకు డబ్బు పేరుతో తక్కువ విలువ నాణెం ప్రచారంలో ఉంది. తరువాత విలువ ఇంకా తగ్గించి డబ్బు నాణేన్ని విడుదల చేశారు. ఇది కూడా ఎక్కువ కాలం మనలేదు. డబ్బు రాగి నాణెం. కన్యాశుల్కం మొదటి కూర్పులో గుంటూరు శాస్త్రి డబ్బుకు బంగారు కళాయి పూసి మొహరు (బంగారు నాణెం) అని నమ్మించి యిచ్చాడని మీనాక్షి వాపోయింది. రెండవ కన్యాశుల్కం నాటికి డబ్బుమాట పోయింది కానీ బంగారు మొహరు మాత్రం ఉంది. డబ్బుకి కొరగాడు అనే జాతీయం దాని అల్ప విలువను తెలియజేస్తుంది. నెమ్మదిగా 'డబ్'స్థానంలో పైస వాడుకలోకి వచ్చింది. ఈ పైస అనే పదం కూడా పోర్చుగీసు పదం 'పెసట్టో'నుండి వచ్చినదే" (రవికృష్ణ, మోదుగుల(సంపా). 2012: 55). రామప్పంతులు గిరీశం పాండిత్యంలోని డొల్లతనాన్ని వివరిస్తూ చెప్పిన జాతీయం ***బొట్లేరు ముక్కలు*** (ప్రథమాంకం, రెండవ స్థలం). ఇంగ్లీషు బట్లర్ తెలుగులో బొట్లేరు అయ్యాడు. ఇది మద్రాసు ప్రాంతం ఆంగ్లేయుల పాలనలో ఉన్నపుడు వారి వద్ద పనిచేసే స్థానిక పనివాళ్ళ ఇంగ్లీషువల్ల ఏర్పడింది. బట్లర్ ఆంగ్లేయుల ఇళ్ళలోని ముఖ్యమైన పనివాడిని తెలిపే పదం. వీరి ఇంగ్లీషులో ద్రావిడభాషా ప్రభావం ఎక్కువ. ముఖ్యంగా ఉచ్చారణలో పదాల చివరన లేని అచ్చును చేర్చడం, వ్యాకరణ విరుద్ధ రూపాలతో మాట్లాడడం బట్లర్ ఇంగ్లీషు ప్రత్యేకతలు. ఇంగ్లీషు సరిగారాని వారిని ఉద్దేశించడానికి ఈ జాతీయాన్ని వాడతారు. ***ముక్క***

***తగిలించడం*** (షష్టాంకం, ఒకటవ స్థలం) అనేది ఆనాటి విజయనగర ప్రాంత కోర్టు భాషలో వాడిన జాతీయం. కోర్టులో కేసు ఫైల్ చేయడం అన్న అర్థంలో ఈ జాతీయాన్ని వాడారు. పై జాతీయాలను పరిశీలించినపుడు ఒక కాలం నాటి చరిత్రను కూడా వీటి ద్వారా తెలుసుకోవచ్చనేది అర్థమవుతుంది. ఒకే జాతీయంలో కొద్ది మార్పులు కలిగిన రూపాలు కనిపిస్తాయి. ***గుండెనీరైపోవడం*** (షష్టాంకం, నాల్గవ స్థలం), ***హృదయం కరగడం***(షష్టాంకం, నాల్గవ స్థలం). అలాగే ***లేచిరావడం*** (సప్తమాంకం, ఐదవ స్థలం), ***తగులుకుపోవడం*** (సప్తమాంకం, ఐదవస్థలం), ***లేవదీసుకపోవడం*** (షష్టాంకం, ఐదవస్థలం) ఒకే అర్థంలో వాడిన జాతీయాలు. లేచిరావడం ఆధునిక కాలంలో లేచిపోవడంగా మారింది. ***తిలోదకాలు*** (షష్టాంకం, ఆరవ స్థలం), ***నీళ్ళధార*** (సప్తమాంకం, నాల్గవ స్థలం) ఒకే సందర్భంలో వాడే జాతీయాలు. ఒక వస్తువు లేదా వ్యక్తితో పూర్తిగా సంబంధం తెగిందన్న అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు. హిందూ సంప్రదాయంలో చనిపోయినవారి కర్మచేసే సమయంలో తిలోదకాలు(నువ్వులు, నీళ్ళు) వదిలే ఆచారం ఉంది. పోయినవారితో ఐహిక సంబంధం పూర్తిగా తెగిపోయినట్టు దీని అర్థం. పై రెండు జాతీయాలలో రెండవది మొదటిదైన సంస్కృత జాతీయాన్ని అనుసరించి ఏర్పడిన తెలుగు రూపం. కన్యాశుల్కం నాటకంలో నిర్మాణపరంగా జాతీయాల మాదిరి కనిపించే పదబంధాలు కొన్ని ఉన్నాయి. ఉదా: చెవిటిమాలోకం (ప్రథమాంకం, ఒకటవ స్థలం), దయాదాక్షిణ్యాలు (చతుర్థాంకం, ఒకటవ స్థలం), మంగళ స్నానాలు (చతుర్థాంకం, ఒకటవ స్థలం). వీటిని సన్నిహిత పదాలు (Collocations) అంటారు. ఇవి పదబంధాలే అయినా జాతీయాలు కావు. "సన్నిహిత పదాలు (collocation) అనేవి వాటిలోని విడివిడి పదాల అర్థాలతో కలిసి ఏర్పడతాయి. వీటిలో విడివిడిగా వచ్చే పదాల యొక్క పర్యాయ పదాలతో మార్చినప్పటికీ వీటి అర్థం చెడిపోకూడదు. ఒకవేళ పర్యాయ పదాలను మార్చడం వలన అవి తమ పూర్వపు అర్థాన్ని కోల్పోతే దానిని పదబంధాలు(phrase) అని అంటారు" (గోపాలకృష్ణ, పడాల. 2009: 30). సన్నిహిత పదాలను గుర్తించడం అనువాదకుని బాధ్యతే. అప్పుడే సరైన అనువాదం సాధ్యం.

## 2. 1. 2. కన్యాశుల్కం నాటకం - సామెతల పరిశీలన:

సామెతలు సమాజ అనుభవం నుంచీ, లోకజ్ఞానం నుంచీ పుడతాయి. అందువల్ల ఆయా భాషా సమాజాల సంస్కృతినీ, చరిత్రనూ, మానవ నైజాన్నీ ప్రతిబింబిస్తాయి. సామెతలు మానవ జీవితాన్ని అన్ని లోతుల నుండీ చిత్రిస్తాయి. వీటి పుట్టుకకు కారణాలు చాలానే వున్నా అవి సాధించే ప్రయోజనం ఒక్కటే; జీవిత కాలపు అనుభవాలనూ, సత్యాలనూ ఒకటి రెండు వాక్యాల్లో సూటిగా, స్పష్టంగా, మనసుకు హత్తుకునేలా అందించడమే. అందుకే సామెతలను తరతరాల మానవ జీవితానికి వ్యాఖ్యానాలు అంటుంటారు. రచనలో సామెతలు, జాతీయాల వాడకం, ఆ రచనకు సులభంగా అర్థమయ్యే శైలినీ, ఒక స్థానిక ప్రత్యేకతను కల్గిస్తుంది. వాస్తవిక సమాజాన్నీ, సమాజపు భాషనూ చిత్రించే ఏ రచనలో అయినా వీటి వాడకం తప్పనిసరి. తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా వచన రచనలో జాతీయాలు, సామెతల వాడకానికి ప్రేరణనిచ్చింది కందుకూరివారి ప్రహసనాలైతే, ప్రచారం కల్పించింది మాత్రం గురజాడవారి కన్యాశుల్కమే. వాడుక భాషలో గురజాడ వండిన ఈ కొత్త(తరం)రకం వంటకానికి కమ్మని తాలింపు అందులోని జాతీయాలు, సామెతలు. సంఖ్యాపరంగా చూసినపుడు కన్యాశుల్కం నాటకంలో జాతీయాలకంటే సామెతలు తక్కువ, అయితే అవి సాధించిన ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. నాటకంలో మొదటగా కన్పించే సామెత ***అట్నుంచి నరుక్కురమ్మన్నాడు*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం). గిరీశం స్వగతంలో కన్పించే సామెత ఆ పాత్ర పరిణామం మొత్తాన్నీ సూచిస్తుంది. పై సామెత ఏర్పడడానికి ఒక కథను చెప్తారు. ఒక వ్యాపారస్తుడు కుంటుంబంతో సహా అడవిలో వెళుతుండగా దొంగలు అతడిపైన బడి, దోచుకొని అందరినీ వరుసగా నిల్చోపెట్టి చంపబోతాడు. వ్యాపరస్తుడిని ముందు చంపబోగా అతను ఆవైపు నుండి నరుక్కురమ్మని చెప్తాడు. ఈలోగా ఏదైనా జరిగి బతకవచ్చనేది వ్యాపారస్తుడి ఊహ. అనుకున్నట్టుగానే వ్యాపారస్తుడిని చంపే సమయానికి రాజభటులు వచ్చి అతడిని కాపాడతారు. శంకరమంచి సత్యం తన 'అమరావతి కథల్లో'ఇటువంటి కథను రాశారు. గిరీశం కూడా ఈ విధంగానే ఆలోచించాడు. ఊరిలో ఇక తన పప్పులుడకవని తెలుసుకొని, వెంకటేశంతో పల్లెటూరి ప్రయాణం కడతాడు. నాటకం అంతా ఎవరికీ దొరకకుండా తన హవా చలాయించిన గిరీశం, నాటకం చివరన పట్టుబడిపోయాడు.

దొంగల నాయకునిలాసే తన ఆశలు తలకిందులై నాటకం నుండి నిష్క్రమించాడు. కన్యాశుల్కంలో గురజాడ రాసిన సంభాషణలే కొన్ని తర్వాతి కాలంలో సామెతలుగా స్థిరపడ్డాయి. ఉదాహరణకు ***నాతో మాట్లాడడఁవే ఒక ఎడ్యుకేషన్*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం), ***తాంబోలం ఇచ్చేశాను, ఇహ తన్నుకు చావండి*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) వంటివి. గిరీశం తన ఆంగ్లవిద్యా పాటవంతో కొన్ని ఆంగ్ల సామెతలను నేరుగానే పలుకుతాడు. ఉదాహరణకు ***మేక్ హే వైల్డ్ సన్ షైన్స్*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం) , ***థ్రోయింగ్ పెరల్సు బిఫోర్ స్వైన్*** (ద్వితీయాంకం, మూడవ స్థలం), **టూ బర్డ్స్ ఎట్ వన్ షాట్** (తృతీయాంకం, మూడవ స్థలం) వంటివి. వీటిలో మొదటి సామెతకు తెలుగులో దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవడం, రెండవదానికి గాడిదకేం తెలుస్తుంది గంధంవాసన, మూడవ సామెతకు ఒకేదెబ్బకు రెండు పిట్టలు లాంటి సామెతలను సమానార్థకాలుగా చెప్పుకోవచ్చు. అదిమాత్రమేకాక మొదటి, మూడు సామెతలు గిరీశంలోని అవకాశవాదాన్నీ, రెండవది అగ్నిహోత్రావధాన్లులోని సంప్రదాయపు మూఢత్వాన్నీ సూచిస్తాయి. మరోచోట గిరీశం ***కుంచం నిలువుగా కొలవడానికి వీల్లేనపుడు తిరగేశైనా కొలిస్తే నాలుగ్గింజలు నిలుస్తాయి*** (ద్వితీయాంకం, మూడవ స్థలం) అంటాడు. ఈ సామెతను వాడడం ద్వారా గోడమీది పిల్లి వ్యవహారంలా సందర్భాన్నిబట్టి సిద్ధాంతాలను మార్చుకునే గిరీశంలోని మరోకోణం కనిపిస్తుంది. ఇటువంటిదే మరో సామెత ***పుచ్చకాయల దొంగెవరంటే బుజాలు తడువుకున్నట్టు*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం). గిరీశం మాట్లాడిన ఇంగ్లీషు మాటలను అగ్నిహోత్రావధాన్లు తిట్లనుకొని భ్రమపడ్డాడు. దీనినిబట్టి ఎదుటివారు ఏమి మాట్లాడినా తనగురించే అనుకొనే ఒక ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ అగ్నిహోత్రావధాన్లు పాత్రలో కనిపిస్తుంది. ఇలా కొన్ని సామెతలు పాత్రల స్వభావాలను కూడా కళ్ళకు కడతాయి. పాత్రల స్థితిగతులను కూడా సామెతల ద్వారా చెప్పించారు గురజాడ. మధురవాణి స్వగతంలో రామప్పంతులు స్థితి ***పైకి పటారం, లోన లొటారం*** (తృతీయాంకం, ఒకటవ స్థలం)లా ఉంది అంటుంది. రామప్పంతులు ఆర్థిక స్థితిని ఈ సామెత సూచిస్తుంది. తర్వాతి సంభాషణలు సామెతకు వ్యాఖ్యానాలుగా సాగుతాయి. ***చెట్టుకి చావ నలుపు, మనిషికి చావ తెలుపు*** (తృతీయాంకం, ఒకటవ స్థలం) అన్న సామెత మధురవాణి రామప్పంతులును పొగుడుతూ అంటే, **చాపచిరిగినా**

**చదరంతని** (తృతీయాంకం, ఒకటవ స్థలం) అన్న సామెతను రామప్పంతులు తనకుతానే పొగుడుకుంటూ చెప్పుకున్నాడు. ఈ రెండు సామెతలూ మనిషి సామర్థ్యాన్ని సూచించేవే. అయితే రామప్పంతులు విషయంలో మాత్రం ఇవి వర్తించవు. కానీ ఆ పాత్రలో ఉన్న పొగడ్తకు లొంగే స్వభావాన్నీ, గొప్పలు చెప్పుకునే తత్వాన్నీ సూచిస్తాయి.

పాత్రల స్థితిగతులనే కాదు జీవిత సత్యాలను చెప్పే సామెతలను కూడా కన్యాశుల్కంలో ప్రయోగించారు గురజాడ. డబ్బు, అధికారాలకు బానిస కావడం నాగరిక మానవుడు నేర్చుకున్న అతి గొప్ప విద్యలలో ఒకటి. ఈ సత్యాన్నే మధురవాణి సామెత రూపంలో ***బుద్ధికి అంతా అసాధ్యవేఁగాని, డబ్బుకి యక్కడా అసాధ్యం లేదు***(తృతీయాంకం, రెండవ స్థలం) అని చెప్తుంది. ఇలాగే ***మంచికి లోకం గుడ్డి, చెడ్డ వెతకడానికి వారెడు కళ్ళు*** (సప్తమాంకం, ఆరవ స్థలం) అన్న సామెతలో సమాజ స్వభావాన్ని వివరిస్తుంది మధురవాణి. ఇందులో అన్యాపదేశంగా సౌజన్యారావు పంతులుపై ఎత్తిపొడుపు కూడా ఉంది. యాంటీనాచ్చి (వేశ్యాబహిష్కరణ)వాదంలోని లోపాలనూ, ఆ సమస్యా పరిష్కారంలో అప్పటి సంస్కర్తలకుగల అవగాహన లేమినీ గురజాడ మధురవాణి, సౌజన్యారావుల సంభాషణ ద్వారా విమర్శించారు. అందుకుగాను గురజాడ వాడిన సామెత సందర్భానికి అతికినట్టు సరిపోయింది. ఇటువంటిదే మరో సామెత ***కోరి అడిగితే కొమ్మెక్కుతారు*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం). వ్యాపారరంగంలో డిమాండ్ అండ్ సప్లైగా పిలిచే ఒక సిద్ధాంతానికి సామెతను ప్రతిరూపంగా చెప్పవచ్చు. మరో కోణంలో చూసినపుడు లుబ్ధావధాన్లు గుంటూరు శాస్తుల్లు కూతురిని బేరమాడే సందర్భంలోని పై సామెత ఆడపిల్లలను పశువులమాదిరి కొనుగోలు చేసే ఒక నీచమైన సంప్రదాయాన్ని ఎత్తిచూపుతుంది. రామప్పంతులు అగ్నిహోత్రావధాన్లు కూతురు జాతకం గురించి చెప్తూ ***పట్టిందల్లా బంగారం*** (తృతీయాంకం, ఒకటవ స్థలం) అనే సామెతను వాడతాడు. చాలా అదృష్టవంతులు అన్న అర్థంలో వాడే సామెత తెలుగునేలలో ఎలా ప్రాచుర్యంలోకి వచ్చిందో తెలియదు. కొంతవరకూ సామెతకు సరిపోయే కథ ఒకటి గ్రీకు పురాణాల్లో కనిపిస్తుంది. మిడాస్ అనే రాజు అత్యాశతో తను తాకిందల్లా బంగారం కావాలనికోరి చివరకు కూతురుని కూడా బంగారుబొమ్మగా మారుస్తాడు. ఒక కాలంలో తెలుగువారు గ్రీకులతో విస్తారంగా సముద్ర

వ్యాపారం చేశారు. గాంధార శిల్పం గ్రీకు, భారతీయ శిల్ప కళల సమన్వయ రూపంగానే ఏర్పడింది. అయినా కూడా పై సామెతకు గ్రీకు కథ మూలం అని నిర్ధారించి చెప్పలేం.

***చదవేస్తే ఉన్న మతికూడా పోవడం*** (తృతీయాంకం, మూడవ స్థలం) సామెతను గిరీశం వెంకటేశం విషయంలో ఉపయోగించినా, ఆనాటి విద్యావిధానాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. గ్రాంథికభాషతో నిండిపోయిన తెలుగూ, సర్కారీ కొలువుల కోసమే ఏర్పాటైన ఇంగ్లీషు చదువులు. పాత చదువులపై ఆసక్తిలేక, కొత్త చదువులు అర్ధంకాక చాలామంది యువత ఆ కాలంలో పండిత పుత్రులుగా తయారయ్యారు. అందుకు గిరీశమే మంచి ఉదాహరణ. పై సామెత గిరీశం విషయంలోనే ఎక్కువగా నప్పుతుంది. కన్యాశుల్కంలో సామెతలు సందర్భానుసారంగా హాస్యాన్ని పంచుతాయి. ఉదాహరణకు ***మాటలు నేర్చిన శునకాన్ని వేటకు పంపితే ఉసుకోమంటే, ఉసుకోమందిట*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం), ***గాడిద అందిట పాటకి నేను, అందానికి మా అప్పా అందిట*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం). భారతీయ సంస్కృతిని తెలిపే సామెతలు సైతం కన్యాశుల్కంలో కనిపిస్తాయి. పురాణాలు ముఖ్యంగా వాటిలోని కథలు భారతీయులకు ఎంతో కొంత తాత్విక చింతనను అలవరిచాయి. స్వార్థపరుల చేతుల్లో మంచివస్తువు కూడా మారణాయుధం అయ్యే అవకాశం వుంది. గిరీశంలాంటి కుహనా సంస్కర్తలు, అవకాశవాదులూ కర్మ సిద్ధాంతంవంటి గొప్ప భావాలను తమ సోమరితనానికి ఆధారం చేసుకున్నారు. అందువల్లనే భారతీయ అధ్యాత్మిక చింతనపై దేశీయుల్లో ఒక రకమైన చిన్నచూపు ఏర్పడింది. ఆల్ఫ్రెడ్ నోబెల్ కొండలు పిండి చేయడానికి కనిపెట్టిన డైనమైట్, నేడు యుద్ధరంగంలో ఉపయోగపడ్డమే ఇందుకు ఉదాహరణ. భావనలో లేకపోయినా సామెతల్లో ఇలాంటి తాత్విక చింతన తెరమరుగుగా కనిపిస్తుంది. గురజాడ తన నాటకంలో ఇటువంటి సామెతలనూ వాడారు. ఉదాహరణకు ***అందరాని పండుకు ఆశించడం*** (తృతీయాంకం, నాల్గవ స్థలం), పంచతంత్ర కథల్లో కనిపించే నక్క, ద్రాక్షపళ్ళు కథను గుర్తుకు తెస్తుంది. సామర్థ్యానికి మించి ఆశించకూడదనీ, ఆశతోపాటు అది నెరవేర్చుకోగల సామర్థ్యం మనిషికి ఉండాలని పై సామెత చెప్తుంది. ఇటువంటిదే మరో సామెత ***అడిగితేనే గాని అమ్మయినా పెట్టదు*** (తృతీయాంకం, ఐదవ స్థలం), ఊరికే కూర్చుంటే పని జరగదు, ప్రయత్నం చేయనిదే ఏ పనీ

పూర్తి చేయలేము. కని, పెంచే అమ్మనయినా నోరుతెరిచి అడగాలి, మాటలురాని పసివాడు సైతం ఏడుపు, నవ్వు ద్వారా తనకేం కావాలో చెప్తాడు. పని జరగాలి అంటే తమవంతు ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ చేయాలి అన్న నీతి ఈ సామెతలో ఉంది. దీనిని బట్టి సామెతలు నీతిని కూడా చెప్తాయి అని చెప్పవచ్చు. ప్రజల పరిశీలనా శక్తి, ఆలోచనా విధానం ఒక్కోసారి సామెతల్లో కన్పిస్తుంది. ఉదాహరణకు ***తల ప్రాణం తోకకి రావడం*** (పంచమాంకం, ఐదవ స్థలం). పాములాంటి జీవులను చంపినపుడు వాటి తోక చనిపోయిన కొంతసేపటివరకూ కదులుతూ ఉంటుంది. ఈ పరిస్థితికి గల కారణాలను విజ్ఞానశాస్త్రం వివరించినా, పూర్వకాలంలో ప్రజలు ఆయా జీవుల తలలోని ప్రాణం తోకలోకి జారిందని నమ్మేవారు. అందుకే ఒక దెబ్బ చివరలో తోక మీద కూడా వేసేవారు. ఆ నమ్మికలో నుండి వచ్చిందే పై సామెత. చాలా కష్టాలు పడ్డాను అన్న అర్థంలో వాడే ఈ సామెతను హెడ్డుకానిస్టేబులు, తనగురించి చెప్తూ రామప్పంతులుతో అంటాడు. నిజానికి ఐదవ అంకంలో కంటే తర్వాతి అంకాల్లో హెడ్డు పాత్రను పరిశీలించినపుడు పై సామెత అతని విషయంలో నిజమైనట్టు అన్పిస్తుంది. కన్యాశుల్కంలో ఒకే సామెతను రెండు మూడుసార్లు వాడిన సందర్భాలు కనిపిస్తాయి. ఉదాహరణకు ***పిల్లికి చెలగాటం, యలక్కి ప్రాణం పోకటా*** (పంచమాంకం, ఆరవ స్థలం; షష్ఠాంకం, ఆరవ స్థలం), ఐదవ అంకంలో రామప్పంతులు, ఆరవ అంకంలో కరటకశాస్త్రి సామెతను వాడతారు. రెండు సందర్భాలలోనూ మధురవాణిని ఉద్దేశించే సామెతను వాడారు. రెండు సందర్భాలలోనూ మధురవాణి ఎదుటివారిని ఆటపట్టిస్తూనే, బుద్ధి చెప్పడానికి ప్రయత్నించింది. ఐదవ అంకంలో రామప్పంతులుకు మీనాక్షిని పెళ్ళిచేసుకోమని సలహా కూడా ఇస్తుంది. పిల్లి, తినడానికి ముందు ఎలుకను పట్టుకున్నట్టే పట్టుకుని తిరిగి వదిలిపెడుతూ ఆడుతుంది. మధురవాణి కూడా పై రెండు సందర్భాలలోనూ అవతలివారిని ప్రమాదంలోకి నెట్టినట్టే నెట్టి తప్పిస్తుంది. మధురవాణి గురించే రామప్పంతులు వాడిన మరో సామెత ***స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః*** (చతుర్థాంకం, ఒకటవస్థలం). విడిగా సామెత ఎటువంటి అర్థాన్ని ఇచ్చినా కన్యాశుల్కంలో మాత్రం మధురవాణి బుద్ధి రామప్పంతులు, గిరీశంలను ప్రళయం అంచులదాకా తీస్కువెళ్ళిందన్నది సత్యం. కన్యాశుల్కం నాటకం సామాజిక సమస్యలను, సామాన్యుల భాషలో చిత్రించింది. సామాన్యుల భాషలో

భాగమైన సామెతలు కూడా కన్యాశుల్కంలో చేరాయి. బాగా చదువుకున్న సౌజన్యారావువంటివారు నాటకంలో సామెతలను వాడలేదు. విద్యావంతుల్లో సామెతల వాడకం తక్కువన్న అభిప్రాయం గురజాడవారికి కూడా ఉండి ఉండాలి. సామాన్యులలో కూడా పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా సామెతలను వాడతారన్న వాదం ఉంది. అయితే కన్యాశుల్కంలో ఈ తేడా కనిపించదు.

కన్యాశుల్కం నాటకంలోని అన్ని జాతీయాలు, సామెతలను అర్థ వివరణలతో అనుబంధంలో చేర్చడమైంది. మొత్తంగా పరిశీలిస్తే కన్యాశుల్కంలో సామెతలు, జాతీయాలను గురజాడ కేవలం హాస్యాన్ని పండించడానికి, వాడుకభాషా గొప్పదనాన్ని చెప్పడానికి మాత్రమే వాడారని అనిపించదు. పైన వివరించినట్టు అవి చూపించే కోణాలు ఎన్నో ఉన్నాయి. పాత్రల స్వభావాలను పట్టి ఇచ్చే జాతీయాలను, సామెతలను వాడడం గురజాడకు భాషపై ఉన్న అధికారాన్ని చూయించడమే కాదు, మానవ మనస్తత్వాలను అర్థం చేసుకోగల ఒక మనోవిశ్లేషకుడినీ మన ముందుంచుతుంది. అల్పాక్షరాల అనల్పార్థ రచనకు ఉపయోగపడే ఇటువంటి జాతీయాలను, సామెతలను కన్యాశుల్కం తర్వాతి రచయితలు ఎంత వరకు వాడారన్నది పరిశీలించాల్సిన అంశమే.

## 2. 2. జాతీయాలు, సామెతల అనువాద విధానాలు - పరిశీలన:

మానవుడు జంతుదశ నుంచి నేటి ఆధునిక మనిషిగా పరిణామం చెందేవరకూ తన జ్ఞానాన్ని విస్తరించుకుంటూనే ఉన్నాడు. తొలినాళ్ళ సంగతి ఎలావున్నా భాష అనే సాధనాన్ని (లిపితో సహా) తయారుచేసుకున్న నాటి నుండీ, మనిషి తను పొందిన జ్ఞానాన్ని కాలాతీతం చేయగలిగాడు. భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, సామాజిక కారణాలవల్ల భాష విభిన్న (మాండలిక) రూపాలను సంతరించుకొని, ప్రత్యేక భాషలుగా విడివడింది. దీనితో ఆయా భాషల్లోని జ్ఞానం ఏకొద్ది సమూహాలకో, సమాజాలకో పరిమితమైపోయింది [భిన్న భాషలుగల సమాజాలు ఏదో ఒక భాషకు ప్రాధాన్యాన్ని ఇచ్చి (ఉదా: సంస్కృతం) ఆ భాషాజ్ఞానాలను కొన్ని వర్గాలకే అందించడంవల్ల కూడా జ్ఞానాభివృద్ధికి ఆటంకం ఏర్పడింది.]. ఏ కారణం వల్లనైనా

భిన్న భాషల ప్రజలు ఒక చోట చేరినపుడు వారి మధ్య భావప్రసారానికి ఆ రెండు భాషలు తెల్సినవారు సహాయకారి అవుతారు. ఇలాంటి సందర్భాలే అనువాద ప్రక్రియకు పునాదులు వేసుంటాయి. "పోర్చుగీస్, ఫ్రెంచ్, బ్రిటిష్ జాతీయులు 16, 17 శతాబ్దుల నుంచి వ్యాపారం కోసం భారతదేశంలో ప్రవేశించిన తర్వాత దుబాసీల అవసరం ఏర్పడింది. దుబాసి అనేది ద్విభాషి నుంచి వచ్చింది. దుబాసి అంటే రెండు భాషలు తెల్సినవాడు"(రాధాకృష్ణ, బూదరాజు. 2003:08).

స్థూలంగా అనువాదాన్ని 'ఒక భాషలోవున్న విషయాన్ని వేరొక భాషలో అందించడం' అని చెప్పవచ్చు. అనువాదానికి తర్జుమా, భాషాంతరీకరణ వంటి పర్యాయ పదాలున్నాయి. తెలుగు లక్ష్య భాషగా చేసే అనువాదాల్ని ఆంధ్రీకరణ, తెనిగింపు, తెలుగీకరణ అని చెప్పవచ్చు. ఇంగ్లీషులో అనువాదాన్ని 'Translation' అంటారు. ఇద్దరు మనుషుల మధ్య భావవినిమయానికి భాష వారధి అయితే, భిన్న భాషల మధ్య భావవినిమయానికి అనువాదం వారధిగా నిలుస్తుంది. మూల భాషా రచయితకూ, లక్ష్య భాషా పాఠకుడికీ మధ్య పరస్పర అవగాహన ఏర్పడడానికి కావల్సిన పరిస్థితులను కల్పించవలసిన బాధ్యత అనువాదకునిదే.

వందల సంవత్సరాలనుండీ భాషల మధ్య అనువాదం జరుగుతున్నా దీనికి ఒక ప్రత్యేక ప్రక్రియగా, పరిశోధనాంశంగా ఆధునిక కాలంలోనే గుర్తింపు వచ్చింది. ఉదాహరణకు తెలుగు సాహిత్యం ఒకరకంగా అనువాదంతోనే మొదలైందని చెప్పాలి. ప్రాచీన కవులు తమ రచనలలో సొంత కల్పనలు కూడా జోడించడంవల్ల వీరి రచనలు అనుసృజనలు అయినాయి. ప్రపంచీకరణ ప్రభావంతో నేడు భిన్న భాషల ప్రజల మధ్య సంబంధ బాంధవ్యాలు పెరుగుతున్నాయి. ఇతర భాషలు తెలియని పాఠకులకు వేరు వేరు భాషల్లోని సాహిత్యాన్ని చదవడానికి అనువాదమే శరణ్యం. దీనికి తగట్టుగానే అనువాద ప్రాధాన్యం కూడా పెరుగుతోంది. "ఆధునిక యుగాన్ని అనువాదయుగం అనవచ్చు. ప్రపంచ సాహిత్యం భిన్న భాషల్లోకి అనూదితం అవుతూ ఉంది"(రాధాకృష్ణ, బూదరాజు.2003:08).

అనువదించే అంశాన్ని బట్టి అనువాద విధానం మారుతుంది. ఈ విధానాలన్నీ కలిసి అనువాద ప్రక్రియను ఒక శాస్త్రంగా మార్చాయి. అందువల్ల అనువాదాన్ని వివిధ స్థాయిలలో

అధ్యయనం చేయాల్సిన అవసరం ఏర్పడింది. అనువాదాన్ని ప్రధానంగా మూలవిధేయానువాదం, స్వేచ్ఛానువాదం అని రెండు రకాలుగా చెప్పవచ్చు. ఇందులో మళ్ళీ సాహిత్యానువాదం, శాస్త్రానువాదం అని విభాగాలున్నాయి. ప్రక్రియను బట్టి సాహిత్యానువాదం కవిత్వానువాదం, వచనానువాదం అని రెండు రకాలు. కవిత్వం అనేది కవి మనస్సులో చెలరేగే భావాలకు భాష ద్వారా ఇచ్చిన భౌతిక రూపం. కవిత్వానువాదం అత్యంత కష్టసాధ్యమైనది. కవిత్వంలో వాడే ఛందస్సు, అలంకారాలు, లయ, ప్రాస వంటివి కవిత్వానువాదాన్ని సంక్లిష్టం చేశాయి. కవిత్వానువాదకుడు కవి కూడా అయి ఉండాలి. అప్పుడే అనువాదకుడు మూలభాషా కవి హృదయాన్ని అర్థం చేసుకోగలడు. అలాగే కవిత్వానువాదంలో ప్రతీకలు ఎక్కువ. వీటిని అదే పద్ధతిలో అనువదించడం కుదరదు. "అనువాదంలో కవిత్వానువాదం, వచనానువాదం రెండూ ఉన్నప్పటికీ ఈనాడు సమస్యగా మారుతున్నది వచన వాఙ్మయ అనువాదమే" (రామచంద్రారెడ్డి, రాచమల్లు. 2011: 169). నవలలు, కథానికలు వంటి సాహిత్యాన్నేకాక ఇతర భాషల్లో వచ్చిన శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన, వినోద రంగాలకు చెందిన అంశాలను కూడా నేడు అనువాదం ద్వారా భిన్న భాషల ప్రజలు తెలుసుకోగలుగుతున్నారు. అందువల్ల వచనానువాద ప్రాధాన్యత పెరిగింది. వచనానువాదం కూడా అంత సులభమేమీ కాదు.

ఒక భాష(మూలభాష) నుండి, వేరొక (లక్ష్యభాష) భాషలోకి అనువాదం చేసేవారికి రెండుభాషల సాహిత్యం, చరిత్ర, సంస్కృతులతో పరిచయానికి మించిన సంబంధం ఉండాలి. ముఖ్యంగా అనువాదం చదివే పాఠకుడికి 'అంశానికి సంబంధించి అనువాదం అనిపించవచ్చుగానీ, భాషపరంగా అనువాదం అనిపించకూడదు'. అంటే లక్ష్యభాషా (ఏ భాషలోకి అనువదిస్తున్నామో ఆ భాషా) పాఠకుడికి సొంత భాషా రచనలా అనిపించాలి. "మూల భాషలోని నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకొని లక్ష్యభాషలోని నిర్మాణానికి అనుగుణంగా మూలభాషలోని ఆలోచనలనూ, భావాలనూ వెల్లడించడమే అనువాదం" (భార్గవీరావు. 2006:04). భాషలోని వివిధ స్థాయిలను అనుసరించి కూడా అనువాదం పదానువాదం, పదబంధానువాదం, వాక్యానువాదం అని వివిధ రకాలు. సమగ్రత, స్పష్టతల కోసం ఇన్ని రకాల అనువాద పద్ధతులను ఏర్పరిచారు. అయితే పై అనువాద విధానాల్లోని సమస్యలన్నీ ఒకే

ప్రక్రియలో ఎదురైనప్పుడు, అనువాదకుని ప్రతిభకూ, సామర్థ్యానికీ ఆ అనువాదం గీటురాయి అవుతుంది. అటువంటి విధానానికి ఉదాహరణగా సామెతలు, జాతీయాల అనువాదాన్ని చెప్పవచ్చు. ఈ రెండింటి అనువాద విధానంలో సారూప్యతలు ఉన్నప్పటికీ, జాతీయాల, సామెతల లక్షణాలలో వైరుధ్యం కనిపిస్తుంది. ముందుగా జాతీయాలను పరిశీలిద్దాం.

## 2. 2. 1. జాతీయాల అనువాద విధానాలు - పరిశీలన:

ఇంగ్లీషులో ''Idiom'' అనీ, హిందీలో "ముహావర్" అనీ పిలిచే ఈ పదానికి బ్రౌణ్య ఇంగ్లీషు- తెలుగు నిఘంటువు భాషీయము, జాతీయము అనే అర్థాల నిచ్చింది. నుడికారం, నానుడి అనేవి జాతీయానికి పర్యాయాలు. ఒక వ్యక్తి భాషా సామర్థ్యాన్ని అతని భాషా వ్యవహారంలోని జాతీయాలు, సామెతల వాడకం ద్వారా అంచనా వేయవచ్చు. "ప్రతి భాషలోనూ జాతీయాలకు ప్రత్యేక స్థానముంది. ఏ భాషా వ్యవహర్త అయినా ఆ భాషలోని జాతీయాలను ఒంటపట్టించుకొని, సమయానుకూలంగా ప్రయోగించినపుడే, ఆ భాషలో రాణిస్తాడు"( విజయలక్ష్మి, మూలె. 1999:1). భాషాశాస్త్ర రీత్యా జాతీయాన్ని ఒక పదబంధంగా చెప్పవచ్చు. అయితే ఇందులోని "విడివిడి పదాల అర్థాలను కలిపితే వచ్చే మొత్తం అర్థం కంటే వేరైన అర్థాన్నివ్వడం" జాతీయాల లక్షణం. "Idiom- A phrase which means something different from the meaning of the separate words from which it is formed (Longman Dictionary)". ఈ లక్షణం కవిత్వంలోని 'వ్యంగ్యార్థం'అనే లక్షణానికి దగ్గరగా ఉంది. ఆంగ్లంలోని Phrasal Verbs కూడా నుడికారాలే, ఉదా: Get in(లోపలికి రండి), Get down(కిందకు దిగండి). తెలుగులో మూలె. విజయలక్ష్మిగారు జాతీయాలపై పరిశోధన చేసి వాటి లక్షణాలనూ, అవి ఏర్పడే విధానాలనూ వివరించారు. రూపసామ్యం, భావసామ్యం ఉన్న భిన్నభాషల జాతీయాలకు కోశాలు ఏర్పరుచుకోవాలంటూనే, తులనాత్మక పద్ధతిలో జాతీయాలను పరిశీలించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

జాతీయాలను అనువదించడానికి ముందు వాటిని గుర్తించాలి. మూలభాషలోని జాతీయంతో సామ్యం ఉన్న లక్ష్యభాషా జాతీయాన్ని గుర్తించాలి. అయితే మూలభాషలోని జాతీయం ఇచ్చే అర్థాన్ని లక్ష్యభాషా జాతీయం ఎంతమేరకు ఇస్తుందనేది ఇక్కడ

ఆలోచించవలసిన విషయం. ఉదాహరణకు హిందీలో ''నౌ దో గ్యారహ్ హోనా'' అనే జాతీయానికి తెలుగులో 'కాళ్ళకు బుద్ధి చెప్పడం ' అని సామ్యంగా చెప్పవచ్చు. అయితే హిందీలోని జాతీయాన్ని పోలీసుల నుండి తప్పించుకోవడం అన్న అర్థంలోనే ఎక్కువగా వాడతారు. తెలుగు జాతీయానికి ఇటువంటి ప్రయోగ పరిమితి లేదు. సంస్కృతికి చెందిన జాతీయాల అనువాదం కూడా కష్టసాధ్యమైన పనే. 'గొంతెమ్మ కోర్కెలు' అనే జాతీయం మహాభారతంలోని కుంతి కథను ఆధారం చేసుకొని ఏర్పడింది (జానపదుల భాషలో శ్వాసం(క), నాదంగా(గ) మారడం సహజం). కుంతిలా అసందర్భపు కోరికలూ, అత్యాశతో కూడిన కోర్కెలూ కోరకూడదనే అర్థంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు. ఇటువంటి జాతీయాల అనువాదం కుదరనిపని. "in translating Idiomatic into idiomatic language, it is particularly difficult to match equivalence of meaning with equivalence of frequency"(Newmark, P. 1988: 28). అనువాదకునికి రెండుభాషల సంస్కృతులపై అవగాహన ఉన్నపుడు కొంతవరకూ ఈ సమస్యను అధిగమించవచ్చు. ఉదాహరణకు భగీరథ ప్రయత్నం- Herculean task. దీనినే సమీకరణ విధానం (method of assimilation) అంటారు. భౌగోళిక, వాతావరణ పరిస్థితులు కూడా జాతీయాల పుట్టుకకు కారణం అవుతాయి. ఇటువంటి సందర్భాలలో అనువాదకుడు ఆచితూచి వ్యవహరించాలి. ఇంగ్లీషులో హార్దిక స్వాగతానికి 'Warm Welcome' అనీ, రాతిగుండెకు 'Cold heart' అనీ నుడికారాలున్నాయి. యూరప్ దేశాలు చలిప్రాంతాలు కాబట్టి అక్కడ ఎండకు ప్రాధాన్యతను ఇస్తారు. జాతీయాల అనువాదంపై మొదటితరం అనువాదకుల నుండీ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. నైడా, పీటర్ న్యూమార్క్, బేకర్, కాట్ఫోర్డ్, బోలానాథ్ తివారీ వంటివారు జాతీయాల అనువాదానికి సంబంధించి కొన్ని పద్ధతులను పేర్కొన్నారు. వాటిలో ముఖ్యమైనవి నాలుగు.

**a.** మూలభాష, లక్ష్యభాష ఒకే కుటుంబానికి చెందిన భాషలుగానీ, సాంస్కృతికంగా, భాషాపరంగా ఆదాన, ప్రదానాలు ఎక్కువగా జరిగిన భాషలుగానీ అయినపుడు భావంలోనూ, శబ్దంలోనూ సమానమైన జాతీయాలను ఎన్నుకోవాలి. ఉదా: Dogs Life- కుక్క బతుకు. సాంస్కృతికంగా దూరమైన భాషల మధ్య ఈ పద్ధతి అంత సులభం కాదు. "If the TL (Target

Language) has no formally corresponding features, the text, or the item, is (relatively) untranslatable" (Catford, 1965: 94).

**b.** రూపంలో సామ్యం లేకపోయినా భావంలో సామ్యం వున్న జాతీయాలను ఎంచుకోవాలి. భిన్న కుటుంబాలకు చెందిన భాషల మధ్య అనువాదం చేసేప్పుడు ఈ విధానం పనికివస్తుంది. ఉదా: Something is better than nothing- చచ్చినాడి పెళ్ళికి వచ్చిందే కట్నం లేదా గుడ్డిలో మెల్ల.

**c.** పై రెండు విధానాలూ పనిచేయనపుడు లక్ష్యభాషలో మూల భాషా జాతీయాన్ని వివరించాలి. ఉదా: రోడ్డున పడ్డాడు-He lost all his money and wealth.

**d.** మూలభాషలోని జాతీయానికి పదానువాదం చేయడం. ఈ విధానాన్ని కొంతమంది అనువాదకులు తప్పుపడుతున్నారు. "A literal word for word translation of the idioms into another language will not make sense" (Larson.1984: 48).

ఆధునిక కాలంలో ముఖ్యంగా పత్రికా భాషలో ఈ విధమైన అనువాద రూపాలు కన్పిస్తున్నాయి. జనవ్యవహారంలో నిలిచినపుడే ఇటువంటి పదబంధాలు జాతీయాల గౌరవాన్ని పొందుతాయి. పత్రికలు పదేపదే ఈ విధమైన అనువాద జాతీయాలను వాడుతూ వాటికి ప్రచారాన్ని కలిగించాయి. ఉదా: Black Money- నల్లడబ్బు. ఇవికాక కొన్ని సందర్భాలలో అంతగా అవసరం లేనిచోట్ల జాతీయాలను తొలగించడం (Deletion), లక్ష్య భాషలో ప్రభావవంతంగా చెప్పడానికి కొన్ని జాతీయాలను చేర్చడం (Addition) వంటివి చేస్తుంటారు.

## 2. 2. 2. సామెతల అనువాద విధానాలు - పరిశీలన:

సామెతలను ఆంగ్లంలో 'Proverb' అనీ, హిందీలో 'కహావత్' అనీ అంటారు. సామెతలకు సరైన, సమగ్రమైన నిర్వచనం ఇప్పటి వరకూ లేదనే చెప్పాలి. అలాగే సామెతల పుట్టుకనూ నిర్దుష్టంగా నిర్ణయించి చెప్పలేము. సామెతలు సమాజ అనుభవం నుంచీ, లోకజ్ఞానం నుంచీ పుడతాయి. అందువల్ల ఆయా భాషా సమాజాల సంస్కృతినీ, చరిత్రనూ,

మానవ నైజాన్నీ ప్రతిబింబిస్తాయి. "సామెతల పుట్టుపూర్వోత్తరములను గూర్చి తేల్చుట కూడ సులభమగు పని కాదు. ఏ సామెత ఏ సందర్భమున ఎవరు రూపొందించిరో చెప్పుట సాహస సాధ్యమైనచో కావచ్చునుగాని సత్య సమ్మతమగుట కష్టము"(వేంకటావధాని, దివాకర్ల.2007:03). డా|| టి. వి. రామనరసయ్య తమ తెలుగుసామెతలు అన్న గ్రంథంలో నన్నయ భారతం మొదలుకొని ప్రాచీన సాహిత్యంలో సామెతల వాడకాన్ని వివరించారు. జాతీయాలు పదబంధాలైతే సామెతలు వాక్యాలుగా ఉంటాయి. ప్రతీ వాక్యం రెండు భాగాలుగా ఉండి, రెండిటి మధ్యా ఆలంకారిక చమత్కృతి కనిపిస్తుంది. ఆధునిక సాహిత్యంలో వీటి వాడకం తగ్గుతోంది, అయినప్పటికీ నేడు కూడా సామెతలు ఏర్పడుతున్నాయి. ఉదాహరణకు "ఆ రోడ్డు ఈ రోడ్డు ఇగురేస్తే తార్రోడ్డు తాలింపేసిందంట"(రవి కళ్యాణ చక్రవర్తి, ఆరేమండ. 2006: 180).

సామెతల ప్రయోగం రచనకు సొంతదనాన్ని(భాషా, శైలుల పరంగా) చేకూరుస్తుంది. ప్రాంతాలకూ, భాషలకూ అతీతమైన మానవనైజం సామెతల పుట్టుకకు కారణం అయినపుడు భిన్న భాషలలో సారూప్యత కలిగిన సామెతలు ఉండే అవకాశం ఉంది. ఉదాహరణకు Barking dog seldom bite- అరిచే కుక్క కరవదు. ఇది జాతీయాల అనువాద విధానంలోని మొదటి పద్ధతికి చెందినది. రెండవది రూపసామ్యం లేనపుడు, భావంలో సారూప్యతగల సామెతలను లక్ష్యభాషలో వాడడం. ఉదా: Don't count the chicken before the eggs hatched- ఆలూ లేదు, చూలూ లేదు, కొడుకు పేరు సోమలింగం. ఇక మూడవ పద్ధతి కొత్త సామెతలను తయారుచేసుకోవడం. సామెతల వాడకమే తగ్గిన నేటి కాలంలో అనువాదరూపంలో సామెతల తయారీ గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. అనువాదకుని సామర్థ్యాన్ని బట్టి ఈ విధానం అనుసరించాల్సి ఉంటుంది. పై మూడు విధానాలూ కుదరని సందర్భంలో మూలభాషలోని జాతీయానికి లక్ష్యభాషలో వివరణ ఇవ్వటమే సరైన మార్గం. మొత్తంగా అనువాదంలో సామెతను తొలగించడం అనేది మంచి పద్ధతి కాదు. సరైన కారణం ఉన్నపుడే తొలగింపులాంటి పనులు చేయాలి.

మొత్తానికి జాతీయాలనూ, సామెతలనూ వాడడం అనేది శైలికి సంబంధించిన అంశంగా చెప్పవచ్చు. మూలభాషలోని జాతీయాలు, సామెతల అనువాదం ద్వారా మూలరచనా శైలిని కూడా అందించే వీలుంది. అందువల్ల అనువాదకుడు రెండు భాషల్లోని జాతీయాలు, సామెతలను ఎక్కువగా తెలుసుకోవాలి. రెండుభాషల్లోని సాహిత్యాన్ని నిరంతరం చదవడం ద్వారా అనువాదకుడు ఈ నైపుణ్యాన్ని సంపాదించవచ్చు. కేవలం సిద్ధాంతాలను ముక్కున పెట్టుకున్నంత మాత్రాన ఉత్తమానువాదం సృజించగల మనుకోవడం భ్రమ. నిరంతర సాధన చేస్తూ అనువాదంలోని సాధక బాధకాలను స్వయంగా తెలుసుకోవడం అనువాదకుడు తప్పక మోయవలసిన బాధ్యత. అప్పుడే లక్ష్యభాషా పాఠకుడిని చదివింపజేయగల మంచి అనువాదాన్ని అందించగలం. అప్పుడే అనువాద ప్రయోజనమూ నెరవేరుతుంది.

# అధ్యాయం - 3

# కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం (Girls for  Sale) లోని జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన

## 3. 1. కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం(Girls for Sale) పరిశీలన:

అనువాద నాణ్యతను ప్రభావితం చేసే చాలా అంశాలలో ఒకటి, అనువాదం జరిగే రెండు భాషల మధ్యనున్న సాన్నిహిత్యం. ప్రాదేశికంగా దగ్గరగా ఉన్న రెండు భాషల మధ్య సంస్కృతీ వినిమయం, పదజాల వినిమయం వంటివి సాధారణంగా జరుగుతుంటాయి. ఇటువంటి భాషల మధ్య అనువాదం సులభం. దగ్గరగా లేని భాషల మధ్య అనువాదం కష్టం. ఉదాహరణకు భారతీయ భాషలలో ఔత్తరాహిక, దాక్షిణాత్య భాషలకు జన్య జనక సంబంధం లేకపోయినా, తరాలతరబడి దగ్గరగా ఉన్న కారణంగా ఈ భాషల మధ్య అనువాదం సులభం. కానీ భారతీయ భాషలకు, యూరోపియన్ భాషలకూ మధ్య అనువాదం అంత సులభం కాదు. "భాషా నిర్మాణానికి సంబంధించి, సాంస్కృతికాంశాలకు సంబంధించి మూల భాషకు, లక్ష్యభాషకు తేడాలు ఎక్కువగా ఉన్నపుడు అనువాదం మరింత కష్టతరమౌతుంది" (రాధాకృష్ణ, బూదరాజు. 2003: 09).

అనువాద విధానాన్ని కష్టంగా మార్చే మరో అంశం భాషా స్థాయి. ఏదైనా అంశాన్ని వివరించగల పదజాలం ఒక భాషలో ఎంత ఉంది అన్నది ఆ భాష స్థాయిని నిర్ణయిస్తుంది. అనువాదంలో ఏ భాషనుండి అనువాదం జరుగుతుందో ఆ భాషను మూలభాష, ఏ భాషలోకి అనువాదం జరుగుతుందో ఆ భాషను లక్ష్యభాష అని అంటారు. మూలభాష (పదజాలం పరంగా) ఎక్కువ స్థాయిలోఉండి, లక్ష్యభాష తక్కువ స్థాయిలో ఉన్నపుడు అనువాదం కష్టం అంటూంటారు. ఉదాహరణకు ఇంగ్లీషు నుండి తెలుగులోకి జరిగే అనువాదాలు. తెలుగులో అమూర్త భావనలకు చెందిన పదజాలం తక్కువ. అందువల్ల సంస్కృత పదాలతో కానీ, నేరుగా మూలభాష (ఆంగ్ల) పదాలను వాడడం ద్వారా కానీ ఈ లోటును భర్తీ చేస్తుంటారు. నిజానికి

రాతలో సంస్కృతం, ఉచ్చారణలో ఆంగ్లం వాడుక ఎక్కువగా ఉంది. ఈ రెండు పద్ధతులతోపాటుగా ఒక కొత్త విధానం ఈ మధ్యనే రూపుదిద్దుకుంటోంది. అదే మాండలిక పదాలతో అనువాదం. అన్యభాషా ప్రభావం ఉన్నప్పటికీ అచ్చమైన తెలుగు పదాలు మాండలికాలలోనే ఎక్కువ. అటువంటి పదాలతో అనువాదం జరిగిన రూపాలు ఇప్పటికే మాండలికాల్లో కనిపిస్తున్నాయి. ఉదాహరణకు Telephoneను 'బొంగుమీదబొంగు' అనీ, Refrigeratorను 'చద్దిపెట్టె' అనీ కొన్ని ప్రాంతాల్లో పిలుస్తున్నారు.

తమిళులు ఈ విషయంలో మనకంటే ముందున్నారు. ఉదాహరణకు రేడియోను 'ఇసైపెట్టె' (సంగీతం పెట్టె) అనీ, ప్లేబాక్ సింగర్‌ను 'పిన్నాడి పాడగర్' (నేపథ్య గాయకుడు) అనీ వాడుక భాషా పదాలతో అనువాదం చేసుకున్నారు. తెలుగులో ఇలాంటి అంశాలపై పరిశోధనలు ఈ మధ్యనే మొదలయ్యాయి. పై అంశాలన్నీ ఇతర భాషల నుండి తెలుగులోకి అనువాదం జరిగేప్పుడు పాటించాల్సిన విధివిధానాలను గురించి చెప్పేవి. మరి తెలుగు నుండి ఇతర భాషల్లోకి అనువాదం పరిస్థితి ఏమిటి? ఇంతకు ముందే చెప్పినట్టు తెలుగులో అమూర్త భావనలకు, శాస్త్ర సాంకేతిక రంగాలకు చెందిన పదజాలం తక్కువ. అందువల్ల పదజాలం అధికంగా కలిగిన భాషల్లోకి (సంస్కృతం, యూరోపియన్) అనువాదం సులభం అని చెప్పాలి. తెలుగులో ప్రమాణ భాష ఆధారంగా జరిగే అనువాదాలకు మాత్రమే ఈ సూత్రాన్ని అనువర్తించుకోవాలి. ఎందుకంటే తెలుగు మాండలికాలలో పదజాలం ఎక్కువగానే ఉంది. ఇంగ్లీషు మాటలకు అనువాద రూపాలు మాండలికాలలో కనిపిస్తున్నాయన్నది పైన చూశాం. పైగా మాండలికాలలో సంస్కృతి, ప్రాంతీయతా ముద్రలు ఎక్కువ. తమపైన నుడికారాలు, సామెతలతో తమ భాషను మాండలికులు పరిపుష్టం చేసుకున్నారు. కాబట్టి మాండలిక భాష నుండి అనువాదం చేయడం అంత సులువు కాదనే అనిపిస్తుంది. “అందులోనూ భారతీయ భాషల్లోని పాత కాలపు పుస్తకాలను ఆధునిక ఇంగ్లీషు పాఠకులకి అనువాదం చెయ్యాలంటే దాదాపు అసాధ్యం అని చెప్పదగినంత కష్టం” (నారాయణరావు, వెల్చేరు. 2006: 02). ఇంతటి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన వెల్చేరు నారాయణరావుగారి శ్రమకు ప్రతిరూపం కన్యాశుల్కం నాటకానికి వారు చేసిన ఇంగ్లీషు అనువాదం “Girls for Sale”.

అనువాద విధానాన్ని చర్చించే ముందు మూల గ్రంథంపై అనువాదకుని అభిప్రాయాలను తెలుసుకోవడం మంచిది. కన్యాశుల్కం నాటకంపై, గురజాడపై నారాయణరావుగారు తమపైన కొన్ని ప్రతిపాదనలను పరిశోధనాత్మకంగా “The Play in Context: A Second Look at Apparao's Kanyasulkam” పేరుతో అనువాదం చివరలో వివరించారు. అందులో ముఖ్యమైనది ఇప్పటివరకూ కన్యాశుల్కాన్ని విమర్శించిన విమర్శకులెవరూ అప్పారావుగారి ఉద్దేశ్యాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోయారు అనేది. సంఘ సంస్కరణ, వేశ్యావ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిరసన అనే మూడు అంశాలు ఈ నాటకం ప్రధాన లక్ష్యాలుగా ఏ కొద్దిమందో తప్ప మిగతా విమర్శకులందరూ చెప్పారనీ, అది నాటకాన్ని ఒకే కోణంలో చూసి చేసిన విమర్శ అనీ నారాయణరావుగారి వాదం. "So in the end, while on the one hand Apparao is celebrated as a great poet and his play is extolled as the greatest work in modern Telugu literature, his work has remained woefully misunderstood” [మొత్తంమీద అప్పారావుగారు ఒక గొప్ప కవిగా కీర్తి గడించారు, ఆయన నాటకం ఆధునిక తెలుగు సాహిత్యంలో సాటిలేని రచనగా గుర్తింపు పొందింది. కానీ ఆయన రచనను సరిగా అర్థం చేసుకోలేక పోవడం బాధాకరం.] (Narayana Rao, Velcheru. 2011: 284).

"మరి ఇంతకాలం విమర్శకులు ఈ నాటకాన్ని ఎందుకు సరిగా అర్థం చేసుకోలేకపోయారు? ఈ నాటకం సమాజం కుళ్ళిపోయిందని, సంస్కరణే శరణ్యమని ఉద్బోధ చేస్తున్నదని ఎలా చూశారు? ఇందుకు నారాయణరావుగారు నాలుగు ముఖ్య కారణాలను చెబుతున్నారు. మొదటి కారణం: ఈ నాటకం ప్రచురణ - దాని ప్రదర్శన (1892) కి సంబంధించిన సందర్భం. రెండవ కారణం: ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వలసరాజ్య ప్రాబల్యంవల్ల వచ్చిన సమకాలీన సాహిత్య, రాజకీయ వాతావరణం. మూడవ కారణం: తెలుగు రచయితలపై, ఆధునిక విద్యావంతులపై టాగూరుగారి ప్రబల ప్రభావం. నాలుగవ కారణం: మార్క్సిస్టులు వాళ్ళ సాంఘిక రాజకీయాల కోసం ఈ నాటకాన్ని స్వంతం చేసుకోవడం" (వెంకటేశ్వరరావు, వేలూరి. 2007: 04). ఈ కారణాలన్నింటినీ నారాయణరావుగారు తన వివరణలో చర్చించారు. నారాయణరావుగారి వివరణలోని కొన్ని అంశాలు విమర్శకులకు పని కల్పించేవిగా ఉన్నాయి.

ఆనాటి సమాజం సంప్రదాయపు కట్టుబాట్లతో కుళ్ళిపోలేదనీ, బ్రిటీషువారి రాకకు ముందే ఆధునికత దక్షిణభారతంలో ప్రవేశించిందనీ వెల్చేరు వారి వాదం. సహజమైన సమాజ పరిణామంగా ఏర్పడిన ఈ ఆధునికతను బ్రిటీషు వలస పాలన తెచ్చిన ఆధునికత నాశనం చేసిందనీ, ఒక కృత్రిమ, శల్యావశిష్టమైన అభ్యుదయం వైపు సమాజం ప్రయాణించేలా చేసిందనేది నారాయణరావుగారి ముఖ్య ప్రతిపాదన. ఈ అభిప్రాయాలతోనే గురజాడ కన్యాశుల్కం మలికూర్పు తయారు చేశారని నారాయణరావుగారు చెప్పారు. వేలూరి వెంకటేశ్వరరావుగారు నారాయణరావుగారి వాదనను సమర్థిస్తూ వేరే కోణం నుంచి కన్యాశుల్కాన్ని చదవ వలసిన అవసరం ఉందని చెప్పారు. వెంకటేశ్వరరావుగారి పత్రంలోని కొన్ని మాటలు -"సౌజన్యారావుతో అగ్నిహోత్రావధానులు చేసే సంభాషణలు కత్తిరింపుల్లో పోవడం మామూలు కాబట్టి, వాళ్ళు మూర్ఖులనే చిత్రమే మనకు కనిపిస్తుంది. అలాగే లుబ్ధావధానులు రామప్పంతులుతో చేసే సంభాషణలు చాలా కుదింపులో పోతాయి. రామప్పంతులుని గేలిచేసే భాగం సాధారణంగా పోతుంది, ఈ కుదింపుల్లో! కారణం: ప్రయోక్తల 'ఉద్దేశ్యంలో'జనానికి విసుగు పుడుతుందన్న భయం"(వెంకటేశ్వరరావు, వేలూరి. 2007: 04). ఈ రకమైన కత్తిరింపులు, కుదింపులూ వెల్చేరువారి అనువాదంలోనూ ఉన్నాయి. నారాయణరావుగారి అనువాదంతో సంబంధం లేదని చెప్పినా వెంకటేశ్వరరావుగారి విమర్శ కొంత "Girls for Sale" కూ వర్తిస్తుంది.

నారాయణరావుగారు తన వాదనను సమర్థించుకోవడానికి ఇచ్చిన ఉదాహరణలు కొన్ని పేలవంగా అనిపిస్తాయి. ఉదాహరణకు సుబ్బి పెళ్ళివిషయమై వారిచ్చిన వివరణ-"As soon as such wedding is announced, a whole village, across all castes, unites to prevent it from happening. From the priest to the policeman, from the servants to the school boys, everyone, including the bridegroom's own daughter, joins hands to foil it, and they make a fool of the cunning middleman who has arranged it and the septuagenarian groom who is foolish enough to fall for the idea. This clearly is not a society that normally allows such marriages to take place" [ఈ పెళ్ళి(బాల్యవివాహం) గురించి వినగానే ఊళ్ళోవున్న అన్ని జాతులవాళ్ళూ, పెళ్ళిని తప్పించడానికి ఒక్కటయ్యారు. పూజారి నుండి పోలీసుదాకా, పనివారి నుండి బడికెళ్ళే పసిపిల్లాడివరకూ, ప్రతిఒక్కరూ, చివరకు

పెళ్ళికొడుకు సొంతకూతురూ పెళ్ళి జరగకుండా అడ్డుకోవడానికి చేతులు కలిపారు. పెళ్ళి కుదిర్చిన జిత్తులమారి మధ్యవర్తి(రామప్పంతులు)ని, డెబ్భైఏళ్ళు దాటిన ముసలి పెళ్ళికొడుకుని బోల్తాకొట్టించి, మూర్ఖులుగా బయటపెట్టారు. కాబట్టి ఇటువంటి పెళ్ళిళ్ళకి అప్పటి సమాజం అనుకూలం కాదని తెలుస్తుంది.] (Narayana Rao, Velcheru. 2011: 272).

వెల్చేరువారు చెప్పిన ప్రతి ఒక్కరికీ లుబ్ధావధాన్లు పెళ్ళి అగ్నిహోత్రావధాన్లు కూతురుతో తప్పించడానికి తప్పించడానికి తమపైన కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మీనాక్షి తన తండ్రికి మళ్ళీ పెళ్ళి వద్దనడానికిగల కారణం తృతీయాంకం, ఒకటవ రంగంలో తెలుస్తుంది. రామప్పంతులు మధురవాణితో మీనాక్షి ప్రవర్తన సరిగా లేకపోవడం కూడా లుబ్ధావధానులు పెళ్ళి చేసుకోవడానికి ఒక కారణం అని చెప్తాడు. దీనిని బట్టి తండ్రి పెళ్ళి జరిగితే ఆ ఇంట్లో తన ఆధిపత్యం చెల్లదేమోనన్న భయం మీనాక్షిని పెళ్ళి తప్పించడానికి పురిగొల్పిందని చెప్పాలి. పోలీసు బ్రిటిషు నౌకరు. సాధారణంగానే తన పై అధికారుల ఆలోచనలను అనుసరించి నడుస్తాడు. అందువల్ల అతను పెళ్ళిని తప్పించాలనుకోవడం వింతేమీ కాదు. పూజారి వేరే పిల్ల(మాయగుంట)తో పెళ్ళి చేయడానికి మొదటి పెళ్ళిని ఆపాలనుకున్నాడేగాని అతనికి బాల్య వివాహాల పట్ల ఎక్కడా విముఖత ఉన్నట్టు కనపడదు. నాటకం మొత్తంలో బాల్య వివాహాల పట్ల విముఖతను మనసా వాచా కనబర్చింది ఇద్దరే. ఒకరు సౌజన్యారావు, రెండు మధురవాణి. గిరీశానికి కూడా ఇటువంటి ఉద్దేశాలున్నా అతని ఒపీనియన్సు సందర్భాన్నిబట్టి మారుతుంటాయి. లుబ్ధావధానులు పెళ్ళి చేసుకుంది మగపిల్లవాడని మధురవాణి, కరటకశాస్త్రి, హెడ్డుకానిస్టేబులుకు(?) తప్ప అన్యులకు తెలియదు. అందువల్ల పెళ్ళి తప్పించాలనుకున్న వారంతా తమ వ్యక్తిగత స్వార్థం కోసమే పెళ్ళి తప్పించాలనుకున్నారు అని అనిపిస్తుంది. మొత్తం మీద నారాయణరావుగారి అభిప్రాయాలను చూసినపుడు కవిత్వ పరంగానే కాదు, వచనంలో కూడా గురజాడది అసంపూర్ణ విప్లవమే అన్నది వారి భావనగా కనిపిస్తుంది.

ఇక అనువాదం జరిగిన పద్ధతి విషయానికి వస్తే, లండన్, బ్రిటిష్ లైబ్రరీ నుండి సంపాదించిన 1909 నాటి కూర్పును వెల్చేరువారు ఇంగ్లీషులోకి అనువాదం చేశారు. గిరీశం వాడిన ఇంగ్లీషు మాటలనూ, నాటకంలో అక్కడక్కడా కనిపించే తెలుగు, సంస్కృత, హిందీ,

ఉర్దూ పదాలనూ లిప్యంతరీకరణ (Transliteration) చేశారు. వీటికి వివరణలను పుస్తకం చివరలో ఇచ్చారు. "I made no effort to reflect the dialect variation in my translation" (Narayana Rao, Velcheru. 2011: A Note on Translation and Transliteration) అన్న నారాయణరావుగారి వాక్యాన్ని చూసినపుడు కన్యాశుల్కంలోని పాత్రలలో కనిపించే మాండలిక భేదాలకు ప్రాధాన్యం ఇవ్వకుండానే అనువాదం చేశారని తెలుస్తుంది. నారాయణరావుగారి అనువాదానికి ఏర్పడిన ప్రధానమైన అడ్డంకులు రెండు. ఒకటి కన్యాశుల్కం భాష, వందేళ్ళనాటి మాండలిక భాష, రెండు అనువాదం ఏ రకమైన పాఠకుల కోసం అన్నవి. “Girls for Sale”కు రాసిన ముందుమాటలో నారాయణరావుగారు ఈ సమస్యలను ఎలా ఎదుర్కొన్నదీ వివరించారు. “Apparao's language faithfully reflects the regional dialects of Vizianagaram. I came from the same area of northern Andhra that Apparao does and comfortably understand the language he uses in the play, but the distance of time has made some of his expressions opaque” [అప్పారావుగారి భాష స్వచ్ఛమైన విజయనగర ప్రాంత మాండలికాన్ని ప్రతిబింబిస్తుంది. వారిలానే నేను కూడా ఉత్తరాంధ్ర ప్రాంతం వాడినే. అందువల్ల అప్పారావుగారు వాడిన భాషను సులభంగా అర్థం చేసుకోగలిగాను. కానీ రచన జరిగి చాలా కాలం గడిచిపోవడం వల్ల కొన్ని ప్రయోగాలు అర్థం కాలేదు.] (Narayana Rao, Velcheru. 2011: 10). చాలా మంది స్నేహితుల దగ్గర నుండి సేకరించిన సమాచారంతో గురజాడ ప్రయోగాలను అర్థం చేసుకోగలిగారు నారాయణరావుగారు. ఈ క్రమంలో పాదసూచికలు కొంచెం ఎక్కువగానే ఇచ్చారు. తెలుగు వాతావరణాన్నీ, సంస్కృతినీ పరిచయం చేయాలన్న అనువాదకుని ఉద్దేశ్యమే ఇందుకు కారణం. “పాదసూచికలు, వివరణలు అవసరమే. కాని వాటిని విస్మరించి చదివినా పాఠకులకి ఇది సాహిత్యం సుమా అనే స్పృహ కలగాలి. అందుకోసం అనువాదకులు చాలా కొత్తరకమైన పనులు చెయ్యాలి. అంతకు ముందు ఇంగ్లీషులో అలవాటు లేని కొన్ని రకాల పదబంధాల్ని తయారుచేసుకోవాలి. కాని ఈ తయారు చేసుకున్న కొత్త మాటలు ఇంగ్లీషులో చదివేవాళ్ళకి ఎబ్బెట్టుగా ఉండకూడదు. ఈ మాట ఇంగ్లీషులో లేదు కాని వుంటే బాగుండేది సుమా అనిపించేలా ఉండాలి” (నారాయణరావు, వెల్చేరు. 2006: 02). వెల్చేరువారి అనువాదాన్ని చూసినపుడు తెలుగును అనుసరించి చేసిన

ఇంగ్లీషు అనువాదాలు కనిపిస్తాయి. ముందుమాటను పరిశీలిస్తే నారాయణరావుగారు తన అనువాద ప్రతిని చాలా మంది పాశ్చాత్యులతో కలిసి (భాష పరంగా) సరి చేసినట్టు తెలుస్తోంది. కాబట్టి "Girls for Sale" లోని ఇంగ్లీషు, పాశ్చాత్య (అమెరికా)పాఠకులను ఉద్దేశించింది అని చెప్పుకోవాలి. వెల్చేరువారు Girls for Saleలో అమెరికన్ ఇంగ్లీషునే వాడారన్నది కొన్ని ఉదాహరణల ద్వారా చెప్పవచ్చు. Act 1, Scene-1లో గిరీశం క్రిస్మస్ శెలవులను కిశిమీశ్శలవులు అంటాడు. ఇది కన్యాశుల్కంలోని మాండలిక ఉచ్చారణకు ఉదాహరణ. అనువాదంలో దీనికి Vacation అన్న పదాన్ని వాడారు (Narayana Rao, velcheru. 2011: 10). బ్రిటిశ్ ఇంగ్లీషులో శెలవులకు Holidays అన్న పదాన్ని వాడతారు. భూత కాల క్రియలను చెప్పేటపుడు అమెరికన్ ఇంగ్లీషులో –edతో అంతమయ్యే క్రియారూపాలను (Past simple V2 form) వాడతారు. దీనిని Girls for Saleలో చూడవచ్చు. బ్రిటిష్ ఇంగ్లీషులో సాధారణంగా భూతకాల క్రియలు –t(Past Participle v3 form)తో అంతమవుతాయి. సమూహ నామవాచకాలు (Collective Nouns) అమెరికన్ ఇంగ్లీషులో నిత్య ఏకవచనాలు. బ్రిటిష్ ఇంగ్లీషులో ఇవి ఏక, బహువచన రూపాలు రెంటిలోనూ ఉంటాయి. ఈ అంశాన్ని కూడా అనువాదంలో చూడవచ్చు. అమెరికన్ ఇంగ్లీషుకూ, బ్రిటిష్ ఇంగ్లీషుకూ ఇలా స్వల్ప భేదాలే కనిపిస్తాయి. ఒక దేశపు ఇంగ్లీషును మరొక దేశవాసులు ప్రయోగాన్ని అనుసరించి సులభంగానే అర్థం చేసుకుంటారు. తెలుగు పాఠకుడికి కూడా నారాయణరావుగారి అనువాదం సంక్లిష్టంగా అనిపించకపోవచ్చు. ఇందుకు తగిన కారణమూ లేకపోలేదు. తెలుగు కన్యాశుల్కాన్ని చదివి ఉండడం లేదా తెలుగు సంప్రదాయాలతో పరిచయం ఉండడం వల్ల ఇంగ్లీషు రూపం కొత్తగా అనిపించదు(గ్లాసు మారిన తేనీరులాగా).

అనువాదాన్ని మూలంతో పోల్చి అనువాద సూత్రాలతో ఎంతగానైనా విమర్శించవచ్చు. కానీ అంతిమంగా అనువాద నాణ్యతను నిర్ణయించాల్సింది ఉద్దేశిత పాఠకుడే. అందువల్ల "Girls for Sale"పై పాశ్చాత్యులు, ఇతర భారతీయ భాషలలోని పాఠకుల నుండి అభిప్రాయాలు సేకరించాల్సి ఉంది. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. "మన ఇంగ్లీషు అనువాద పాఠకుల్లో ఒక ప్రధాన భాగం మన దేశపు ప్రజలు. తెలుగులోంచి ఇంగ్లీషులోకి అనువాదం చేసిన పుస్తకం

వీళ్ళని దృష్టిలో పెట్టుకుని చేసిందయితే, ఆ ఇంగ్లీషు కొంత భారతీయ వాసన గుబాళించే భాష అవడం ఒక రకంగా ప్రయోజనం. అలా కాకుండా అమెరికాలోనో, ఇంగ్లాండ్‌లోనో ఆధునిక సాహిత్య పాఠకులకు అందించాలన్న ప్రయత్నం ఉంటే, ఆ ఇంగ్లీషు, ఆ అనువాదం తరహా మరోరకంగా ఉంటుంది. అంటే ఈ రెండు రకాల అనువాదాలూ అవి ఉద్దేశించబడిన పాఠకుల దృష్ట్యా రెండు రకాల ఇంగ్లీషుని వాడాలి. అంతమాత్రం చేత ఒక సమాజానికి ఉద్దేశించిన అనువాదం ఇంకో సమాజానికి పనికి రాదని నేను అనడం లేదు. కొన్ని తేడాలున్నప్పటికీ రెండూ స్థూలంగా ఇంగ్లీషులే కాబట్టి కొంత శ్రమ పడితే, కొద్దిగా ఎబ్బెట్టుగా ఉండడాన్ని కాస్త విస్మరిస్తే ఒక రకం పాఠకులకు ఉద్దేశించిన ఇంగ్లీషు ఇంకోరకం పాఠకులకు కూడా పనికొస్తుంది" (నారాయణరావు, వెల్చేరు. 2006: 02). ఈ పద్ధతి కొత్తదేమీ కాదు. తెలుగులో నాలుగు మాండలికాలలో రచనలు జరిగినా ఒక ప్రాంతం వారు వేరొక మాండలికంలోని సాహిత్యాన్ని ఆదరించారు కదా! భారతీయ, ఇతర దేశాల ఇంగ్లీషులను కూడా ఇదే తీరులో అర్థం చేసుకోవాలి. ఈ దృష్టితో చూసినపుడు ఇంగ్లీషు భాషతో పరిచయం వున్న భారతీయ పాఠకులకు వెల్చేరువారి అనువాదం అమెరికన్ ఇంగ్లీషును పరిచయం చేస్తుందని చెప్పుకోవాలి. ఇది ఒక రకంగా పాఠకులకూ మంచిదే. భారతీయ ఇంగ్లీషులోకి మార్చిన సాహిత్యాన్నికాక, నేరుగా అమెరికన్ ఇంగ్లీషులో వచ్చిన సాహిత్యాన్ని చదువుకో గలుగుతారు.

నారాయణరావుగారి అనువాదంలో కొన్ని కత్తిరింపులూ ఉన్నాయి. ఆరవ అంకంలో మూడు, నాలుగు, ఐదు, ఏడు స్థలాలు, ఏడవ అంకంలో రెండు, మూడు, నాల్గు, ఐదు స్థలాలు అనువదించలేదు. దీనికి వారు చెప్పిన కారణం ఈ సన్నివేశాలు(స్థలాలు) అంతగా ముఖ్యమైనవీ, ప్రయోగార్హత కలవికావనీ, అప్పారావుగారు అప్పుడు ఏదో తొందరలో ఉండి అచ్చువేసింది వేసినట్టు అంగీకరించి నాటకాన్ని ప్రచురించారనీ. తీరికగా చూసి ఉంటే అప్పారావుగారే కొన్ని సన్నివేశాలను తొలగించి ఉండేవారని నారాయణరావుగారు చెప్పారు. కన్యాశుల్కం నాటక ప్రదర్శనల్లో కూడా కత్తిరింపులు ఉండేవి. మొదటగా ఈ పనిని చేసినవారు అబ్బూరి రామకృష్ణారావుగారు. "అబ్బూరివారు అనుసరించిన గైడ్‌లైన్స్ ఇవి: 1. నాటక రచనకు ముఖ్యోద్దేశాలు వెలికి తీయాలి, 2. ప్రదర్శన ఆధునికీకరణ చేయాలి" (యజ్ఞన్నశాస్త్రి, సోమంచి.

(వ్యాసం). 1992: 84). నాటక ప్రదర్శనలు ఇచ్చిన వారంతా ఇలాంటి కారణాల వల్లనే కుదించి ప్రదర్శించారా అనేది పరిశీలించాల్సిన అంశం. అయితే ఈ సన్నివేశాలలో వేటిని తొలిగించి వుండేవారో నిర్ధారించి చెప్పలేదు. మిగిలిన వాటి సంగతి ఎలావున్నా ఆరవ అంకంలోని ఏడవ సన్నివేశం నాటకంలో ముఖ్యమైందిగా కన్పిస్తుంది. అగ్నిహోత్రావధాన్లు, సౌజన్యారావు పంతులుతో సంభాషణ జరిపే ఈ సన్నివేశంలో అవధాన్లులోని మూర్ఖత్వం, సంప్రదాయంగా మారిన ఆడపిల్లల అమ్మకం కనిపిస్తాయి. బాల్య వివాహాలవల్ల విధవలవడం వాళ్ళ కర్మవల్లగాని తన తప్పు కాదనేది అగ్నిహోత్రావధాన్లు సిద్ధాంతం. దీనికి అధారాలు కూడా చూపించగలడు, మా మేనత్తలంతా పునిస్త్రీ చావే చచ్చారంటూ. మరి ఈ కర్మ సిద్ధాంతం పాటించేవారు డబ్బుకోసం కోర్టుల చుట్టూ తిరగడం ఎందుకంటే ధుమధుమలాడిపోతాడు. కన్యాశుల్కం అనే నీచసంప్రదాయపు విశృంఖల రూపాన్ని చూపించిన ఇటువంటి సన్నివేశం అనువాదంలో ఉండి ఉంటే బాగుండేది.

కన్యాశుల్కంపై వారి అభిప్రాయాలతోబాటు, ఆ నాటకం ఎప్పుడు, ఎన్ని ప్రదర్శనలు జరుపుకుందో నారాయణరావుగారు పుస్తకం చివరలో వివరించారు. అలాగే వారిచ్చిన పాదసూచికల వల్ల తెలుగు కన్యాశుల్కాన్ని మరింత బాగా అర్థం చేసుకొనే వీలు ఏర్పడుతుంది. ముందుమాటలో పది సంవత్సరాలపాటు ఈ నాటకం అనువాదపుటూహ తన మనసులో నలిగిన తర్వాతే కార్యరూపం దాల్చినట్టు నారాయణరావుగారు చెప్పారు. మూల గ్రంథాన్ని అర్థం చేసుకొని, రచయిత భావాలను సొంతం చేసుకొని అనువాదాన్ని మొదలుపెట్టాలన్న ప్రాథమిక సూత్రాన్ని వారి కృషి తెలియజేస్తుంది. కన్యాశుల్కం నారాయణరావుగారి మొదటి అనువాదం కాదు. Girls for Sale (2007) కంటే ముందు సూరన కళాపూర్ణోదయాన్ని Sound of kiss (2002) పేరుతోనూ, ఎంపిక చేసిన కొన్ని అన్నమాచార్య పదాలను God on the Hill (2004) పేరుతోనూ అనువదించారు. వీటితోపాటు కొన్ని స్వతంత్ర గ్రంథాలను ఇంగ్లీషులో రచించారు. అందులో A Poem at the right movement (1998), Symbol of Substance (1993) వంటివి కొన్ని. 1987లో నారాయణరావుగారు వెలువరించిన "తెలుగులో కవితా విప్లవాల స్వరూపం" నేటికీ కవిత్వ విమర్శ అధ్యయనంలో ప్రామాణిక గ్రంథంగా ఉపయోగపడుతోంది. కన్యాశుల్కం

లాంటి గొప్ప సాహిత్యాన్ని అనువదించడంలో అభిరుచితోపాటు, వారికున్న అనుభవం ఎంతో తోడ్పడిందని చెప్పవచ్చు. మొదట్లో చెప్పినట్టు అనువాద నాణ్యతను నిర్ణయించాల్సింది పాఠకుడే అయినా అనువాదకుడు అనుసరించిన విధానాల పరిశీలన తర్వాతి తరం అనువాదకులకు మార్గదర్శనం చేస్తుంది. అందువల్ల నారాయణరావుగారి అనువాద విధానాన్ని పరిశీలించడం అవసరం. ప్రస్తుత పరిశీలనకు ఎంచుకొన్న అంశం పరిధి కన్యాశుల్కం అనువాదాలలో జాతీయాలు, సామెతలను అనువదించిన తీరును అధ్యయనం చేయడం. తరువాతి విభాగంలో పై అంశాన్ని పరిశీలనాత్మకంగా వివరించే ప్రయత్నం చేస్తాను.

## 3. 2. కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం(Girls for Sale)లోని జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన:

అనువాదం విషయంలో పదస్థాయి నుండీ వాక్యం వరకూ అనువాదకుణ్ణి ఇబ్బందిలోకి నెట్టేవే అయినా, కొన్ని ప్రత్యేక అంశాలు అనువాదకుని సామర్థ్యాన్నీ అనువాద నాణ్యతనూ నిర్ణయిస్తాయి. జాతీయాల, సామెతల అనువాదం అటువంటి ప్రత్యేక అంశాల కోవకే చెందుతుంది. జాతీయాలు, సామెతల లక్షణాల వల్లనే అవి అననువదనీయాలని కొందరు అనువాదకులు చెప్పారు. జాతీయాల అనువాదంలో ముఖ్య సమస్య వాటిలోని ఆలంకారికత. ఒక పదబంధం జాతీయంగా మారాలి అంటే అది ఆలంకారిక చమత్కృతిని పొందాలి. ఉదాహరణకు "ఆంగ్లంలో Blue Blood అన్న జాతీయానికి రాచరికానికి లేదా గొప్పవంశానికి చెందిన అని అర్థం. కానీ Green room అన్న పదబంధం ఒక గదిని సూచిస్తోంది. అందువల్ల ఇది జాతీయం కాదు"(Ayoto, J. 2006: 518). ఈ సూత్రం అన్ని సందర్భాలలోనూ వర్తించదు. 'Black Market' అనే పదబంధం దొంగ వ్యాపారం చేసే చోటునే సూచిస్తుంది. అయినా కూడా ఇంగ్లీషులో ఇది జాతీయమే. దీనికి కారణం జాతీయాలు ఏర్పడే సమయంలో వాటిలో ఆలంకారికత, వ్యంగ్యార్థ సూచన వంటివి ఉన్నప్పటికీ, రాను రాను ప్రజల వాడుకలో వాటికి ఖచ్చితమైన అర్థాలు ఏర్పడతాయి. అందువల్ల వాటిలోని ఆలంకారికత లోపిస్తుందనేది కొందరు అనువాదకుల వాదం. అందువల్లనే జాతీయాలను Lexicalized Metaphors

అన్నారు. "They are the so-called lexicalized metaphors whose range may vary from mere formators (such as in the face of, everybody), lexical items (such as hard cash, a hard boiled character), and idioms(such as have a lark, lay heads together)" (Raymond Van Den Broeck, 1981: 75). ఉదాహరణకు 'కాలికి బుద్ధి చెప్పడం,'ఇందులో ఆలంకారికత ఉన్నా ప్రయోగంలో పారిపోవడం, పరుగెత్తడం అన్న నిర్దిష్ట అర్థాలే వస్తాయి. అందువల్లే జాతీయాలను కొందరు అనువాదకులు Dead Metaphors (నిర్జీవ అలంకారాలు) అనీ, Frozen Metaphors అనీ పిలుస్తారు. భాషల మధ్యగల సాంస్కృతిక వైరుధ్యం అనేది. జాతీయాలు భిన్న సంస్కృతులకు సంబంధించినవి అయినపుడు రూపంలో తేడా కనిపించినా ఒకేరకమైన భావాన్ని అందించే వీలుంది. ఉదా: గుటుక్కుమనడం- Kick the bucket. ఇటువంటి సందర్భాలలో భాషల మధ్య సంబంధాలు అనువాదాలను అంతగా ప్రభావితం చేయవు. జాతీయాలకున్న ఇటువంటి లక్షణాలను అర్థం చేసుకున్నపుడే అనువాదకునికి జాతీయాల అనువాదం సులభమౌతుంది. జాతీయాలు నుడికారాల అనువాదంలో అనువాదకుడు తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తల గురించి బూదరాజు రాధాకృష్ణగారు వారి 'అనువాద పాఠాలు' అన్న గ్రంథంలో చర్చించారు. అవి:

1. మూలభాషలోని పదంతో సమానమైన పదాలు, అర్థం కలిసే నుడికారాన్ని లక్ష్యభాషలో గుర్తించడం.

2. పదాలన్నీ సమానంగా లేకపోయినా సందర్భానికి అతికే సమాన భావం గల జాతీయాన్ని లక్ష్యభాషలో గుర్తించడం.

3. సమాన పదాలు, సమాన భావంగల పదాలు లక్ష్యభాషలో లేకపోతే అవసరమైన భావం వచ్చేట్టు పదపదానువాదం చేసి భాషా స్వభావానికనుగుణంగా జాతీయాన్ని సృష్టించుకోవడం. ఇలాంటి అనువాదాలు కృత్రిమంగానూ, హాస్యాస్పదంగానూ లేకుండా చూసుకోవటం.

4. పైది కూడా సాధ్యం కానప్పుడు జాతీయానికి సంబధించిన అర్థం, భావం వచ్చేట్టు మాటలను వాడడం.

5. ఏ పద్ధతిని అనుసరించినా అది లక్ష్యభాషా స్వభావానికి అనుగుణంగా సహజంగా ఉండేట్టు చూసుకోవటం.

ఇతర అనువాదకులూ, అనువాద పరిశోధకులూ చాలామంది జాతీయాలు, సామెతల అనువాదానికి సంబంధించి ఇటువంటి సూచనలే చేశారు. కన్యాశుల్కం నాటకంలో మొత్తం 350 జాతీయాలు, 55 సామెతలూ ఉన్నాయి. పునరుక్తులను తొలగించుకుంటూ పోతే మొత్తం 270 జాతీయాలు, 50 సామెతలు లెక్క తేలతాయి. ముందుగా జాతీయాల అనువాదాన్ని పరిశీలిద్దాం.

### 3. 2. 1. కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) లోని జాతీయాల అనువాద పరిశీలన:

వెల్చేరు నారాయణరావుగారు జాతీయాలను ప్రధానంగా ఐదు విధాలుగా అనువదించారు. అవి:

3. 2. 1. a. తెలుగు జాతీయాలు - ఇంగ్లీషు జాతీయాలు

3. 2. 1. b. పదానువాదం

3. 2. 1. c. భావానువాదం

3. 2. 1. d. జాతీయాలు - పదబంధ క్రియలు

3. 2. 1. e. తొలగింపు

### 3. 2. 1. a. తెలుగు జాతీయాలు – ఇంగ్లీషు జాతీయాలు (Telugu Idiom – English Idiom Translation):

తెలుగు జాతీయం ఇచ్చే అర్థానికి సరిపోయేలా, ఇంగ్లీషులో సహజంగా ఉన్న జాతీయాలను నారాయణరావుగారు అనువాదంలో చేర్చారు. ఇటువంటి పోలికగల జాతీయాలు రెండు భాషల మధ్య ఉండడానికి కారణాలు ఎన్నో ఉంటాయి. మానవ సంబంధాలు, జీవన విధానం, స్వభావం లాంటి అంశాల్లో ఉన్న సారూప్యతలు ఒక కారణం. తెలుగు జాతీయంలోని అర్థచ్ఛాయలను ఆంగ్ల జాతీయం సంపూర్ణంగా వివరిస్తుందా? లేదా అన్నది ఇక్కడ పరిశీలించాల్సిన అంశం. కొన్నిసార్లు లక్ష్యభాషా జాతీయం మూలభాషా జాతీయపు పూర్తి

అర్థాన్ని ఇవ్వలేకపోవచ్చు. అటువంటి సందర్భంలో మూలభాషా జాతీయానికి మరికొన్ని అర్థ వివరణలు ఇవ్వవలసి ఉంటుంది.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | తప్పుల తడక | Bunch of bullshit | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | కడుపుడుకు | Hate guts | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 3. | తఢాకా తీయడం | Beat the day lights out of him | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 4. | అణాపైసల్తో సహా | To the last penny | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 5. | వుంచుకోవడం | Keeping | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 6. | చాడీకోర్ కబుర్లు | Slanderous tales | (ప్రథమాంకం, రెండవస్థలం) |
| 7. | గుటుక్కుమనడం | Kick the bucket | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 8. | దీన్తస్సాగొయ్యా | The hell with her | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 9. | చెవికోసుకోవడం | Dying to hear | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 10. | టోపీ వ్యవహారం | Pull wool over eyes | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 11. | తోవపెట్టడం | Show the door | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 12. | చమ్డాలెక్కగొట్టడం | Beating the skin off | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 13. | మంచంమీంచి దించెయ్యడం | Deathbed | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 14. | పీక తెగడం | Head will roll | (ద్వితీయాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 15. | బంగారు పిచ్చిక | Loaded | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 16. | ఆటకట్టడం | There will be a check | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 17. | తాతలు దిగిరావడం | Bend over backward | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 18. | పాపపుసొమ్ము | Blood money | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 19. | మిన్నుముట్టడం | Tops the world | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 20. | హృదయం కరిగిపోవడం | Heart melts | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 21. | వెలేయడం | Outcast | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 22. | గోతాలుకోయడం | Make things up | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 23. | పుట్టెములగడం | House was on fire | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 24. | పేలుడుగాయ | Chatter box kid | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 25. | తన్నితగలేయడం | Get rid of | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 26. | బతుకు బుగ్గి చేయడం | Kick life into dust | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 27. | లొంగిపోవడం | Totally give | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 28. | నెత్తీ నోరూ కొట్టుకోవడం | Rise an alarm | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 29. | నోట్లో గడ్డిపెట్టడం | Eat your words | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 30. | వల్లకాట్లో రామనాథాయ | Jack in the jungle | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 31. | బెడిసిగొట్టడం | Would boomerang | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 32. | ఇల్లుతినేయడం | Eat out of house and home | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 33. | శని విరగడైపోవడం | Get rid of the devil | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 34. | మనసు చివుక్కు మనడం | Lost taste | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 35. | సుక్కేసేవాళ్ళు | Man of bottle | (పంచమాంకం, నాల్గవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 36. | ఆరితేరడం | Old hand | (షష్టాంకం, ఒకటవ స్థలం) |
| 37. | విశ్వప్రయత్నం | Moving heaven and earth | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 38. | చెవిలో గూడు కట్టుకుని చెప్పడం | Pour into ears | (షష్టాంకం, ఆరవస్థలం) |
| 39. | మనసు చివుక్కుమనడం | Heart sink | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 40. | కంట్లో బుగ్గిపోయడం | Pull the wool over eye | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 41. | పతకం తిరిగిపోవడం | Wind will turn | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |

***కడుపుడుకు*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం) అన్న జాతీయానికీ దాని అనువాద రూప జాతీయం Hate gutsకు మధ్య రూపసామ్యం ఉంది. ఈ అనువాద జాతీయం అమెరికా ప్రాంతపు ఇంగ్లీషుకు చెందుతుంది. ఆంగ్లానువాదంలోని చాలా జాతీయాలు (రూపంలో) అమెరికా ఇంగ్లీషు భాషకు చెందినవిగా కన్పిస్తాయి. ఉదాహరణకు Bunch of bullshit. UK ఇంగ్లీషులో ఇదే జాతీయం Loads of bullshit గా ప్రచారంలో ఉంది. ***తాతలు దిగిరావడం*** (తృతీయాంకం, రెండవ స్థలం)కు అనువాదంగా ఇచ్చిన Bend over backward అమెరికన్ ఇంగ్లీషుకు చెందింది. ***అణాపైసల్తో సహా*** (ప్రథమాంకం, ఒకటవస్థలం), ***చెవికోసుకోవడం*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ***చప్పూలెక్కగొట్టడం***(ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ***మంచం మీంచి దించెయ్యడం*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ***హృదయం కరిగిపోవడం***(తృతీయాంకం, మూడవ స్థలం), ***చెవిలో గూడు కట్టుకుని చెప్పడం*** (షష్టాంకం, ఆరవ స్థలం), ***మనసు చివుక్కుమనడం*** (షష్టాంకం, ఆరవ స్థలం) అన్న జాతీయాలకు Girls for Saleలో ఇచ్చిన ఇంగ్లీషు జాతీయాలకు రూపసామ్యం కనిపిస్తోంది. దీనికి కారణం పైన వివరించినట్టు రెండు భాషల ప్రజల జీవిన విధానం లేదా సంస్కృతి వంటి అంశాలలో స్వల్పంగానైనా ఉన్న సారూప్యతలు. ***బతుకు బుగ్గి చేయడం*** (చతుర్థాంకం, ఐదవ స్థలం), ***ఇల్లుతినేయడం*** (పంచమాంకం, ఒకటవ స్థలం), ***సుక్కేసేవాళ్ళు*** (పంచమాంకం, నాల్గవ స్థలం) అన్న మూడు

జాతీయాలు కూడా ఇంగ్లీషు జాతీయాలతో రూపసామ్యాన్ని కలిగి ఉన్నాయి. దీనికి కారణం నారాయణరావుగారు వీటిని తెలుగు జాతీయాన్ని అనుసరించి ఇంగ్లీషులో పునర్నిర్మించారు. ఒక రకంగా కొత్తగా జాతీయాలను తయారు చేశారని చెప్పాలి. రాధాకృష్ణగారు చెప్పిన మూడో సూత్రానికి వీటిని ఉదాహరణలుగా చెప్పవచ్చు. ***టోపీ వ్యవహారం*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ***కంట్లో బుగ్గిపోయడం*** (షష్టాంకం, ఆరవ స్థలం) అన్న జాతీయాలకు ఇంగ్లీషులో ఒకే జాతీయాన్ని (Pull wool over eyes) వాడారు. తెలుగు జాతీయాలు ఇచ్చే అర్థం ఒక్కటే అయినా (మోసం చేయడం), రెండవ జాతీయంతో కొంత రూపంలో కూడా సారూప్యత కన్పిస్తుంది. మిగిలిన తెలుగు జాతీయాలన్నింటికీ అర్థాలను అనుసరించి వాటి అర్థచ్ఛాయలకు దగ్గరగా ఉండే జాతీయాలను ఆంగ్లంలో వాడారు.

**3. 2. 1. b. భావానువాదం (Sense for Sense Translation):**

జాతీయం అందించే భావాన్ని ఆధారం చేసుకొని ఇంగ్లీషులోకి ఆ భావాన్ని అనువాదం చేశారు. వెల్చేరువారి జాతీయాల అనువాదంలో ఈ పద్ధతినే ఎక్కువగా వాడుకున్నట్టు కనిపిస్తుంది. ఇటువంటి విధానాన్ని ఎటువంటి సందర్భంలో అనుసరించాలనే రాధాకృష్ణగారి వివరణ ముందరి విభాగంలో చర్చించడమైంది. నారాయణరావుగారు ఎక్కువగా ఈ పద్ధతిని ఎందుకు ఎంచుకున్నారన్నది కింది జాతీయాలను పరిశీలించడం ద్వారా కొంత చెప్పవచ్చు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | బిచాణా యెత్తి వేయడం | Pack and leave | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | నిల్చున్నపాట్న | Right now | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 3. | వుడాయించడం | Escape | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 4. | డంగయిపోవడం | Astounded | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 5. | వళ్ళు మండడం | Furious | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 6. | చమ్డాలెక్కగొట్టడం | Hit back | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 7. | యాకరువు పెట్టడం* | Recite | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 8. | కోన్కిసాహేగాడు | Nincompoop | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 9. | చెవిని పెట్టడం | Listen | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 10. | లేవదీసుకు వెళ్ళడం | To take | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 11. | దప్పిక్కి చేరడం | For free food | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 12. | అరవచాకిరీ | To slave like a Tamiliyan | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 13. | విజయం చెయ్యడం* | Please leave | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 14. | కర్ణ పిశాచి* | Secret spirit | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 15. | మైల పడడం* | Menstruating | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 16. | తలంటుకోవడం | Take an oil bath | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 17. | తప్పటడుగు | Barely walking | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 18. | జొరబడ్డం | Enter | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 19. | కళ్ళు కాయలు కాయడం | Eyes are aching | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 20. | ముందూ వెనకా చూడ్డం | Hesitating | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 21. | ముక్క అబ్బడం | Teaching a thing or two | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 22. | కడుపులో పెట్టుకోవడం | Take care like son | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 23. | అవకతవక | Confused | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 24. | కాగితం ముక్కలు | Court papers | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 25. | చిర్రూకొర్రూ మనడం | Talking rough | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 26. | ఊసుపోకపోవడం | Be bored | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 27. | రాచకార్యం* | Major problem | (ద్వితీయాంకం, రెండవ స్థలం) |
| 28. | కొంపముంచడం | Ruin life | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 29. | కత్తు కలపడం | Became friends | (ద్వితీయాంకం,మూడవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 30. | ధుమ ధుమ లాడడం | Bad mood | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 31. | ఉద్యోగ ధర్మం* | Profession | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 32. | సత్యకాలపుది* | Naïve | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 33. | విశ్వప్రయత్నం* | Huge effort | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 34. | మోటసరసం | Violence | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 35. | పీకల మీదికి తేవడం | Gets into a crisis | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 36. | పెట్టిపుట్టడం | Rich | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 37. | ఉద్వాసన చెప్పడం* | Thrown out | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 38. | ఋజాలు పొంగడం | Flattered | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 39. | నంగనాచి | Pretend innocence | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 40. | చంకలు గుద్దుకుని | Gladly | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 41. | కొంపముంచడం | Ruin everything | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 42. | రాచకార్యం* | Important matter | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 43. | మోట సరసం | Rough handling | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 44. | చక్రం అడ్డేయడం* | Get me out of trouble | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 45. | మించిపోవడం | Too late | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 46. | నాలుక్కాలాలు చల్లగా వుండడం* | Lives long | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 47. | అంటగాగి వుండడం | Follow | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 48. | కట్టుదప్పడం | Out of control | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 49. | లేవదీసుకుపోవడం | Elope | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 50. | ఋర్రకెక్కించడం | Told | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 51. | కుమ్మక్కు వుండడం | Help | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 52. | చేపట్టడం | Hold hand | (తృతీయాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 53. | ఏకాకి | Bachelor | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 54. | విశ్వప్రయత్నం* | Trying hard | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 55. | పాచిక పారడం* | Strategy is working | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 56. | మాటచెల్లించడం | Fulfilled my wish | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 57. | చెయిముట్టు సరసం | Fist fight | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 58. | ప్రాణాలు కొరకడం | Pestered | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 59. | చక్రం అడ్డేయడం* | Fix | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 60. | ఒక యింటివారు కావడం | Marry and settle | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 61. | మించిపోవడం | Too late | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 62. | కొంపతీయడం | Ruining house | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 63. | గుటుక్కుమనడం | Die | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 64. | కరరావుడు చుట్టడం | Brought to zero | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 65. | వొళ్ళెరగకపోవడం | Loosing sense | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 66. | ఆటకట్టడం | Games will be held in check | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 67. | పుట్టి ములిగిపోవడం | What's so important | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 68. | ఘంటాపథంగా చెప్పడం | Saying loud | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 69. | మంగళ స్నానాలు* | Ritual bath | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 70. | భీష్మించుకుకూచ్చోడం* | Insists | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 71. | గావు కేకలు | Yelling | (చతుర్థాంకం, మూడవ స్థలం) |
| 72. | కాళ్ళు పీక్కురావడం | Feet aching | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 73. | కూనిరాగం | Measly tune | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 74. | *బకధ్యానం* | *Meditation like heron in the lake* | *(చతుర్థాంకం, ఐదవ స్థలం)* |
| 75. | నెత్తిన కొట్టడం | Dumped | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 76. | ఒకఆకుఎక్కువ<br>చదువుకున్నట్టు* | Impossible to beat | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 77. | కంటనీరు పెట్టడం | Crying | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 78. | కాలుజారడం | Stray from<br>the straight path | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 79. | బతుకు బుగ్గి చేయడం | Kick life into dust | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 80. | ఆడుతూ పాడుతూ | Joyously | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 81. | కొంపముంచడం | Ruined | (ప0చమాంకం, ఒకటవ స్థలం) |
| 82. | వెనకేసుకు మాట్లాడ్డం | Defending | (ప0చమాంకం, ఒకటవ స్థలం) |
| 83. | కళ్ళుగప్పడం | Conspiracy | (ప0చమాంకం, ఒకటవ స్థలం) |
| 84. | చెవినిపెట్టడం | Listen | (ప0చమాంకం, ఒకటవ స్థలం) |
| 85. | బుల బులాగా కలపడం | Loose shuffle | (ప0చమాంకం, రెండవ స్థలం) |
| 86. | ఇనపచేయి | Leather hand | (ప0చమాంకం, రెండవ స్థలం) |
| 87. | వుక్కిరిబిక్కిరి | Struggling | (ప0చమాంకం, రెండవ స్థలం) |
| 88. | మేలుకొలుపు* | Wake up song | (ప0చమాంకం, రెండవ స్థలం) |
| 89. | నంగనాచి | Innocent | (ప0చమాంకం, రెండవ స్థలం) |
| 90. | లేవదీసుకుపోవడం | Eloped | (ప0చమాంకం, రెండవ స్థలం) |
| 91. | పెద్దమనిషవడం | Mature | (ప0చమాంకం, మూడవ స్థలం) |
| 92. | కడతేర్చడం | Killed | (ప0చమాంకం, మూడవ స్థలం) |
| 93. | భీష్మించుకు కూచోడం* | Adamant | (ప0చమాంకం, మూడవ స్థలం) |
| 94. | పదివేల నమస్కారాలు | Bow to you | (ప0చమాంకం, మూడవ స్థలం) |
| 95. | ఇల్లుగుల్లుచేయడం | Savings have<br>to be wipeout | (ప0చమాంకం, మూడవ స్థలం) |
| 96. | పాలుపోకపోవడం | Confusing | (ప0చమాంకం, మూడవ స్థలం) |
| 97. | పరమపదించడం* | Went to the<br>supreme place above | (ప0చమాంకం, నాల్గవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 98. | రండాగర్భాలు | Widow pregnancies | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 99. | కొంపములగడం | Real calamity | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 100. | కళ్ళకుకట్టినట్టు కనపడ్డం | Look as they really happen | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 101. | తాళం పట్టడం | I will show him | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 102. | ఆకాశరామన్న* | Anonymous | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 103. | చెయ్యి తడవ్వడం | Make some money | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 104. | దిగదుడుపుకూడు* | Food offered to spirit | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 105. | వుసిగొలపడం | Unleash | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 106. | సొమ్ముతగలెట్టడం | Spent huge amount of money | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 107. | చెయిజేసుకోవడం | Using force | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 108. | దయచెయ్యడం | Give some | (షష్టాంకం, ఒకటవ స్థలం) |
| 109. | ముక్క తగిలించడం | Hit with a lawsuit | (షష్టాంకం, రెండవ స్థలం) |
| 110. | కొంప ములగడం | That must be what happened | (షష్టాంకం, రెండవ  స్థలం) |
| 111. | మఠప్రవేశం* | Enter holy place | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 112. | కొంపముంచడం | Am I in trouble? | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 113. | కొంపములగడం | Everything will be spoiled | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 114. | తిలోదకాలు* | Will I see it again | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 115. | సదావృత్తి* | Yogic hospitality | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 116. | చిత్తగించడం | Take a look | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 117. | దయచెయ్యడం | Come | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 118. | నాలుగురాళ్ళు తడువుకోవడం | Make a little cash | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |

***బిచాణా యెత్తి వేయడం*** (ప్రథమాంకం, ఒకటవస్థలం) అన్న జాతీయంలో బిచాణా పదానికర్థం మకాం లేదా పడక. పూర్వపు రోజుల్లో ఎక్కడికైనా ప్రయాణం అయితే బట్టలతో పాటు పరుపుచుట్టను కూడా తీస్కువెళ్ళేవారు. అందువల్ల బిచాణా యెత్తి వేయడం అంటే ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి వలస వెళ్ళడం లేదా ప్రయాణం కావడం అన్న అర్థం ఏర్పడింది. ఈ అర్థంలోనే ఇంగ్లీషులో అనువాదం చేశారు. తెలుగు జాతీయం అర్థంతో పొసగని అనువాద రూపం ఒకటి కన్పిస్తోంది. ***కోన్కిస్కాహేగాడు*** (ప్రథమాంకం, రెండవ స్థలం), ***చప్టూలెక్కగొట్టడం*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం), ***కుమ్మక్కు ఉండడం*** (తృతీయాకం, మూడవ స్థలం), ***రండాగర్భాలు*** (పంచమాంకం, నాల్గవ స్థలం) జాతీయాలు హిందీ నుండి తెలుగులో చేరాయి. ఇందులో కోన్కిస్కాగాడు అంటే అనామకుడు. కన్యాశుల్కంలో ఈ అర్థంలోనే వాడారు. ఇదే అర్థం ఇచ్చే మరో తెలుగు జాతీయం ఊరు పేరు లేనివాడు. కోన్కిస్కాహేగాడు జాతీయానికి చేసిన ఆంగ్లానువాదం Nincompoop అంటే అవివేకి, అమాయకుడు. ఇక్కడ ఇంగ్లీషు అనువాదపదం తెలుగు జాతీయం అర్థాన్ని ఇవ్వడం లేదు. ***చిఱ్ఱూ కొఱ్ఱూ మనడం*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ***ధుమ ధుమ లాడడం*** (ద్వితీయాంకం, మూడవ స్థలం), ***బుల బులాగా కలపడం*** (పం0చమాంకం, రెండవస్థలం), ***గుటుక్కుమనడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) వంటి జాతీయాలలో ఉన్న ధ్వన్యనుకరణ పదాలవల్ల వీటికి సమార్థకతగల ఇంగ్లీషు జాతీయాలతో అనువదించడం కష్టం. ***కొంపముంచడం*** (ద్వితీయాంకం, మూడవ స్థలం), ***కొంపతీయడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం), ***కొంపముంచడం*** (తృతీయాంకం, రెండవ స్థలం), ***కొంపతీయడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం), ***కొంపముంచడం*** (పం0చమాంకం, ఒకటవ స్థలం), ***కొంపములగడం*** (పం0చమాంకం, నాల్గవ స్థలం), ***కొంప ములగడం*** (షష్టాంకం, రెండవ స్థలం), ***కొంపముంచడం*** (షష్టాంకం, ఆరవ స్థలం), ఇన్నిసార్లు గురజాడ ప్రయోగించినా ప్రతి సందర్భంలోనూ, ఈ జాతీయం అందించే అర్థచ్ఛాయలు వేరువేరుగా కనిపిస్తాయి. అనువాద నాటకాన్ని పరిశీలించినపుడు ఆ అర్థచ్ఛాయలను అనుసరించే నారాయణరావుగారు అనువాద రూపాలను ఎంచుకున్నారని అనిపిస్తుంది. ఒకే అర్థంలో ఒక జాతీయాన్ని ఎక్కువసార్లు వాడినపుడు, అనువాదంలో కూడా అన్ని సందర్భాలలోనూ ఒకేరూపంలో ఆ జాతీయాన్ని

అనువాదం చేసినపుడు అటువంటి జాతీయానికి చెందిన రూపాలన్నింటినీ ఒకే యూనిట్‌గా పరిగణించడమైంది. ఉదా: ***లేదీసుకపోవడం*** అన్న జాతీయాన్ని గురజాడ మూడుసార్లు (షష్ఠాంకం, రెండవస్థలం), (పంచమాంకం, రెండవస్థలం), (తృతీయాంకం, మూడవ స్థలం), వాడారు. అనువాదంలో నారాయణరావుగారు కూడా మూడుసార్లూ Elope అన్న పదంతోనే అనువదించారు. ఇలాంటి చోట్ల మొదట ప్రయోగించిన రూపాన్నే పరిగణించడమైంది. ***చెయ్యి తడవ్వడం*** - Make some money (పంచమాంకం, ఆరవస్థలం), ***నాలుగు రాళ్ళు తడువుకోవడం*** - Make a little cash (సప్తమాంకం, ఒకటవస్థలం), ఒకే అర్థంలో వాడిన జాతీయాలు. తెలుగులో ఈ జాతీయాల మధ్య రూపసామ్యం లేకపోయినా ఇంగ్లీషు అనువాద రూపాల మధ్య రూపసామ్యం కనిపిస్తోంది. ఒకే జాతీయాన్ని భిన్న అర్థచ్ఛాయల్లో వాడడం పైన చూశాం. వేరు వేరు అర్థాలు వచ్చే విధంగానూ కొన్ని జాతీయాలు నాటకంలో కనిపిస్తాయి. ఉదా: ***దయచెయ్యడం*** - Give some (షష్టాంకం, ఒకటవస్థలం), ***దయచెయ్యడం*** - Come (సప్తమాంకం, ఒకటవస్థలం). ఈ జాతీయం ఎక్కువగా నాటకీయ సంభాషణల్లోనే కనిపిస్తుంది. ఇలా ఒక జాతీయం భినార్థాలను ఇవ్వడం ఇంగ్లీషు భాషలో కనిపించదు. ఈ విభాగంలో అనువాదం చేసిన మొత్తం 118 జాతీయాలలోనూ 26 జాతీయాలు సంస్కృతికి సంబంధించినవి. వీటిని (*) గుర్తుతో సూచించడమైంది. సంస్కృతికి సంబంధించిన పదాల అనువాదం అందులోనూ సంబంధమేలేని సంస్కృతులకు చెందిన భాషల మధ్య అనువాదం కష్టం. మిగిలిన జాతీయాలన్నీ భావంలోనూ, భాషలోనూ తెలుగుదనాన్ని నింపుకొన్నవి. ఉదాహరణకు పుట్టి మునిగిపోవడం (చతుర్థాంకం, ఒకటవస్థలం). పుట్టి అనేది ఒకరకమైన నాటు పడవ. తెప్ప అన్న పదాన్ని కూడా దీనికి పర్యాయంగా వాడతారు. "పేములతో పెద్దగంపవలె అల్లి మీఁద తోలుకప్పి కుట్టఁబడిన యేఱుదాఁటెడు సాధనవిశేషము. వాని పుట్టి మునిఁగెను, వాని పుట్టిముంచెను ఇత్యాది స్థలములయందు వాఁడెక్కిన పుట్టిమునిఁగెను, వాఁడెక్కిన పుట్టిముంచెను అని శబ్దార్థము. వాఁడు మునిఁగెను, వాని ముంచెను అని తాత్పర్యార్థము. అప్పుడు మునుఁగుటకును ముంచుటకును చెడుటయు చెఱచుటయు నర్థము" (శబ్దరత్నాకరము, 2012: 675). "A wicker boat woven of cane and covered

with leather. వాని పుట్టి మునిగినది his raft is sunk, i.e. , he is shipwrecked or ruined" (బ్రౌణ్య తెలుగు-ఇంగ్లీష్ నిఘంటువు 1903). అలాగే ***గావుకేకలు*** (చతుర్థాంకం, మూడవస్థలం). గావు అంటే బలి, చావు (శబ్దరత్నాకరము, 2012: 318; బ్రౌణ్య తెలుగు-ఇంగ్లీష్ నిఘంటువు 2012: 225). గావుకేక అంటే బలి ఇచ్చే సమయంలోనో, చంపే సమయంలోనో అరిచే అరుపు. కానీ గావుకేకలు అనే పదబంధానికి తెలుగులో పెద్దగా అరవడం అన్న అర్థం రూఢి అయిపోయింది. ఈ అర్థాన్ని అనుసరించే నారాయణరావుగారు ఇంగ్లీషులో Yelling (అరవడం, కేకలుపెట్టడం) అని అనువదించారు. ఇలా తెలుగు భాషా సంస్కృతులకు చెందిన జాతీయాలు కాబట్టే నారాయణరావుగారు ఎక్కువగా భావానువాదం చేశారని అనిపిస్తుంది.

**3. 2. 1. c. పదానువాదం (Word to Word Translation):**

ఇందులో తెలుగు జాతీయాలలోని విడివిడి పదాలను ఇంగ్లీషులోకి అనువదించారు. కొన్ని జాతీయాల అనువాదంలో పదాల క్రమం మారినా తెలుగు పదాల అనువాద రూపాలుగానే కనిపిస్తాయి. ఈ పద్ధతి రాధాకృష్ణగారు చెప్పిన మూడవ సూచనకు చెందింది. సాధారణంగా పదానువాదం చేయడం అనువాదకుని అసమర్థతగా భావిస్తారు. అయితే సంస్కృతికి, ప్రాంతీయతకు చెందిన పదాల అనువాదంలో పదానువాదం చేయడం మంచిదే. దీనివల్ల మూలభాషా సంస్కృతిని కొంతవరకు లక్ష్యభాషా పాఠకుడు తెలుసుకొనే అవకాశం ఉంది.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | చావగొట్టడం | Beat to death | (ప్రథమాంకం, ఒకటవస్థలం) |
| 2. | రొమ్ముమీద కుంపటి | Live coals on chest | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 3. | నుయ్యో, గొయ్యో చూసుకుంటాను | Throw myself in a well or pit | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 4. | తల చెడడం | Ruined hair | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 5. | తిరుపతి మంగలాడి క్షవరం | Barber on Tirupati hill | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 6. | ముక్కునులిపి | By twisting nose | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 7. | అందరానిపండు | Fruit beyond reach | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 8. | గడ్డి పెట్టడం | Make eat grass | (చతుర్ధాంకం, ఒకటవస్థలం) |
| 9. | లంకకే రాజా | King of island | (పంచమాంకం, రెండవస్థలం) |
| 10. | తోలుచేయి | Leather hand | (పంచమాంకం, రెండవస్థలం) |
| 11. | ఇల్లు తినేయడం | Plundering house | (పంచమాంకం, మూడవస్థలం) |
| 12. | పీకల మీదికి రావడం | Around the neck | (సప్తమాంకం, ఒకటవస్థలం) |

సాధారణంగా పదానువాదం చేయడం అనువాదకుని అసమర్ధతగా భావిస్తారు. అయితే సంస్కృతికి, ప్రాంతీయతకు చెందిన పదాల అనువాదంలో పదానువాదం చేయడం మంచిదే. దీనివల్ల మూలభాషా సంస్కృతిని కొంతవరకు లక్ష్యభాషా పాఠకుడు తెలుసుకొనే అవకాశం ఉంది. అలాగని మొత్తం పదాలన్నింటినీ పదానువాదం చేయాలని కాదు. కేవలం సంస్కృతిని తెలిపే పదాలను, అనువాదానికి లొంగనివాటిని ఈ పద్ధతిలో అనువదించడం తప్పుకాదని. దీనిని లిప్యంతరీకరణగా భావించలేము. ఎందుకంటే రచయిత వీటికి పాదసూచికలను ఇస్తూ వివరించే ప్రయత్నం కూడా చేస్తారు కాబట్టి. పై జాతీయాలలో ***తల చెడడం*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ***తిరుపతి మంగలాడి క్షవరం*** (ద్వితీయాంకం, మూడవ స్థలం), ***లంకకే రాజా*** (పంచమాంకం, రెండవ స్థలం) అన్న జాతీయాలకు నారాయణరావుగారు పాదసూచికలు ఇచ్చారు. ***తోలుచేయి*** (పంచమాంకం, రెండవ స్థలం), ***గడ్డిపెట్టడం*** (చతుర్ధాంకం, ఒకటవ స్థలం) తప్ప మిగలిన జాతీయాలకు చేసిన అనువాదాలు అర్ధస్ఫురణను కల్గిస్తున్నాయి. బహుశా అందువల్లనే నారాయణరావుగారు మిగిలిన జాతీయాలకు పాదసూచికలు ఇవ్వలేదు.

**3. 2. 1. d. జాతీయాలు - పదబంధ క్రియలు (Idiom – Phrasal Verb):**

జాతీయాల అనువాదంలో ఇది కొత్త పద్ధతిగా చెప్పుకోవాలి. తెలుగులో జాతీయాలను, పదబంధ క్రియలనూ ఒకే వర్గంలో చేర్చి జాతీయాలుగానే చూస్తున్నారు. ఇంగ్లీషులో పదబంధ క్రియలను Phrasal Verbs అని పిలుస్తారు. జాతీయాలతో చేర్చి చెప్పినా వీటికి ఆంగ్లంలో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. నిజానికి కింద జాతీయాలుగా ఇచ్చిన రూపాలు తెలుగు పదబంధ క్రియలు. "Girls for Sale"లో వీటిని నారాయణరావుగారు సమానార్థకాలైన అంగ్ల పదబంధ క్రియలతో అనువాదం చేశారు. అందువల్ల వీటిని రాధాకృష్ణగారు పైన చెప్పిన రెండవ వర్గంలో చేర్చవచ్చు. అయినా కూడా ఆంగ్ల పరిశోధకుల మాదిరి ప్రత్యేక విభాగంగా పరిశీలించడం మంచిది. కన్యాశుల్కం నాటకంలో ఇంకా చాలా పదబంధ క్రియలు ఉన్నా, వాటిని ఇంగ్లీషులో పదబంధ క్రియలుగా అనువదించలేదు. అందువల్ల వాటిని ఈ విభాగంలో చేర్చలేదు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | దేహశుద్ధి | Beat up | (ప్రథమాంకం, ఒకటవస్థలం) |
| 2. | వుడాయించడం | Run away | (ప్రథమాంకం, రెండవస్థలం) |
| 3. | తెగతెంపులు | Get rid of | (ప్రథమాంకం, రెండవస్థలం) |
| 4. | తఢాకా చూడ్డం | Watch out | (ప్రథమాంకం, రెండవస్థలం) |
| 5. | కడతేరిపోవడం | Sell off | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 6. | దేవులాడడం | Crave for | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 7. | వొడ్డుకాయడం | Standup for | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 8. | భీష్మించుకూచ్చోడం | Knee on | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 9. | కర్రుచ్చుకోవడం | Beat up | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 10. | మాట తోసేయడం | Turndown | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 11. | చెయిజేసుకోవడం | Beat up | (చతుర్థాంకం, ఒకటవస్థలం) |

| | | | |
|---|---|---|---|
| 12. | పోగవడం | End up | (చతుర్థాంకం, ఒకటవస్థలం) |
| 13. | అంటగట్టడం | Give away | (చతుర్థాంకం, ఒకటవస్థలం) |
| 14. | కన్నేయడం | Eye on | (చతుర్థాంకం, ఒకటవస్థలం) |
| 15. | తన్నితగలేయడం | Kick out | (చతుర్థాంకం, ఐదవస్థలం) |

పదబంధ క్రియలలో ముఖ్యక్రియతో ఒక Particle ఉంటుంది. ఈ Particle నామవాచకం, విశేషణం, క్రియ, ఏదనా కావచ్చు. పదబంధ క్రియలలో క్రియకు, Particleకు ప్రత్యేక అర్థాలు ఉన్నప్పటికీ రెండూ కలిసి వేరైన లేదా విశేషమైన అర్థాన్ని ఇస్తాయి. పైన తెలుగులో ఉన్న పదబంధ క్రియలన్నీ ఇంచుమించు నామం Particleగా కలవి. తెలుగులోని పదబంధ క్రియలకు ఇంగ్లీషు అనువాద రూపాలు ఎంత వరకూ (అర్థచ్ఛాయల పరంగా) దగ్గరగా ఉన్నాయో చూడాలి. దేహశుద్ధి అనే పదబంధ క్రియ నేరుగా అర్థాన్ని ఇవ్వడం లేదు. దేహం అన్న మాటవల్ల కొంత అర్థస్ఫురణ కలుగుతున్నా ఈ పదబంధ క్రియ ఇస్తున్న అర్థం బాగా కొట్టడం. ఇంగ్లీషు పదబంధం Beat-up అర్థస్ఫురణను వెంటనే కలిగించేదిగా ఉంది. తెలుగులో ఉన్న ***తన్నితగలేయడం*** (చతుర్థాంకం, ఐదవ స్థలం) కూడా అర్థస్ఫురణను వెంటనే కలిగిస్తుంది. ***వుడాయించడం*** (ప్రథమాంకం, రెండవ స్థలం), ***దేవులాడడం*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ***కఱ్ఱుచ్చుకోవడం*** (తృతీయాంకం, నాల్గవ స్థలం), ***చెయిజేసుకోవడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం), ***పోగవడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) వంటి పదబంధ క్రియలను కూడా ఇదే పద్ధతిలో అనువాదం చేశారు. వీటిలో దేహశుద్ధి, కఱ్ఱుచ్చుకోవడం, చెయిజేసుకోవడం అనే పదబంధ క్రియలకు అనువాదంలో ఒకే పదబంధ క్రియ Beat upను వాడారు. Beat up అంటే ఘోరంగా గాయపరచడం. మొదటి రెండూ అర్థచ్ఛాయలలో Beat upకు దగ్గరగా ఉన్నా, మూడవదైన 'చెయిజేసుకోవడం' భిన్నమైన అర్థం కలది. అంటే మూలభాషలోని పదబంధం ఇస్తున్న పూర్తి అర్థాన్ని లక్ష్యభాషా పదబంధం ఇవ్వడం లేదు. దీనిని అవ్యాప్తిదోషంగా చెప్పవచ్చు. ***వెళ్ళిపోయిరావడం*** (చతుర్థాంకం, ఐదవ స్థలం) నాటకంలో లేచిపోవడానికి పర్యాయంగా వాడిన పదబంధ క్రియ. ఇంగ్లీషు అనువాద రూపం Come awayను వేరుకావడం, దూరంకావడం, అన్న అర్థాల్లో వాడతారు. ***లేచిపోవడం*** (తృతీయాంకం,

మూడవ స్థలం), అనే పదబంధ క్రియకు ఇదే అనువాదకుడు Elope అన్న మాటను వాడారు. పై ఇంగ్లీషు పదం తెలుగు పదబంధం అర్థచ్ఛాయకు దగ్గరగా ఉంది. ఇదే పదాన్ని వెళ్ళిపోయిరావాడంకు వాడవచ్చు. మొత్తం మీద వెల్చేరువారు పదానువాదం చేసిన ఒక్క కన్నేయడం (చతుర్థాంకం, ఒకటవ స్థలం) తప్ప మిగిలిన అన్ని పదబంధ క్రియలనూ వాటి అర్థాలను అనుసరించే అనువాదం చేశారు. దీనినిబట్టి రూపసామ్యం ఉన్న పదబంధ క్రియలు దొరకడం ఈ రెండు భాషల మధ్య సాధ్యం కాదని అన్పిస్తుంది.

**3. 2. 1. e. తొలగింపు (Deletion):**

తొలగింపు ఒక అనువాద విధానం అవుతుందా? అన్నది చర్చనీయాంశమే. అయితే అనువాదకుడు ఎటువంటి అంశాలని తన అనువాదంలో తొలగించాడో పరిశీలించడం ద్వారా అటువంటి అంశాల అనువాదంలో ఏర్పడే సమస్యలను గుర్తించి పరిష్కారాలు సూచించటానికి వీలౌతుంది. నారాయణరావుగారు Girls for Saleలో కన్యాశుల్కంలోని ఆరవ అంకంలో మూడు, నాలుగు, ఐదు, ఏడు స్థలాలు, ఏడవ అంకంలో రెండు, మూడు, నాల్గు, ఐదు స్థలాలు అనువదించలేదు. అందువల్ల అందులోని జాతీయాలన్నీ తొలగింపుకు గురైనట్లే. అయితే అనువాదకుడు ఉద్దేశపూర్వకంగా జాతీయాలను మాత్రమే తొలగించలేదు, మొత్తం సన్నివేశమే తొలగించడమైంది. అందువల్ల అనువాదం జరిగిన సన్నివేశాల మధ్యలో ఇతర జాతీయాలతోపాటుగా అనువాదం పొందని జాతీయాలనే ఈ విభాగంలో పరిశీలనకు ఎంచుకున్నాను.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | పాపాన్న పోవడం | ------ | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | అధికస్య అధిక ఫలం | ------ | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 3. | కొసచూడడం | ------ | (తృతీయాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 4. | గుడ్డిగవ్వంత | ------ | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 5. | మనసు పట్టలేకపోవడం | ------ | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 6. | విర్రవీగడం | ------ | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 7. | కుందనపు బొమ్మ | ------ | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 8. | కొంపముంచడం | ------ | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 9. | ముడిపెట్టడం | ------ | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 10. | అగ్గెత్తుకు రావడం | ------ | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 11. | అరవ చాకిరీ | ------ | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 12. | కట్టుగావుండడం | ------ | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 13. | పీకమీద కూర్చోడం | ------ | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 14. | పోయేకాలం | ------ | (చతుర్థాంకం, మూడవ స్థలం) |
| 15. | తాగిపేలడం | ------ | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 16. | మైమరవడం | ------ | (సప్తమాంకం, ఆరవ స్థలం) |

***గుడ్డి గవ్వంత*** (తృతీయాంకం, మూడవస్థలం), ***అరవ చాకిరీ*** (పంచమాంకం, ఐదవ స్థలం) ప్రాంతీయతకు చెందిన జాతీయాలు. వీటికి ఇంగ్లీషులో సమానార్థక జాతీయాలను ఇవ్వడం కష్టం. కానీ భావానువాదం చేయవచ్చు. ***కొంపముంచడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) అన్న జాతీయాన్ని ఇంగ్లీషులో సందర్భానుసారంగా చాలా సార్లు అనువదించారు. బహుశా ఈ సందర్భంలో ప్రస్తుత జాతీయం లేకపోయినా అర్థావగాహనలో మార్పు రాదనేది అనువాదకుని ఉద్దేశ్యం కావచ్చు. ***ముడిపెట్టడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) జాతీయానికి tying knot అని ఆంగ్ల జాతీయంతోనూ Marriage అని భావానువాదమూ చేయవచ్చు. అలాగే ***కొస చూడడం*** (తృతీయాంకం, రెండవ స్థలం) జాతీయానికి turn out, ***అరవ చాకిరీ*** (చతుర్థాంకం, ఐదవ స్థలం)జాతీయానికి slave to, slave away అన్న పదబంధ క్రియలనూ, ***కొంపముంచడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) జాతీయానికి a pretty pass అన్న జాతీయాన్ని,

***అగ్గెత్తుకు రావడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) జాతీయానికి Boiling mad అన్న జాతీయాన్ని, ***పీకమీద కూర్చోడం*** (పంచమాంకం, ఐదవ స్థలం) జాతీయానికి Pain in the neck జాతీయాన్ని, ***తాగిపేలడం*** (సప్తమాంకం, ఒకటవ స్థలం) జాతీయానికి In the grip of grape అన్న జాతీయాన్ని, ***పోయేకాలం*** (చతుర్థాంకం, మూడవ స్థలం) జాతీయానికి Fixing to die అన్న జాతీయాన్ని సమానార్థక రూపాలుగా అనువదించవచ్చు. ఇలా ఈ విభాగంలోని జాతీయాలకు సమానార్థకమైన ఆంగ్ల జాతీయాలను ఇవ్వలేకపోయినా భావానువాదం చేయవచ్చు. అనువాదకుడు వీటిని అనువదించక పోవడానికి గల కారణాలను వివరించలేదు.

**3. 2. 2. కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) లోని సామెతల అనువాద పరిశీలన:**

జాతీయాలలానే సామెతల అనువాదం కూడా చాలా కష్టంతో కూడుకొన్న పని. తెలుగులో జాతీయాలు, సామెతలకు ద్విభాషా నిఘంటువులు లేవు. అందువల్ల సామెతలను అర్థం చేసుకోవడానికి, అనువదించడానికీ అనువాదకునికి రెండు భాషల సంస్కృతి, చరిత్ర, సాహిత్యం వంటి అనేక అంశాలతో పరిచయం ఉండాలి. మానవ స్వభావం వంటి అంశాలకు చెందిన సామెతలు (ఉదా:) అర్థం చేసుకోవడం సులభమే అయినా అనువాదం కష్టం. "సామెతలు జనవ్యవహారములో నలిగిన మాటలని చెప్పవచ్చును. కావున అన్ని భాషలలోనూ సమానార్థకాలైన సామెతలుండుటకు అవకాశమున్నది. మానవుని గుణాలు మౌలికంగా ఏ సమాజంలోనైనా ఒక్కటిగానే ఉండును. కావున సారూప్యం గల సామెతలు ఎక్కువగా ఉండుటకు అవకాశమున్నది"(రామనరసయ్య, టి. వి. 2011:255). ఈ సూత్రం అన్ని సందర్భాలలోనూ వర్తించకపోయినా భిన్నభాషల మధ్య సారూప్యతలుగల సామెతల అన్వేషణలో కొంత ఉపయోగపడుతుంది. సామెతల అనువాదంలో కూడా బూదరాజు రాధాకృష్ణగారు పైన జాతీయాల అనువాదంలో చెప్పిన జాగ్రత్తలే వర్తిస్తాయి. అయితే ఇందులో మరోరకం అనువాదం కూడా చేయవచ్చు. సామెతల అర్థాన్నిచ్చే లక్ష్యభాషా జాతీయంతో అనువాదం చేయడం (चोर चोर मौसेरे भाई -తోడుదొంగలు). వెల్చేరువారి కన్యాశుల్కం అనువాదంలో ఇటువంటి విధానమేదీ కనిపించదు. అలాగే తొలగింపు(Deletion/Omission)

విధానాన్ని కూడా ఎక్కువగా ఉపయోగించలేదు. కేవలం ఒక్క సామెతను మాత్రమే అనువదించకుండా వదిలేశారు, అది: ఉప్పులేకనే ముప్పందం (తృతీయాంకం, రెండవ స్థలం). సామెతల అనువాదంలో నారాయణరావుగారు మూడు పద్ధతులను అనుసరించారు. అవి:

a. తెలుగు సామెత – ఇంగ్లీషు సామెత

b. భావానువాదం

c. పదానువాదం

**3. 2. 2. a. తెలుగు సామెత – ఇంగ్లీషు సామెత: (Telugu Proverb – English Proverb Translation):**

ఇందులో మూలభాష(తెలుగు) సామెతకు అర్థంలో సారూప్యత గల లక్ష్యభాష(ఇంగ్లీషు) సామెత ద్వారా అనువదించారు.

| S. No. | సామెత (కన్యాశుల్కం) | ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | లోకవంతా కోడై కూయడం | God's name as my witness, the whole world is talking | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 2. | రామాయణంలో పిడకలవేట | Like idiot in the street play | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 3. | కీడెంచి మేలెంచమన్నారు | Better safe than sorry | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 4. | రెడ్డొచ్చాడు, మొదలాడన్నాట్ట | Back to square one | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |

చాలా తక్కువ సామెతలనే ఈ పద్ధతిలో అనువదించారు. అనువాదకులు జాతీయాల, సామెతల అనువాదంలో పాటించాల్సిన మొదటి విధానంగా ఈ పద్ధతిని చెప్తారు. కానీ భిన్న సంస్కృతులకు చెందిన భాషల మధ్య ఈ విధానం ద్వారా అనువదించడం చాలా కష్టం.

అందుకు పై సామెతల అనువాదమే నిదర్శనం. అయినా భావ సారూప్యత గల లక్ష్యభాషా సామెతలు దొరికే అవకాశం ఉంది. ఉదాహరణకు ఆడలేని సానికి మద్దెల ఓడు అన్న సామెతకు A bad workman blames his toolsను, అంతా మన మంచికే అన్న సామెతకు April showers bring forth May flowersను, అలాగే తుఫానులో కొట్టుకుపోయేవాడికి గడ్డిపోచ ఆధారం అన్న సామెతకు Any port in stormను సమానార్థకాలుగా చెప్పవచ్చు. కానీ కన్యాశుల్కంలోని సామెతలు ప్రాంతీయతమైనవే కాక, వందేళ్ళనాటి భాషకు చెందినవి. ఇటువంటి సామెతలకు ఇంగ్లీషు భాషలో సమానార్థకాలను వెతకడం పరిశోధనకు చాలినంత పని. అందువల్లనే అనువాదకు ఈ పద్ధతిని ఎక్కువగా అనుసరించినట్లు లేదు.

**3. 2. 2. b. భావానువాదం (Sense for Sense Translation):**

ఈ విధానంలో తెలుగు సామెత ఇచ్చే అర్థాన్ని అనుసరించి ఇంగ్లీషు మాటలలోకి అనువదించారు.

| S. No. | సామెత (కన్యాశుల్కం) | ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | తలప్రాణం తోకకి రావడం | Took all the strength | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | దెబ్బకి దెబ్బ తీయడం | Hit back | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 3. | పట్టిందల్లా బంగారమవడం | Whatever she touches will turn into gold | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 4. | కోరి అడిగితే కొమ్మెక్కుతారు | If you want it badly, they hike up the price | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 5. | చదవేస్తే ఉన్న మతి పోయిందన్నాట్ట | You remind me of the kid who sent to school and came back stupider than before | (చతుర్థాంకం, మూడవ స్థలం) |
| 6. | ఆడింది ఆటా పాడింది పాటా | He makes all rules | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 7. | తలప్రాణం తోకకిరావడం | To work my life to its last breath to squeeze it out | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 8. | తనకు మాలిన ధర్మమూ | Swim to the shore yourself first, you can help others cross later | (షష్టాంకం, ఆరవ స్థలం) |

ఈ విభాగంలో తక్కువ సామెతలనే అనువదించినా సారూప్యతగల సామెతలు ఇంకా లభించే అవకాశం ఉంది. ఉదాహరణకు ***దెబ్బకు దెబ్బ తీయడం*** (ప్రథమాంకం, రెండవ స్థలం) సామెతకు The swings both waysను, ***తనకు మాలిన ధర్మమూ*** (షష్టాంకం, ఆరవ స్థలం)కు To each his ownను సమానార్థక సామెతలుగా చెప్పవచ్చు. ***చదవేస్తే ఉన్న మతి పోయిందన్నాట్ట*** (చతుర్థాంకం, మూడవ స్థలం) సామెతకు ఇంగ్లీషు అనువాదం తెలుగులో ఆ సామెత ఏర్పడడానికి ఆధారమైన కథను అనుసరించి చేశారు. అంతా తెలిసి కూడా మూర్ఖంగా ప్రవర్తించకూడదు అన్నది తెలుగు సామెత అర్థం. ఇంగ్లీషులో ఈ అర్థానికి సరిపోయేలా Don't be a stupid అన్న అభివ్యక్తిని సాధారణంగా వాడతారు. లక్ష్యభాషా సహజత్వానికి దూరమైనా ఇంగ్లీషులో నూతన అభివ్యక్తులను ఆదరించే సంప్రదాయం ఉంది కనుక ఈ అనువాదం పెద్ద సమస్య కాకపోవచ్చు. ఇలాంటి అనువాదమే తెలుగులోకి చేయవలసి వస్తే పాద సూచికలతో మొత్తం సందర్భాన్ని వివరించవలసి ఉంటుంది. ***ఆడింది ఆట, పాడింది పాట*** (చతుర్థాంకం, నాల్గవ స్థలం)కు చేసిన అనువాదం ఇంగ్లీషులో సహజంగా ఉన్న అభివ్యక్తి. ***పట్టిందల్లా బంగారమవడం***(తృతీయాంకం, ఒకటవ స్థలం) సామెతకు చేసిన అనువాదం ఇంగ్లీషు వారికి కొత్తగా అనిపించదు. గ్రీకు పురాణాల్లోని మిడాస్ కథను అనుసరించి మిడాస్ టచ్ పేరుతో వారికి జాతీయముంది. కానీ ఇది తెలుగు 'భస్మాసుర హస్తం' జాతీయానికి సమానార్థకం. నీచార్థంలో కనిపించే అవకాశం ఉన్న ఈ సామెత ఇంగ్లీషు రూపానికి పాద సూచిక అవసరం. 'Golden hand' వంటి జాతీయాలు మంచి అర్థంలోనే వాడుకలో ఉండడం గమనార్హం.

**3. 2. 2. c. పదానువాదం (Word to Word Translation):**

మూలభాష సామెతలలోని విడి విడి పదాలను ఇంచుమించు అదే క్రమంలో లక్ష్యభాషలోకి అనువదించారు.

| S. No. | సామెత (కన్యాశుల్కం) | ఇంగ్లీషు అనువాదం (Girls for Sale) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | అట్నుంచి నరుక్కురమ్మనడం | Ask to begin chopping from the other end | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | నాతో మాట్లాడడవే ఒక ఎడ్యుకేషన్ | Just talking to me is an education | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 3. | పుచ్చకాయల దొంగెవరంటే బుజాలు తడువుకున్నట్టు | Like the man in the story who brushes off his shoulders when someone talks about stolen pumpkins | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 4. | తాంబోలం ఇచ్చేశాను ఇహ తన్నుకు చావండి | Gave the beetle. The contract is sealed. Go kill yourself if you want to | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 5. | చర్మం చెప్పులు కుట్టి ఇవ్వడం | Give skin as leather for shoes | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 6. | కుంచం నిలువుగా కొలవడానికి వీల్లేనపుడు తిరగేశైనా కొలిస్తే నాలుగ్గింజలు నిలుస్తాయి | If you can't measure rice with vessel up right try measuring it with vessel upside down | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 7. | పడు పడు అన్న నా సవితే గానీ పడ్డ నా సవితి లేదంది | Every woman threatens to kill herself but actually no one does | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 8. | పైకి పటారం లోన లొటారం | Shiny on the outside but hollow inside | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 9. | వారికీ వీరికీ జుట్లు ముడేసి బతకడం | Get people to fight and make a living from their quarrels | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 10. | చెట్లకి చావ నలుపు మనిషికి చావ తెలుపు | Trees get stronger when their trunks get darker and men get younger when their hair gets grayer | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 11. | చాప చిరిగినా చదరంతని | A torn rug is still big enough to sit on | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 12. | వెఱ్ఱి కుదిరింది తలకి రోకలి చుట్టమన్నాట్ట | I am perfectly sane now, bring the pestle and I will wind it around my head like a turban | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 13. | ఆడది మెచ్చిందే అందం | It takes a woman to see beauty | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 14. | బుద్ధికి అంతా అసాధ్యవేగాని, డబ్బుకి యక్కడా అసాధ్యం | Brains can't do a thing, but money can do | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 15. | అదే పతకవైతే అమ్ముకు బతకనా | If that is the pendent, I would have sold it for money | (తృతీయాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 16. | తొందరపడి హాజీ సాహేబు తురకల్లో కలిసి పోయినాడన్నట్లు | As they say about the Haji Saheb who become a Turka in haste | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 17. | చదవేస్తే వున్న మతి కూడా పోవడం | The more you read the stupider you get | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 18. | అందరాని పండుకు ఆశించడం | Fruit beyond reach | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 19. | మాటలు నేర్చిన శునకాన్ని వేటకు పంపితే, ఉసుకోమంటే ఉసుకోమందిట | Take a talking dog to hunting- you say sic'em, he says sic'em to you | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 20. | మతిలేని మాటా సుతిలేని పాటా అనీ | Thoughtless mind and mindless thought | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 21. | స్త్రీ బుద్ధి: ప్రళయాంతక: | A woman's advice ruins you | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 22. | నా నీడను చూసి నేనే బెదిరాను | Like a fool who fears his own shadow | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 23. | యెద్దు పుండు కాకికి రుచి | The crow enjoys pecking at the bull's wound | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 24. | గాడిద అందిట- పాటకి నేను, అందానికి మా అప్పా అందిట | Donkey says I am famous for singing and my sister camel for her looks | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 25. | ముదిమికి ముచ్చట్లులావు | The older you are the more fun you want | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 26. | అడిగితేగాని అమ్మయినా పెట్టదు | Even your own mother will not give unless you ask | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 27. | కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది | If you spill your guts, your feet get filthy | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 28. | మబ్బులేని పిడుగు పడడం | Hit by cloudless lightening | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 29. | నీతికి పోలీసోణ్ణీ ఘానానికి సాతానోణ్ణీ అడగమన్నాడు | Go to the policeman for morals and to that satani fellow for knowledge | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 30. | పెయ్యతోటొచ్చిన ఆవు మేలుకాదా | Cow with a calf is better than a cow by itself | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 31. | అడక్కపోతే అమ్మయినా పెడుతుందా? | If you don't ask even your mother won't give you anything | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 32. | వెర్రి కుదిరింది తలకి రోకలి చుట్టమన్నాట్ట | I'm cured. Bring the pestle so I can wrap it around my head | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 33. | పిల్లికి చెలగాటం యలక్కి ప్రాణం పోకటా | What's the game for the cat is death for the mouse | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 34. | తెగించినదానికి సగుడు మోకాలుబంటి | If a woman is bent on it, even an ocean feels only knee deep | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 35. | మంచికి లోకం గుడ్డి,చెడ్డ వెతకడానికి చారెడు కళ్ళు | The world by nature is uninterested in good. But its eyes were wide open to evil | (సప్తమాంకం, ఆరవస్థలం) |

లక్ష్యభాషకు సంబంధించి పదానువాదాన్ని పునఃసృష్టి అనే చెప్పాలి. ఒక భాషలో లేని భావాన్ని లేదా పదాన్ని పదానువాదం ద్వారా  లక్ష్యభాషా వ్యవహర్తలకు అందించవచ్చు. అయితే లక్ష్యభాషలో ఈ నూతన పదాలు, భావాలు ఎంతవరకూ వ్యాప్తి చెందుతాయనేది అనువాద రూపాలు లక్ష్యభాషా నిర్మాణానికీ, సంస్కృతికి ఎంత దగ్గరగా ఉన్నాయనే అంశంపై అధారపడి ఉంటుంది. పద స్థాయిలో కొంత సులభమైనా వాక్యాలను ఈ పద్ధతిలో అనువదించడం కష్టం. వాక్యంలోని పదం అర్థాన్ని ప్రయోగాన్ని అనుసరించి మాత్రమే చెప్పగలం. ఇక్కడ అనువాదకులు కేవలం నిఘంటువుల సహాయంతో వాక్యాలను అనువదించలేరు. మూలభాషలోనూ, లక్ష్యభాషలోనూ పద ప్రయోగ సందర్భాలు, పరిమితులు తెలుసుకున్నపుడే పదానువాదం సాధ్యపడుతుంది. అప్పుడే లక్ష్యభాషకు దగ్గరగా ఉండే పదానువాదం చేయడం సులభం. నారాయణరావుగారి అనువాదంలో ఈ లక్షణం ఉంది, అందుకే భావంలో కాకపోయినా భాషా నిర్మాణంలో అనువాదరూపాలు లక్ష్యభాషా సొంతదనంతో ఉంటాయి. ***అట్నుంచి నరుక్కురమ్మనడం*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం), ***నాతో మాట్లాడడవే ఒక ఎడ్యుకేషన్*** (ప్రథమాంకం, ఒకట వస్థలం), ***పుచ్చకాయల దొంగెవరంటే బుజాలు తడువుకున్నట్టు*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం), ***తాంబోలం ఇచ్చేశాను ఇహ తన్నుకు చావండి*** (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) వంటి సామెతలకు పదానువాదం చేసి పాదచూచికలలో వాటిని వివరించే ప్రయత్నం చేశారు.  ఈ సామెతలు  తెలుగు ప్రాంతపు సంస్కృతిని ప్రతిబింబించేవి. ఇంగ్లీషులో పదానువాదం చేసినపుడు మన సంస్కృతి లక్ష్యభాషా పాఠకులకు కొంత తెలిసే అవకాశం ఉంది. కొన్ని అనువాదాలు తెలుగు సామెతల భావాన్ని సరిగా అందించలేదని చెప్పాలి. ఉదాహరణకు ***పడు పడు అన్న నా సవితే గానీ పడ్డ నా సవితి లేదంది*** (ద్వితీయాంకం, మూడవ స్థలం) సామెతకు చేసిన ఆంగ్లానువాదం (Every woman threatens to kill herself but actually no one does) తెలుగు సామెత అర్థాన్ని పూర్తిగా ఇవ్వకపోగా విపరీతార్థాన్ని ఇస్తున్నట్టు అన్పిస్తోంది. తెలుగు సామెత అర్థం 'ఇంకొకరికి సలహా ఇవ్వడమేగాని, స్వయంగా పాటించరు 'అని. అలాగే తెలుగులోని సవితిని ఇంగ్లీషులో womanగా అనువదించారు. సవితి అంటే రెండో భార్య. దీనికి ఇంగ్లీషు" సమానార్థకం fellow-

wife. అనువాదంలో Woman అనడం వల్ల ఆడవారందరికీ వర్తించేదిగానూ, వారిని కించపరిచేదిగానూ కనిపిస్తోంది. ***పైకి పటారం లోన లొటారం*** - Shiny on the outside but hollow inside (తృతీయాంకం, ఒకటవ స్థలం) కు చేసిన అనువాదం చక్కగా ఉంది, తెలుగు సామెతలోని ప్రాస లక్షణం ఇంగ్లీషు సామెతలో కూడా ఏర్పడింది. మొత్తంమీద అనువాదాలు కూడా సామెతలలానే కనిపిస్తున్నాయి. ఒకవేళ ఇంగ్లీషులో ప్రచారం పొందతే కొత్త సామెతలుగా ఆ భాషలో చేరతాయి. ఇప్పటికీ ఇంగ్లీషు ఇతర భాషల నుండి కొత్త పదాలను, భావాలను తనవిగా స్వీకరిస్తూనే ఉంది. ఇంగ్లీషు నిఘంటువులలో యేటికేడాది పెరిగిపోతున్న అన్యదేశ్య పదాలే ఇందుకు సాక్ష్యం. బహుశా ఈ సంప్రదాయమే అనువాదకుణ్ణి ఈ విధమైన నూతన కల్పనకు పురికొల్పి ఉంటుంది.

మొత్తం మీద సామెతలు జాతీయాల అనువాదంలో వెల్చేరు నారాయణరావుగారు భావానువాదానికే ప్రాధాన్యాన్ని ఇచ్చారు. తెలుగు, ఇంగ్లీషు భాషల మధ్య ఉన్న సాంస్కృతిక వైవిధ్యం, వైరుధ్యాలు, సారూప్యతగల జాతీయాలు, సామెతలకు ద్విభాషా నిఘంటువులు లేకపోవడం ఈ పద్ధతి ఎంచుకోవడానికి కారణాలు. రెండు భాషల మధ్య జాతీయాలు, సామెతలకు సంబంధించి ద్విభాషా నిఘంటువులను ఏర్పరుచుకోవడం ద్వారా ఈ సమస్యను చాలా వరకూ అధిగమించవచ్చు. ఇటువంటి నిఘంటువులు అనువాదకులకు మంచి పనిముట్లు అనడంలో అతిశయోక్తి లేదు. తెలుగులో జాతీయాలు, సామెతలకు సమగ్రమైన, సాధికారికమైన పదకోశాలు, ద్విభాషా నిఘంటువులు ఏర్పడవలసిన అవసరాన్ని వెల్చేరువారి అనువాదం మరొకసారి గుర్తుచేస్తుంది.

# అధ్యాయం – 4

# కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం (कन्याशुल्क) లో

# జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన

## 4. 1. కన్యాశుల్కం నాటకం - హిందీ (कन्याशुल्क) అనువాదం పరిశీలన:

అనువాద నాణ్యతను ప్రభావితం చేసే చాలా అంశాలలో ఒకటి, అనువాదం జరిగే రెండు భాషల మధ్యనున్న సాన్నిహిత్యం. ప్రాదేశికంగా దగ్గరగా ఉన్న రెండు భాషల మధ్య సంస్కృతీ వినిమయం, పదజాల వినిమయం వంటివి సాధారణంగా జరుగుతుంటాయి. ఇటువంటి భాషల మధ్య అనువాదం సులభం. దగ్గరగా లేని భాషల మధ్య అనువాదం కష్టం. ఉదాహరణకు భారతీయ భాషలలో ఔత్తరాహిక, దాక్షిణాత్య భాషలకు జన్య జనక సంబంధం లేకపోయినా, తరాలతరబడి దగ్గరగా ఉన్న కారణంగా ఈ భాషల మధ్య అనువాదం సులభం. हिन्दी तथा तेलुगु प्रदेशों की जनता की चिन्तन-पद्धति, धारणाएँ आदी में समानताएँ स्पष्ट दीखती हैं। [హిందీ, తెలుగు ప్రాంతాలలో నివసించే ప్రజల ఆలోచనా పద్ధతి, భావనలు వంటి అంశాలలో సమానత్వం స్పష్టంగా కనిపిస్తుంది], (दक्षिणामूर्ति, एन. एस. 1966: 297). ఈ కారణంగానే తెలుగు హిందీల మధ్య అనువాదాలు అధికంగా కనిపిస్తాయి. అయితే ఈ అనువాదాలు ఎక్కువగా చేస్తున్నది హిందీ నేర్చుకున్న తెలుగువారే కావడం గమనించవలసిన అంశం. ప్రమాణ భాషలో ఉన్న తెలుగు గ్రంథాలను హిందీ ప్రమాణ భాషలోకి అనువదించడం పెద్ద కష్టం కాదు. ఎందుకంటే తెలుగు, హిందీ ప్రమాణ భాషలలో సంస్కృత తత్సమ, తద్భవ పదాలు అధికం. కానీ కన్యాశుల్కం వంటి రచనను హిందీలోకి అనువదించే ముందు అందులోని భాషను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. కన్యాశుల్కంలోని భాష వందేళ్ళ ముందునాటి మిశ్ర మాండలిక భాష. కన్యాశుల్కం హిందీ అనువాదం చేసిన ఎమ్. బి. వీ. ఎ.

ఆర్. శర్మగారు కన్యాశుల్కం హిందీ అనువాదం గురించి కొంత వివరించారు. "वास्तव में "कन्याशुल्क" जैसे नाटक का अनुवाद करना कठिन है। इस अनुवाद में मैंने मूल नाटक में प्रयुक्त संस्कृत, अंग्रेजी और फारसी शब्दों के तत्सम रुपों का प्रयोग किया है। मूल नाटक में मुहावरों और कहावतों की भरमार है। उनकी जगह मैंने हिन्दी मुहावरों और कहावतों का प्रयोग किया है।" [వాస్తవానికి కన్యాశుల్కం వంటి నాటకాన్ని అనువదించడం కఠినమైన పని. ఈ అనువాదంలో నేను తెలుగు నాటకంలో వాడిన సంస్కృత, ఆంగ్ల, ఫారసీ పదాలను తత్సమ రూపాలుగానే ప్రయోగించాను. తెలుగు నాటకంలో జాతీయాలు, సామెతలు ఎక్కువగా ఉన్నాయి. వాటి స్థానంలో నేను హిందీ జాతీయాలు, సామెతలను వాడాను], (शर्मा, एम. बी. वी. ए. आर. 1988: xxi). శర్మగారు మొత్తంగా అన్ని జాతీయాలకు, సామెతలకు హిందీ జాతీయాలను, సామెతను ఇవ్వలేదు. ఈ అంశాన్ని తరువాతి విభాగంలో చర్చించాను. కన్యాశుల్కం హిందీ అనువాదాన్ని పరిశీలించినపుడు శర్మగారు భావానువాదం చేశారని చెప్పవచ్చు. తెలుగు భావాన్ని అందించేలా హిందీ భాషకు సహజమైన రూపంలోకి నాటకాన్ని అనువదించారు. అందువల్లనే తెలుగులో లేని యత్తదర్థక రూపాలు, కర్మణీ వాక్యాలు హిందీ అనువాదంలో కనిపిస్తాయి. ఉదాహరణకు- "आपके साथ रहना मुश्किल है। जो आदमी एक बात पर टिका नहीं रहता उस पर विश्वास कैसे करू?" (शर्मा, एम. बी. वी. ए आर. 1988: 10), [మీతో కాలక్షేపం చెయ్యడం కష్టం. ఒక నిర్ణయం మీద నిలవని మనిషిని యేవన్నమను? ద్వితీయాంకం, రెండవస్థలం]. నాటకం మొదట్లో 'కొన్ని ప్రాంతీయ ప్రయోగాలు' పేరుతో అగ్రహారం, కరణం, గ్రామ మునుసుబు, దాసరి, నియోగి పదాలను వివరించారు. ఇలాగే రూపానువాదం చేసిన కొన్ని జాతీయాలకు పాదసూచికలు ఇచ్చి ఉంటే బాగుండేది. శర్మగారు కన్యాశుల్కం రెండవ కూర్పునే హిందీలోకి అనువదించారు. 1988లో ముద్రితమైన ఈ గ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీవారు ప్రచురించారు.

## 4. 2. కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం (कन्याशुल्क) లోని జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన:

హిందీలో కూడా జాతీయాలు, సామెతలను వాడుక భాషా ప్రాధాన్యంగల రచనల్లో ఎక్కువగా వాడతారు. ఇంగ్లీషు, తెలుగుల మధ్య ఏర్పడినట్టు ఆలంకారికత, సంస్కృతి వంటి అంశాలు హిందీ, తెలుగు జాతీయాలు, సామెతల అనువాదంలో సమస్యలు కావు. వీటికి గల కారణాలను తరువాతి విభాగంలో చర్చించాను. హిందీ, తెలుగు అనువాదాలలో ముఖ్యమైన సమస్యలుగా కనిపించేవి ఒకటి False Friends (వీటిని గురించి కూడా తరువాతి విభాగంలో చర్చించాను), రెండు స్థానిక ఆచారాలు, విశేషాలతో కూడిన అంశాలు. ఉదాహరణకు ఉర్లాం బసవ రాజుగారి సంభావన. ఆంధ్ర ప్రాంతంలో ఒక జమీందారు ఆధారంగా ఏర్పడింది. ఇటువంటి స్థానిక ప్రత్యేకతలు గల జాతీయాలు, సామెతలకు సమానార్థక జాతీయాలు హిందీలో దొరకవు. వీటిని భావానువాదం చేసి గానీ, పదానువాదం చేసి పాద సూచికల్లో వివరించడంగానీ చేయగలం. అలాగే పోర్చుగీసు వారినుండి వచ్చిన డబ్బు పదం తెలుగులో ప్రాచుర్యం పొందింది, హిందీలో వాడుకలో లేదు. కానీ వారి నుండే వచ్చిన పైసా పదం రెండు భాషల్లోనూ వాడుకలో ఉంది. కానీ అర్థవిస్తృతిలో మార్పు ఉంది. తెలుగులో పైసాను ఒక నాణెంగా పరిగణిస్తున్నాం. పైసాను హిందీలో (నిత్యబహువచనం) తెలుగు డబ్బుకు పర్యాయంగా వాడతారు. (హిందీ ప్రాబల్యం ఉన్న తెలంగాణ ప్రాంతంలో కూడా డబ్బును పైసలు అనడం పరిపాటి.) ఇటువంటి ప్రయోగ సందర్భాలను అర్థం చేసుకున్నప్పుడే అనువాదం సులభం. ముందుగా జాతీయాల అనువాద విధానాన్ని పరిశీలిద్దాం.

### 4. 2. 1. కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం(कन्याशुल्क)లోని జాతీయాల అనువాద పరిశీలన:

జాతీయాలను హిందీలో 'ముహావర్' అంటారు. భాషా నిర్మాణంలో జాతీయాలు అస్వతంత్ర పదబంధాలు. వాక్యంలో ప్రయోగించడం ద్వారానే వాటిని ఉపయోగించాలి. జాతీయాలు ఒక భాషకు మాత్రమే ప్రత్యేకమైనవి. అయినా కూడా మానవ సమాజాల మధ్య ఉండే సామాన్య లక్షణాల వంటి చాలా కారణాల వల్ల భిన్న భాషల మధ్య సారూప్యతలున్న జాతీయాలు ఉంటాయి. కన్యాశుల్కం ఇంగ్లీషు, హిందీ అనువాదాలలో లభించే సారూప్యతలు గల జాతీయాల ద్వారా ఈ విషయాన్ని ఋజువు చేయవచ్చు.(ఇంగ్లీషు-తెలుగుల మధ్య కన్నా హిందీ-తెలుగుల మధ్య ఇటువంటి జాతీయాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయన్నది గమనించవలసిన అంశం.) దేశము, జాతి ఏవైనా వాటి సంప్రదాయం, ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు వంటివి తెలుసుకోవడానికి అత్యుత్తమ సాధనం జాతీయాలు, సామెతలు. అటువంటపుడు భావసారూప్యతతోపాటు రూపసామ్యం కూడా ఉన్న తెలుగు, హిందీ జాతీయాలను పరిశీలించడం ద్వారా ఈ రెండు భాషల ప్రజల సంస్కృతి, జీవన విధానంలోగల సామ్య, వైరుధ్యాలను అంచనావేయగలం. హిందీ జాతీయం తెలుగు జాతీయం అర్థాన్ని ఏ మేరకు అందిస్తుందనేది కూడా పరిశీలించవలసిన అంశం. ఎమ్. బి. వి. ఎ. ఆర్. శర్మగారు హిందీ అనువాదంలో జాతీయాలను 4 పద్ధతులలో అనువదించారు. అవి:

a. తెలుగు జాతీయాలు - హిందీ జాతీయాలు

b. భావానువాదం

c. పదానువాదం

d. తొలగింపు

### 4. 2. 1. a. తెలుగు జాతీయాలు – హిందీ జాతీయాలు (Telugu Idiom to Hindi Idiom Translation):

తెలుగు జాతీయం ఇచ్చే అర్థానికి సరిపోయేలా, హిందీలో సహజంగా ఉన్న జాతీయాలను శర్మగారు అనువాదంలో చేర్చారు.

| S. No. | జాతీయం | హిందీ అనువాదం | అంకం, స్థలం |
|---|---|---|---|



==================================================================
Language in India www.languageinindia.com ISSN 1930-2940 19:6 June 2019
AVVK CHAITANYA
A Study of Idioms and Proverbs Translation in *Kanyasulakm* Drama
(From English and Hindi Translations) – M.Phil. Dissertation in Telugu

| | (కన్యాశుల్కం) | (कन्याशुल्क) | |
|---|---|---|---|
| 1. | పప్పువుడకదు* | दाल नहीं गलेगी | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | దేహశుద్ధి* | हड्डी पसली चूर चूर करना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 3. | బిచాణా యెత్తి వేయడం* | बोरा बिस्तरा बांधना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 4. | తప్పుల తడక | गलत सलत | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 5. | డంగయిపోవడం* | दंग रह जाना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 6. | తఢాకా తీయడం | खबर लेना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 7. | చావగొట్టడం | चमडी उधेड देना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 8. | చమ్డాలెక్కగొట్టడం | खाल उखाड देना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 9. | అణాపైసల్తో సహా | कौडी कौडी चुका देना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 10. | నిల్చున్నపాట్న* | खडे खडे | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 11. | ఏకేయడం | धज्जिया उडाना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 12. | వుంచుకోవడం* | रखेली बनना | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 13. | అరవచాకిరీ | तलवे सहलाना | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 14. | డబ్బు కక్కుర్తి | पैसे की भूक | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 15. | కర్ణ పిశాచి* | कर्ण पिशाच | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 16. | చాడీకోర్ కబుర్లు | चुगली खाना | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 17. | ముందూ వెనకా చూడ్డం | मीन मेश लगाना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 18. | చెవికోసుకోవడం | कान खडे करना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 19. | టోపీ వ్యవహారం | गोरख धंधा | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 20. | మంచం మీంచి దించెయ్యడం | मौत के मुह में पहुंचना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 21. | చిర్రూకొర్రూ మనడం | नाक भौ सिकोडा करना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 22. | రొమ్ముమీద కుంపటి | छाती पर अंगीटी की तरह | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 23. | కత్తీ కఠారు నూరడం | तलवार स्वा पर चढाना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 24. | చమ్డాలెక్కగొట్టడం | खाल उतारना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 25. | తల చెడడం | सिंगूर पुछ जाना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 26. | ఊసుపోకపోవడం | मन न लगना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 27. | తలవెంట్రుక వాసిలో | बाल बाल बचना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 28. | ధణుతెగిరిపోవడం | सिर खाना | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 29. | పోకెట్లో వేయడం | जॆब में डालना | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 30. | కొంపముంచడం | घर उजाडना | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 31. | కత్తు కలపడం | मुट्ठी में करना | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 32. | ధుమ ధుమ లాడడం | मुह फुलाये बैठना | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 33. | దేవులాడడం | चीकतॆ चिल्लातॆ | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 34. | రామాయణంలో పిడకలవేట | दाल भात में मूसरचंद | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 35. | ముక్కునులిపి | नाक में दम करना | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 36. | విశ్వప్రయత్నం | आसमान जमीन एक करना | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 37. | ఆటకట్టడం | दाल नहीं गलना | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 38. | టోపీ వేయడం | झांसा देना | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 39. | జుట్లు ముడేసి బతకడం | एक दूसरे को लडाकर अपनी उंगली सीधा करना | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 40. | కొంపముంచడం | बना बनाया खेल बिगाड देना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 41. | కొంపముంచడం | गुड का गोबर करना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 42. | బుజాలు పొంగడం | फूल कर कुप्पा बनाना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 43. | నంగనాచి | अबोध बनाना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 44. | చంకలు గుద్దుకుని | अछल कर | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 45. | ప్రాణం తినడం | नाक में दम करना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 46. | అంటగాగి వుండడం | खाक छानता फिरना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 47. | కట్టుదప్పడం | सयानी हो बैठना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 48. | పాపపునొమ్ము• | पापी पैसे | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 49. | చేపట్టడం• | पाणी ग्रहण | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 50. | గుడ్డిగవ్వంత | कौडी भर का | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 51. | తెల్లబోయి చూడడం | एकटक देखना | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 52. | మిన్నుముట్టడం | त्रिलोक में फैलना | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 53. | సత్య హరిశ్చంద్రుడు• | सत्य हरिश्चंद्र | (తృతీయాంకం, మూడవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 54. | బుద్ధి దాట్లేయడం | बुध्दि चरने लगाना | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 55. | పాచిక పారడం | निशाना लगाना | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 56. | బ్రహ్మరథం పట్టడం | जोरदार जुलोश निकालना | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 57. | మాటవరసకి | यों ही कहना | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 58. | చెయిజేసుకోవడం* | हाथ उठाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 59. | మాటచెల్లించడం | मन रख लेना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 60. | పైలా పచ్చీసు | जवानी की चकाचौंध | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 61. | ప్రాణాలు కొరకడం* | जान खाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 62. | కట్టిపెట్టడం | सिर पर मढ देना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 63. | కొంప ముంచడం | सत्यानाश करना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 64. | ఒక యింటివారు కావడం* | घर गृहस्ती बसाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 65. | కన్నుల పండుగ | आंखे सीतल हो जाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 66. | కొంపతీయడం* | घर उजाड दॆना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 67. | గడ్డిపెట్టడం | घास फूस खिला देना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 68. | కరరావుడు చుట్టడం | फूक डालना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 69. | ఆటకట్టడం | एक न चलना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 70. | పుట్టి మునిగిపోవడం | प्रलय मच जाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 71. | కన్నెయడం | लट्टू हो जाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 72. | ఘంటాపథంగా చెప్పడం | साफ साफ कहना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 73. | వొళ్ళెరగకపోవడం | अपने को भूल जाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 74. | డబడబలాడించేయడం | ठाठ बाट दिखाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 75. | నెత్తిమీద వేసుకోవడం* | सिर पर ले लेना | (చతుర్థాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 76. | కడుపులో పెట్టుకోవడం | आंखे की पुतली बनाकर रखना | (చతుర్థాంకం, మూడవ స్థలం) |
| 77. | గావుకేకలు | गला फाड कर चिल्लाना | (చతుర్థాంకం, మూడవ స్థలం) |
| 78. | కూనిరాగం | तान छेडना | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 79. | గోతాలుకోయడం | बातें बनाना | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 80. | నెత్తిన కొట్టడం* | सिर मढ देना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 81. | ఒక ఆకు ఎక్కువ చదువుకున్నట్టు | दादा निकलना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 82. | మనసు కరగడం | मन टूट टूट हो जाना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 83. | తన్నితగలేయడం* | धक्के देकर हठाना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 84. | తన్నితగలేయడం | लात मार कर भगा देना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 85. | బతుకు బుగ్గి చేయడం | जीवन को मिट्टी में मिला देना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 86. | వెళ్ళిపోయిరావడం* | चली चले | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 87. | వాకిట వుండడం | ऋतुमति होना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 88. | ఆడుతూ పాడుతూ | हंसते खेलते | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 89. | నెత్తీ నోరూ కొట్టుకోవడం | सिर पीट पीट कर रोना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 90. | నోట్లో గడ్డిపెట్టడం | धज्जियां उडा देना | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 91. | వల్లకాట్లో రామనాథాయ | मसान घाट का चण्डाल | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 92. | కళ్ళుగప్పడం | आंखो में धूल झोंकना | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 93. | కొంపతీయడం | सत्यानाश करने पर तुलना | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 94. | ఇల్లుతినేయడం* | घर खा जाना | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 95. | శని విరగడైపోవడం | बला टली | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 96. | మనసు చివుక్కుమనడం | मन उचट जाना | (పంచమాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 97. | వుక్కిరిబిక్కిరి | दम घुटना | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 98. | నంగనాచి | भोले भाले बनना | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 99. | లేవదీసుకుపోవడం* | भाग ले जाना | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 100. | పెద్దమనిషవడం | सयानी होना | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 101. | కడతేర్చడం | यमराज के घर भेजना | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 102. | ఇల్లు తినేయడం | घर तबाह करना | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 103. | వోయేకాలం | भूत सवार होना | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 104. | కొంపతీయడం | सत्यानाश कर देना | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 105. | ఇల్లుగుల్లుచేయడం | घर का सत्यानाश करना | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 106. | సుక్కేసేవాళ్ళు* | पियक्कडे | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 107. | పరమపదించడం* | परम पद की प्राप्ती होना | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 108. | కొంపమునగడం | आग लगना | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 109. | పీకమీద కూర్చోడం | सिर पर सवार होना | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 110. | తాళం పట్టడం | खबर लूंगा | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 111. | కాని తిరుగులు | कराह रहना | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 112. | గుండె నీరైపోవడం | कलेजा मुंह को आना | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 113. | చెవినిపెట్టడం | बात पर गौर करना | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 114. | హృదయం కరగడం | कलेजा फट जाना | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 115. | పాలను ముంచినామీరే, నీటను ముంచినా మీరే | चाहे उबारें या डुबो दें | (షష్టాంకం, నాల్గవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 116. | కొంపముంచడం | बेडा गर्क करना | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 117. | కొంపములగడం | घर उजड जाना | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 118. | చేతికి యెమిక లేకపోవడం | रूपये बहाना | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 119. | మనసు చివుక్కుమనడం | मन कचोट कर रह जाना | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 120. | విజయం చెయ్యడం | चलते फिरते नजर आना | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 121. | కంట్లో బుగ్గిపోయడం• | आंखों में धूल झोंकना | (షష్టాంకం, ఆరవ స్థలం) |
| 122. | నాలుగు రాళ్ళు తడువుకోవడం | चार रूपये ऐंठना | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 123. | పతకం తిరిగిపోవడం | क्या से क्या हो जयगा | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 124. | దేహశుద్ధి | हड्डी पसली चूर कर देना | (సప్తమాంకం, రెండవ స్థలం) |
| 125. | పరంపదం వేంచేయడం | घडा भर जाना | (సప్తమాంకం, రెండవ స్థలం) |
| 126. | అడ్డంగా తిరగడం | सत्यानाश होना | (సప్తమాంకం, రెండవ స్థలం) |
| 127. | చేతులు, కాళ్ళు ఆడకపోవడం• | हाथ पाँव नहीं हिलना | (సప్తమాంకం, మూడవ స్థలం) |
| 128. | ప్రాణం యెగిరిపోవడం | होस हवास काहूर हो जाते हैं | (సప్తమాంకం, మూడవ స్థలం) |
| 129. | చెయి తడిచేయడం | मुट्ठी गरम करनी होगी | (సప్తమాంకం, మూడవ స్థలం) |
| 130. | గడ్డితినడం | बुद्धि घास चरने जान | (సప్తమాంకం, ఐదవ స్థలం) |
| 131. | తిరగేసి కొట్టడం• | उलटे चलना | (సప్తమాంకం, ఐదవ స్థలం) |
| 132. | తేలగొట్టడం | चौपट करना | (సప్తమాంకం, ఐదవ స్థలం) |
| 133. | వుంచుకోవడం• | रख लेना | (సప్తమాంకం, ఆరవ స్థలం) |
| 134. | కాలుజారడం | भूले भटके | (సప్తమాంకం, ఆరవ స్థలం) |

ఎక్కువ సంఖ్యలో జాతీయాలను ఈ విధానంలో అనువదించారు. ఇంగ్లీషు అనువాదంతో పోలిస్తే హిందీ అనువాదంలో ఎక్కువ సంఖ్యలో సారూప్యత గల జాతీయాలు ఉన్నాయి. దీనిని బట్టి సంస్కృతీ వినిమయం ఎక్కువగా ఉండి, ప్రాదేశికంగా దగ్గరగా ఉన్న భాషల మధ్య, జన్య జనక సంబధం లేకపోయినా సారూప్యతలు గల జాతీయాలు ఎక్కువగా ఉంటాయి అని తెలుస్తుంది. (*) గుర్తుతో ఉన్నవి హిందీ జాతీయాలతో భావసామ్యంతో పాటుగా రూపసామ్యం కూడా ఉన్న జాతీయాలు. రూపసామ్యం కూడా ఉన్న జాతీయాలు చాలా వరకూ సంస్కృతికి చెందినవి. ఈ కారణం వల్లనే రూప సామ్యతకు అవకాశం ఏర్పడింది. ***చావగొట్టడం*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం) అన్న జాతీయానికి హిందీ అనువాదం 'చమడీ ఉధేడ్ దేనా' అంటే చర్మం ఒలిచేయడం. ఈ హిందీ జాతీయం నుండే తెలుగులో ***చమ్డాలెక్కగొట్టడం*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం) అన్న జాతీయం ఏర్పడింది. అనువాదకుడు తెలుగు జాతీయానికి హిందీలో ఖాల్ ఉఖాడ్ దేనా (చర్మం పీకి వేయడం) అన్న జాతీయాన్ని ఇచ్చారు. తెలుగులో ఇదే రూపంలో తాట తీయడం(ఒలవడం) అన్న జాతీయం ఉంది. ఈ జాతీయాలన్నింటికీ 'బాగా కొట్టడం' అనే అర్థం. అలాగే ***చెయి తడిచేయడం*** (సప్తమాంకం, మూడవ స్థలం) అన్న జాతీయానికి లంచం తీసుకోవడం అని అర్థం. తెలుగులో ఇదే అర్థంలో 'బరువుంచడం', 'బల్లకింద చేయి', 'పై సంపాదన'లాంటి జాతీయాలున్నాయి. హిందీలో పిడికిలి వేడి చేయడం అన్న రూపంలో ఈ జాతీయాన్ని వాడతారు. పై జాతీయాలను చూసినపుడు ఒక భాషలో ఒకే అర్థం ఇచ్చే వేరు వేరు జాతీయాలు ఉండే అవకాశం ఉందని తెలుస్తుంది. ***కత్తు కలపడం*** (ద్వితీయాకం, మూడవ స్థలం) జాతీయానికి చేసిన హిందీ జాతీయం అర్థం గుప్పిట్లో పెట్టుకోవడం. కత్తు కలపడం అంటే పాత గొడవలు మరిచి తిరిగి స్నేహం చేయడం. తెలుగు జాతీయం భావంతో హిందీ జాతీయం భావం పొసగడం లేదు. ***చేపట్టడం*** (తృతీయాంకం, ఒకటవ స్థలం) జాతీయానికిచ్చిన హిందీ రూపం పాణి గ్రహణ్. నిజానికి ఈ రెండు జాతీయాలు సంస్కృత పాణి గ్రహణం నుండే ఏర్పడ్డాయి. సంస్కృతం నుండి హిందీలోకి తత్సమంగా చేరితే, తెలుగులో పదానువాదం పొందిందని చెప్పవచ్చు. ***విశ్వప్రయత్నం*** (తృతీయాంకం, ఒకటవ స్థలం) జాతీయానికి హిందీలో భూమ్యాకాశాలను ఒక్కటి చేయడం అన్న జాతీయాన్ని ఇచ్చారు. ఈ రెండు జాతీయాలు కూడా

సంస్కృతం నుండి ఏర్పడినవే. సాధారణంగా జాతీయాలు పదబంధాలు. వాక్యాలుగా ఉండే జాతీయాలు కూడా ఉన్నా (ఉదా: మంచం మీద నుండి దించెయ్యడానికి సిద్ధంగా ఉండడం) తెలుగులో తక్కువ. వారికీ, ***వీరికీ జుట్లు ముడేసి బతకడం*** (తృతీయాంకం, ఒకటవ స్థలం) వాక్య రూపంలోని జాతీయం. దీని హిందీ అనువాదం ఒకరితో ఒకరికి గొడవలు పెట్టి తన పేలు సరిచేసుకోవడం అన్న రూపంలో ఉంది. ఇది తెలుగు జాతీయంతో కొంత రూప సామ్యాన్ని కూడా కలిగి ఉంది. ***మాట చెల్లించడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) జాతీయానికి ఇచ్చిన హిందీ జాతీయం (మన్ రఖ్ లేనా) తెలుగు జాతీయం అర్థం ఇవ్వకపోయినా సందర్భానికి సరిపోయింది. ***కడుపులో పెట్టుకోవడం*** (చతుర్థాంకం, మూడవ స్థలం) హిందీ అనువాదం కంటికి రెప్పలా కాపాడడం అన్న తెలుగు జాతీయానికి దగ్గరగా ఉంది. ***కొంప ముంచడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం, చతుర్థాంకం, మూడవ స్థలం, పంచమాంకం, ఒకటవ స్థలం, పంచమాంకం, మూడవ స్థలం, షష్టాంకం, ఆరవ స్థలం) జాతీయాన్ని గురజాడ చాలాసార్లు ప్రయోగించారు. శర్మగారు హిందీ అనువాదంలో సందర్భాన్ని బట్టి పునరుక్తి కాకుండా వేరు వేరు జాతీయాలతో అనువదించారు. మిగిలిన జాతీయాలన్నింటికీ అర్థాలను అనుసరించి వాటి అర్థచ్ఛాయలకు దగ్గరగా ఉండే జాతీయాలను హిందీలో వాడారు.

### 4. 2. 1. b. భావానువాదం (Sense for Sense Translation):

ఈ విధానంలో తెలుగు సామెత ఇచ్చే అర్థాన్ని అనుసరించి ఇంగ్లీషు మాటలలోకి అనువదించారు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | హిందీ అనువాదం (कन्याशुल्क) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | వుడాయించడం | चला जाना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | వళ్ళు మండడం | गुस्सा आना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 3. | యాకరువు పెట్టడం | जल्दी जल्दी बोलना | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 4. | చెవిటిమాలోకం | बहरा | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 5. | చెవిని పెట్టడం | सुनना | (ప్రథమాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 6. | లేవదీసుకు వెళ్ళడం | भाग लेजाना | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 7. | తెగతెంపులు | सारा संबंध तौड लेना | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 8. | విజయం చెయ్యడం | जाइयॆ | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 9. | గాడిద కొడుకు | लुच्चा | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 10. | వుడాయించడం | भाग जाना | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 11. | నీ సిగదరగా | बाल नौच डालना | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 12. | కళ్ళు కాయలు కాయడం | आंखॆ पथरा हॊना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 13. | కడతేరిపోవడం | खतम हॊ जाना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 14. | ముక్క అబ్బడం | थॊडा पढ लिख पाना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 15. | కడుపులో పెట్టుకోవడం | समझा बुझाना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 16. | అవకతవక | निरा मूर्ख | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 17. | తోవపెట్టడం | निकाल दॆना | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 18. | రాచకార్యం | मुश्किल समस्या | (ద్వితీయాంకం, రెండవ స్థలం) |
| 19. | గుండె రెండు చెక్కలవడం | हृदय धडकनॆ लगा | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 20. | ఉద్యోగ ధర్మం | व्यवसाय | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 21. | సత్యకాలపుది | फूहड | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 22. | మోటసరసం | नखरॆ | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 23. | పీకల మీదికి తేవడం | जीना दुखार बनाना | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 24. | వొడ్డుకాయడం | काम आना | (తృతీయాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 25. | పౌగటివేషం | बहुरूपीपन | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 26. | యటామొటీగా వుండడం | पैसे की तंगे रहना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 27. | పైనుండడం | दूर जाना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 28. | ఉద్వాసన చెప్పడం | भाग देना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 29. | మాట అడుగుదాటకపోవడం | सलाह मानना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 30. | పప్పులేని పులగం | रामप्पंतुलु की हाजिरी को अनिवार्य समझिए | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 31. | చక్రం అడ్డేయడం | मदद करना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 32. | మించిపోవడం | तय होना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 33. | నాలుక్కాలాలు చల్లగా వుండడం | सलामत रहना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 34. | గ్రంథం నడిపించడం | नाटक चलाना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 35. | పతకం తిరగాలి | काम को पूरा करना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 36. | భీష్మించుకూర్చోడం | हठ करके बैठना | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 37. | చెడగొట్టడం | जबरदस्ती बिगाडना | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 38. | సత్యకాలం | भोलापन | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 39. | పునిస్త్రీలు | सुहागन | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 40. | కుమ్మక్కు వుండడం | मदद करना | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 41. | నెత్తికెక్కకపోవడం | समझ में नहीं आता | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 42. | కర్రుచ్చుకోవడం | लाठी लेकर मारना | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 43. | ఏకాకి | बिना शादी के | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 44. | మనసు పట్టలేకపోవడం | मन को काबू में न रख पाना | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 45. | విశ్వప్రయత్నం | यत्न | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 46. | విర్రవీగడం | अभिमान | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 47. | తన్ని తగలేయడం | मार भगाना | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 48. | బూజెక్కించడం | दूर फेंकना | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 49. | ఫెళఫెళ లాడించడం | धाक से थर्रा देना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 50. | పైలా పచ్చీసు | जवानी की चकाचौंध | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 51. | చక్రం అడ్డేయడం | संभाल लेना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 52. | మించిపోవడం | बिगड जाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 53. | వోగవడం | पहुंच जाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 54. | అగ్గెత్తుకురావడం | क्रोध आना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 55. | గుటుక్కుమనడం | मर जाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 56. | రంకుమొగుడు | विट | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 57. | అంటగట్టడం | बेच डालना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 58. | కాళ్ళు పీక్కురావడం | पैर बेहद दुख:ना | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 59. | టోపీ అల్లడం | धोखा देना | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 60. | పుట్టిములగడం | बिगाडना | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 61. | కంటనీరు పెట్టడం | आंसू बहाना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 62. | అరవ చాకిరీ | बेगारी | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 63. | కాలతన్నడం | ठुकरा देना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 64. | లొంగిపోవడం | गुलाम बन जाना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 65. | వెనకేసుకు మాట్లాడ్డం | पक्ष में बोलना | (పంచమాంకం, ఒకటవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 66. | చెవినిపెట్టడం | बात सुना नहीं | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 67. | విరగడైపోవడం | दूर हो जाना | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 68. | నక్కవినయాలు | नम्र व्यवहार | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 69. | గుండుగొమ్మల అనుమానం | रही शंका | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 70. | మేలుకొలుపు | प्रभाती गाकर | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 71. | పనిపట్టడం | मैं भी देखता हूं | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 72. | పాలుపోకపోవడం | बुद्धी काम नहीं कर रहीं है | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 73. | చెయ్యి తడవ్వడం | कुछ मिलना | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 74. | కళ్ళకు కట్టినట్టు కనపడ్డం | साफ साफ जान लेना | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 75. | ఆకాశరామన్న | गुमनाम | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 76. | బుద్ధితక్కువచేత | वज्र मूर्ख बन कर | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 77. | దిగదుడుపుకూడు | ऐसा खाना | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 78. | వుసిగొలపడం | छोड देना | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 79. | సొమ్ముతగలెట్టడం | पैसा बरबाद करना | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 80. | దయచెయ్యడం | देना | (షష్టాంకం, ఒకటవ స్థలం) |
| 81. | ఆరితేరడం | अनुभव रखनेवाले | (షష్టాంకం, రెండవ స్థలం) |
| 82. | ముక్క తగిలించడం | दावा दायर करना | (షష్టాంకం, రెండవ స్థలం) |
| 83. | మించిపోవడం | वक्त निकल जायगा | (షష్టాంకం, రెండవ స్థలం) |
| 84. | కొంప ములగడం | अब बचा ही क्या है | (షష్టాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 85. | వుడాయించడం | हडप जाना | (షష్టాంకం, మూడవ స్థలం) |
| 86. | చిత్తగించడం | देख लेना | (షష్టాంకం, మూడవ స్థలం) |
| 87. | సమాధానం లేదు | विश्वास उठ जाना | (షష్టాంకం, మూడవ స్థలం) |
| 88. | బుద్ధితక్కువ పని | मूर्खता का काम | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 89. | చెయ్యి తడిచేయడం | कुछ देना | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 90. | తాడుతెగడం | खबर लेना | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 91. | చెవొగ్గడం | बात मानना | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 92. | కర్కోటకుడు | दुष्ट | (షష్టాంకం, నాల్గవ స్థలం) |
| 93. | లేచిరావడం | भाग आना | (షష్టాంకం, ఐదవ స్థలం) |
| 94. | మెడకి చుట్టుకోవడం | लगना | (షష్టాంకం, ఐదవ స్థలం) |
| 95. | విశ్వప్రయత్నం | मेहनत करना | (షష్టాంకం, ఆరవస్థలం) |
| 96. | కాలుజారడం | भूल हो जाना | (షష్టాంకం, ఆరవస్థలం) |
| 97. | మనసు చివుక్కుమనడం | मन को खेद होना | (షష్టాంకం, ఆరవస్థలం) |
| 98. | గ్రంథం నడపడం | मुकद्दमा चलाना | (షష్టాంకం, ఏడవ స్థలం |
| 99. | చిత్తగించడం | देखा | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 100. | దయచెయ్యడం | चलिये | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 101. | తాగి పేలడం | बकना | (సప్తమాంకం, ఒకటవ స్థలం) |
| 102. | దయచేయడం | आना | (సప్తమాంకం, రెండవ స్థలం) |
| 103. | వల్లకాట్లో రామనాథాయ వ్యవహారం | गुमनाम | (సప్తమాంకం, రెండవ స్థలం) |
| 104. | నెత్తికొట్టడం | कसम खाना | (సప్తమాంకం, మూడవ స్థలం) |
| 105. | మీదపడి యేడవడం | हिमायत करना | (సప్తమాంకం, నాల్గవ స్థలం) |
| 106. | ఉత్తరగతి | परलोक | (సప్తమాంకం, ఐదవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 107. | చివినిబెట్టడం | मानना | (సప్తమాంకం, ఐదవ స్థలం) |
| 108. | గొలికి ఇవ్వడం | लिख देना | (సప్తమాంకం, ఐదవ స్థలం) |
| 109. | యెత్తిపెట్టడం | हमेशा के लिए ताला पडना | (సప్తమాంకం, ఐదవ స్థలం) |
| 110. | వొడ్డెక్కడం | पार उतरना | (సప్తమాంకం, ఐదవ స్థలం) |
| 111. | కట్టుదిట్టమైనవాడు | सुशिक्षित आदमी | (సప్తమాంకం, ఆరవ స్థలం) |
| 112. | శెలవివ్వడం | फरमाना | (సప్తమాంకం, ఆరవ స్థలం) |
| 113. | తునితగవు | मार्ग बताना | (సప్తమాంకం, ఆరవ స్థలం) |
| 114. | ఆషాడభూతి | फरेबी | (సప్తమాంకం, ఆరవ స్థలం) |

ఈ విధానంలో కూడా ఎకువ సంఖ్యలోనే జాతీయాలను అనువాదం చేశారు. ఈ విభాగంలోని జాతీయాలు ఎక్కువగా తెలుగు ప్రాంతీయతకు, భాషకు చెందినవి. అందువల్ల హిందీ సమానార్థక జాతీయాలు సులభంగా లభించవు. ***చక్రం అడ్డేయడం*** (తృతీయాంకం, రెండవ స్థలం), ***విశ్వ ప్రయత్నం*** (తృతీయాంకం, నాల్గవ స్థలం) వంటి జాతీయాలను ఇతర పద్ధతుల్లో అనువదించినా భావానువాదం కూడా చేశారు. పునరుక్తి దోషం కలగకుండా ఈ పద్ధతి అనుసరించారని చెప్పలేం. ***భీష్మించుకూచ్చోడం*** (తృతీయాంకం, రెండవ స్థలం, చతుర్థాంకం, ఒకటవ స్థలం), ***లేవదీసుకుపోవడం*** (తృతీయాంకం, మూడవ స్థలం, ప్రథమాంకం, రెండవ స్థలం) వంటి జాతీయాలను ఒకే విధంగా భావానువాదం చేశారు. కానీ ***దయచెయ్యడం*** (షష్టాంకం, ఒకటవ స్థలం, సప్తమాంకం, ఒకటవ స్థలం) అన్న జాతీయాన్ని రెండు సందర్భాలలోనూ భావాన్ని అనుసరించి 'ఇవ్వడం, వెళ్ళడం' అన్న అర్థాల్లో అనువదించారు. చాలా వరకు తెలుగు జాతీయం అందించే అర్థచ్ఛాయలకు దగ్గరగా ఉండే హిందీ మాటల్లోకి అనువదించారు. ఉదాహరణకు ***పునిస్త్రీలు*** (తృతీయాంకం, మూడవ స్థలం), జాతీయానికి 'సుహాగన్'అనీ, ***ఆకాశరామన్న*** (పంచమాంకం, ఐదవ స్థలం) అన్న జాతీయానికి 'గుమ్‌నామ్'అనీ చేసిన అనువాదాలు. భావాల మధ్య ఇంత సాన్నిహిత్యం ఏర్పడడానికి కారణం భాషల మధ్య ఉన్న సాన్నిహిత్యమే. మొత్తం మీద భావానువాదం వల్ల అనువాదంలో

తెలుగుదనం కొంత తగ్గినా, సహజ సిద్ధమైన హిందీ మాటల్లోకి అనువదించడం వల్ల లక్ష్యభాషా పాఠకుడికి స్వభాషా రచనలా అనిపిస్తుంది.

4. 2. 1. c. పదానువాదం (Word to Word Translation):

ఇందులో తెలుగు జాతీయాలలోని విడివిడి పదాలను హిందీలోకి అనువదించారు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | హిందీ అనువాదం (कन्याशुल्क) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | బొట్లేరు ముక్కలు | बटलर की बातें | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 2. | బ్రహ్మాభేద్యంగా వుండడం | ब्रहमा भी जान न पायें | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 3. | పీక తెగడం | गला कट जाना | (ద్వితీయాంకం, రెండవ స్థలం) |
| 4. | తిరుపతి మంగలాడి క్షవరం | तिरुपति के हज्जाम की तरह | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 5. | బంగారు పిచ్చిక | सोने की चिडिया | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 6. | బాల్చీ తన్నెయడం | बाल्टी को ठोकर मारना | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 7. | బుర్రకెక్కించడం | मस्तिष्क में चढाना | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 8. | ఏకవచన ప్రయోగం | एक वचन का प्रयोग | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 9. | బకధ్యానం | बक ध्यान | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 10. | కాలుజారడం | पैर फिसलना | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 11. | లంకకే రాజా | लंका का राजा | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 12. | తోలుచేయి | चमडे के हाथ | (పంచమాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 13. | ఇనపచేయి | लोहे के हाथ | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 14. | పదివేల నమస్కారాలు | दस हजार नमस्कार | (పంచమాంకం, మూడవ స్థలం) |
| 15. | రండాగర్భాలు | रंडा गर्भ | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 16. | చక్రం అడ్డువేయడం | चक्र का प्रयोग करना | (షష్ఠాంకం, నాల్గవ స్థలం) |
| 17. | తిలోదకాలు | तिलांजलि छोड देना | (షష్ఠాంకం, ఆరవ స్థలం) |
| 18. | మఠప్రవేశం | मठ प्रवेश | (సప్తమాంకం, రెండవ స్థలం) |
| 19. | చర్మం చెప్పులుకుట్టి ఇవ్వడం | चमडे की जूती बनवाकर देना | (సప్తమాంకం, ఐదవ స్థలం) |
| 20. | యెత్తుయెత్తడం | चाल चली | (సప్తమాంకం, ఆరవ స్థలం) |

పదాల క్రమం మారినా హిందీ సహజ రూపాలుగానే కనిపిస్తాయి. రెండు భాషల్లో చేరిన సంస్కృత పదాలు, తెలుగులో చేరిన హిందీ అన్యదేశ్యాల కారణంగా అనువాద రూపాలు లక్ష్యభాషా సహజంగా ఉన్నాయి. జాతీయాలను పదానువాదం చేయడం సాధ్యం కాదనేది కొందరి వాదన. "मुहावरे और कहावत में एक बहुत बडा अंतर यह है कि प्रत्येक भाषा के मुहावरे अलग-अलग होते हैं। भाषा संप्रदाय के अनुसार मुहावरों का प्रयोग होता है। उदाहरणार्थ "कलम तोडना" मुहावरा हिन्दी में प्रचलित है। तेलुगु में इसे इसी रूप में नहीं ले सकते हैं। "घनकार्यं चेसाडु" तेलुगु का एक प्रयोग है जिसका अर्थ होता है "सिंहगढ जीत लिया"। तात्पर्य यह है कि एक भाषा के मुहावरों को दूसरी भाषा में रूपांतरित नहीं कर सकते।" [జాతీయాలకు, సామెతలకు ముఖ్యమైన తేడా, ప్రతి భాషలోనూ జాతీయాలు వేరువేరుగా ఉంటాయి. భాషా సంప్రదాయాన్ని అనుసరించి జాతీయాలను వాడతారు. ఉదాహరణకు "కలమ్ తోడ్‌నా" (పెన్ను విరవడం) హిందీలో బాగా వాడుకలో ఉంది. తెలుగులో దీనిని ఇదే రూపంలో వాడలేం. "ఘనకార్యం చేశాడు" అనేది తెలుగుకు పరిమితమైన జాతీయం. తాత్పర్యం ఏమిటంటే ఒక భాషలోని జాతీయాలను మరొక భాషలోకి రూపాంతరం (పదానువాదం) చేయలేం], (दक्षिणामूर्ति, एन. एस. 1966: 42). ఈ వాదాన్ని అన్ని సందర్భాలకూ అన్వయించడం

కుదరదు. అన్యదేశ్యాలు, ఆదానప్రదానాలు, ప్రాదేశిక సన్నిహితత్వం వంటి అనేక కారణాలవల్ల రూపాంతరం పొందిన జాతీయాలు కూడా లక్ష్యభాషలో వ్యాప్తిని పొందే వీలుంది. ప్రస్తుత అనువాదాన్నే తీసుకుంటే ***కాలుజారడం*** (చతుర్థాంకం, ఐదవ స్థలం) అన్న జాతీయాన్ని హిందీలోకి పదానువాదం చేశారు. హిందీలో 'పైర్ ఫిసల్నా' కాలుజారి పడడం అన్న సాధారణ అర్థమే ఉంది. అయితే అనువాదకుడు లక్ష్యభాషలో ఈ అభివ్యక్తికి గల అర్థాన్ని వివరించినపుడు ఇటువంటి రూపాలు జాతీయాలుగా వ్యాప్తిని పొందే అవకాశం ఉంది. హిందీ జాతీయాలను అనుసరించి తెలుగులో జాతీయాలు ఏర్పడడం కూడా ఉంది. ఉదాహరణకు 'హిందీ ఛమడీ ఉధేడ్ దేనా' నుండి తెలుగు చమ్డాలెక్కగొట్టడం ఏర్పడింది. తెలుగు నుండి హిందీలో చేరే పదజాలం తక్కువ. ***రండాగర్భాలు*** (పంచమాంకం, నాల్గవ స్థలం) అన్న జాతీయంలో రండా అన్నది హిందీ పదమే. కానీ గర్భం అనే పదంతో కలిపి జాతీయంగా హిందీలో వాడుకలో లేదు. అయినా కూడా హిందీలోకి ఈ జాతీయాన్ని పదానువాదం చేసినపుడు హిందీ భాషా సహజత్వం కనిపిస్తుంది. ***ఏకవచన ప్రయోగం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం), ***ఒక ధ్యానం*** (చతుర్థాంకం, ఐదవ స్థలం), ***లంకకే రాజా*** (పంచమాంకం, ఒకటవ స్థలం), ***పదివేల నమస్కారాలు*** (పంచమాకం, మూడవ స్థలం), ***చక్రం అడ్డువేయడం*** (షష్టాంకం, నాల్గవ స్థలం), ***తిలోదకాలు*** (షష్టాంకం, ఆరవ స్థలం) వంటి జాతీయాలను పదానువాదం చేసినపుడు లక్ష్యభాషా(హిందీ) పాఠకుడికి అర్థమూ అవుతాయి, కొత్తగానూ అనిపించవు. కారణం ఈ జాతీయాలు సంస్కృతికి చెందినవి కావడం. 'False Friends' వంటివి లేపోవడం కూడా ఒక కారణం. ***బాల్చీ తన్నేయడం*** (ద్వితీయాంకం, మూడవస్థలం) జాతీయం ఇంగ్లీషు జాతీయానికి తెలుగు పదానువాద రూపం. హిందీలోకి కూడా ఇంగ్లీషు నుండి చేరిందని అనుకొనే అవకాశం ఉంది. కానీ హిందీలో ఇటువంటి జాతీయం లేదు. అందువల్ల తెలుగు జాతీయానికి చేసిన పదానువాదంగానే భావించాలి. ***తిరుపతి మంగలాడి క్షవరం*** (ద్వితీయాంకం, మూడవ స్థలం) జాతీయం ప్రాంతీయమైనది. కనుక దీనికి కొంత పాద సూచికలు ఇవ్వవలసిన అవసరం ఉంది. అనువాదకుడు ఎక్కడా పాదసూచికలు ఇవ్వలేదు. ఇటువంటి జాతీయాలకు ఇవ్వకపోవడం విషయ అవగాహనకు భంగం కలిగించే ప్రమాదం ఉంది. ఈ విధానం ద్వారా తక్కువ సంఖ్యలోనే జాతీయాలను

అనువదించారు. పదానువాదం కొన్ని ప్రత్యేక సందర్భాలలో పై రెండు విధానాలు (a, b) సాధ్యం కానప్పుడే చేయాలని ఈ సందర్భంలో చెప్పవచ్చు.

### 4. 2. 1. d. తొలగింపు (Deletion):

ఈ విధానంలో మూలభాష(తెలుగు) జాతీయానికి ఏ విధమైన లక్ష్యభాష(హిందీ) అనువాదం చేయలేదు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | హిందీ అనువాదం (कन्याशुल्क) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | పాపాన్న పోవడం | ------- | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | కోన్కిసాహేగాడు | --------- | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 3. | దప్పికక్కి చేరడం | ---------- | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 4. | మైల పడడం | --------- | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 5. | పెట్టిపుట్టడం | --------- | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 6. | మోట సరసం | ---------- | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 7. | తాతలు దిగిరావడం | --------- | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 8. | కొసచూడడం | ---------- | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 9. | కుందనపు బొమ్మ | -------- | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 10. | ముడిపెట్టడం | -------- | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 11. | పేలుడుగాయ | ---------- | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 12. | తంబళ అనుమానం | ------------ | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 13. | చెయిజేసుకోవడం | ----------- | (పంచమాంకం, ఒకటవ స్థలం) |
| 14. | కుదేలెట్టడం | ------ | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 15. | బుల బులాగా కలపడం | -------- | (పంచమాంకం, రెండవ స్థలం) |

16. మాట నిలబెట్టుకోవడం ------ (పంచమాంకం, ఆరవ స్థలం)

17. గడ్డి తినడం ------ (సప్తమాంకం, రెండవ స్థలం)

18. వొడిగట్టడం ------ (సప్తమాంకం, ఆరవ స్థలం)

19. వొళ్ళుమరవడం ------ (సప్తమాంకం, ఆరవ స్థలం)

20. గండగత్తెర ------ (సప్తమాంకం, ఆరవ స్థలం)

అనువాద విధానాల్లో తొలగింపును చిట్టచివరి అనువాద విధానంగా ఎంచుకోవాలన్నది జాతీయాల అనువాద విధానాల దగ్గరే చర్చించాం. శర్మగారు కన్యాశుల్కం హిందీ అనువాదంలో 20 జాతీయాలను అనువదించలేదు. వీటిలో కొన్నింటిని ఇతర విధానాలలో ఇంతకు మునుపే అనువదించారు. అవి: ***చెయిజేసుకోవడం*** (పంచమాంకం, ఆరవ స్థలం), ***గడ్డి తినడం*** (సప్తమాంకం, ఆరవ స్థలం), ***మాట నిలబెట్టుకోవడం*** (పంచమాంకం, ఆరవ స్థలం). మరికొన్నింటికి హిందీలో జాతీయాలు కనిపిస్తున్నాయి. ఉదాహరణకు ***తాతలు దిగి రావడం*** అన్న జాతీయానికి पुरखे याद आना, ***ముడి పెట్టడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) అన్న జాతీయానికి कट बंधन, ***వొళ్ళు మరవడం*** (సప్తమాంకం, ఆరవస్థలం) అన్న జాతీయానికి होश और आवाज खोना, వంటి హిందీ సమానార్థక జాతీయాలు ఉన్నాయి. అలాగే ***దప్పికక్కి చేరడం*** (ప్రథమాంకం, రెండవ స్థలం) జాతీయానికి रोजी रोटी के लिए आना, ***పెట్టి పుట్టడం*** (తృతీయాకం, రెండవ స్థలం) అన్న జాతీయానికి पैदाइशी रैज, ***తంబళ అనుమానం*** (పంచమాంకం, ఒకటవ స్థలం)కి बेवजा संदेह करना, ***కుదేలెట్టడం*** (పంచమాంకం, రెండవ స్థలం) అన్న జాతీయానికి सब कुछ दाव पर लगाना వంటి భావానువాదాలు చేయవచ్చు. ***కోన్కిస్కాహేగాడు*** (ప్రథమాంకం, రెండవ స్థలం) హిందీ నుండి తెలుగులో చేరిన జాతీయం. దీని హిందీ రూపం 'కోనిస్కా' అనువాదంలో వాడలేదు. పై ఉదాహరణలను బట్టి అనువాదకుడు ఈ జాతీయాలను అనువదించకపోవడాని గల కారణాలను అంచనా వేయలేం. కానీ ఈ జాతీయాలను తొలగించడం వల్ల వీటిని వాడిన చాలా సన్నివేశాలలో పెద్ద మార్పులేవీ కనిపించలేదు.

### 4. 2. 2. కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం (कन्याशुल्क) లోని సామెతల అనువాద పరిశీలన:

సామెతల అనువాదానికి అనువాదం జరిగే రెండు భాషల సంస్కృతి, చరిత్ర, సాహిత్యం వంటి అంశాలతో సంబంధం ఉండాలని కిందటి అధ్యాయంలో చూశాం. ప్రాదేశికంగా దగ్గరగా ఉన్న భాషల మధ్య పై అంశాలలో సారూప్యతలు ఉండడం వల్ల, ఆదాన ప్రదానాలు జరగడం వల్ల అనువాదం చేయడం కొంత సులభం. అందువల్లనే భారతీయ భాషల మధ్య అనువాదం సులభం. హిందీ, తెలుగుల మధ్య జన్యజనక సంబంధం లేకపోయినప్పటికీ ప్రాదేశికంగా దగ్గరగా ఉన్న కారణంగా ఈ రెండు భాషల మధ్య అనువాద సాహిత్యం ఎకువగానే ఉంది. రెండు భాషలలోనూ సంస్కృత పదాలు ఎక్కువగా ఉండడమూ మరొక కారణం. (హిందీ నుండి తెలుగులోకే ఎక్కువగా అనువాదాలు జరగడం, హిందీలోకి జరిగే అనువాదాలు కూడా హిందీ నేర్చుకున్న తెలుగువారే ఎక్కువగా చేయడం గమనించదగ్గ అంశం.) అందువల్ల హిందీ, తెలుగుల మధ్య రూపసామ్యం లేదా భావసామ్యం గల సామెతలు దొరికే అవకాశం (ఇంగ్లీషువంటి ఇతర దేశ భాషలతో పోల్చినపుడు) అధికం. హిందీలో సామెతలను 'లోకోక్తి' అనీ, 'కహావత్'అనీ పిలుస్తారు. "संस्कृत के लोकोक्ति शब्द के अर्थ में हिन्दी में कहावत शब्द का प्रयोग होता है। लोकोक्ति शब्द का निर्माण 'लोक' और 'उक्ति' से हुआ है जिसका अर्थ होता है साधारण जनता में प्रचलित उक्ति।"(సంస్కృతం లోని లోకోక్తి అన్న పదం అర్థంలోనే హిందీలో కహావత్ అనే పదాన్ని వాడతారు. లోకోక్తి పదం 'లోక్', 'ఉక్తి'అన్న పదాల కలయికతో ఏర్పడింది. లోకోక్తి అంటే సామాన్య జనాల్లో బాగా వ్యాప్తిలో ఉన్న ఉక్తి అంటే మాట), दक्षिणामूर्ति, एन. एस. 1966: 09). శర్మగారు హిందీ కన్యాశుల్కంలో సామెతల అనువాదంలో నాలుగు పద్ధతులను అనుసరించారు. అవి:

a. సామెత – సామెత

b. భావానువాదం

c. పదానువాదం

d. తొలగింపు

4. 2. 2. a. **తెలుగు సామెత - హిందీ సామెత (Telugu Proverb – Hindi Proverb Translation):**

ఇందులో మూలభాష(తెలుగు) సామెతకు అర్థంలో సారూప్యత గల లక్ష్యభాష(హిందీ) సామెత ద్వారా అనువదించారు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | హిందీ అనువాదం (कन्याशुल्क) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | తలప్రాణం తోకకి రావడం | चोटी का पसीना एडी तक आना। | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | దెబ్బకి దెబ్బ తీయడం | ईंट का जवाब पत्थर से देना। | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 3. | పుచ్చకాయల దొంగెవరంటే బుజాలు తడువుకున్నట్టు | चोर की दाडी में तिनका। | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 4. | చర్మం చెప్పులు కుట్టి ఇవ్వడం | चमडे के चप्पल बनवाना।♦ | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 5. | రామాయణంలో పిడకలవేట | दाल भात में मूसरअचंद। | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 6. | పైకి పటారం లోన లొటారం | ऊपर से ठीक अंदर से हाय हाय।♦ | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 7. | చదవేస్తే వున్న మతి కూడా పోవడం | चौबे छब्बे बनने चला दुबे बनकर लौटा। | (తృతీయాంకం, మూడవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 8. | అందరాని పండుకు ఆశించడం | झोंपडी में रहकर महलों का स्वप्न देखना। | (తృతీయాంకం, నాల్గవ స్థలం) |
| 9. | రెడ్డోచ్చాడు, మొదలాడన్నాట్ట | कुत्ते की दुम टेढी की टेढी। | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 10. | యెద్దు పుండు కాకికి రుచి | बिल्ली का खेल चूहों की मौत का कारण बनता है। | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 11. | చదవేస్తే ఉన్న మతి పోయిందన్నాట్ట | मसल है, पूरी रामायण सुन ली और पूछ बैठी सीता किसकी जोरू? | (చతుర్థాంకం, మూడవ స్థలం) |
| 12. | అడిగితేగాని అమ్మయినా పెట్టదు | बिना मांगे मां भी नहीं खिलाती | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 13. | మబ్బులేని పిడుగు పడడం | बिन बादल की बिजली गिरना।♦ | (పంచమాంకం, రెండవ స్థలం) |
| 14. | తెగించినదానికి సగుడు మోకాలుబంటి | बिगडी औरत जोन करे सो थोडा है।♦ | (పంచమాంకం, ఆరవ స్థలం) |
| 15. | చేసివి మాఘ స్నానాలూ, దూరేవి దొమ్మరికొంపలూ | सुबह सुबह करो शिव पूजा और रांड संग करो रतजग।♦ | (షష్ఠాంకం, మూడవ స్థలం) |
| 16. | తనకు మాలిన ధర్మమా? | दिया पहले घर में जला कर, फिर मंदिर में जालाया जाता है। | (షష్ఠాంకం, ఆరవ స్థలం) |

మొత్తం 15 సామెతలను ఈ పద్ధతిలో అనువదించారు. (♦) గుర్తుతో ఉన్నవి తెలుగు సామెతలతో రూపంలో కూడా సారూప్యత గల హిందీ సామెతలు. మొదటి సామెత ***తలప్రాణం తోకకి రావడం*** (ప్రథమాంకం, ఒకటవ రంగం)కు ఇచ్చిన హిందీ సామెత అర్థం తలలోని చెమట

కాళ్ళ దాకా చేరింది అని. రూపంలో సామ్యం లేకపోయినా భావంలో హిందీ సామెత, తెలుగు భావానికి దగ్గరగా ఉంది. ***దెబ్బకి దెబ్బ తీయడం*** (ప్రథమాంకం, రెండవ స్థలం) అన్న సామెతకు హిందీలో ఇటుకకు జవాబు రాయితో ఇవ్వడం అన్న రూపం ఉన్న సామెతను ఇచ్చారు. తెలుగు సామెతను అర్థం పగ తీర్చుకోవడం, బదులు చెల్లించడం వంటి అర్థాల్లో వాడాతారు. హిందీ సామెత ఒక దెబ్బకు బదులుగా తిరిగి రెండు దెబ్బలు కొట్టాలి అన్న అర్థంలో వాడతారు. తెలుగులో ఈ అర్థంలో వాడే సామెత 'తమలపాకుతో ఒకటంటే, తలుపు చెక్కతో రెండంటా' అన్నది. ఇక్కడ హిందీ సామెత, తెలుగు సామెత అర్థంతో అంతగా పొసగడం లేదు. అలాగే ***రెడ్డొచ్చాడు మొదలాడు అనాట్ట*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) అన్న సామెతకు ఇచిన హిందీ సామెత తెలుగులోని 'కుక్క తోక వంకర' అన్న సామెతకు సరిపోలుతుంది. ఇక్కడ కూడా రెండు సామెతల అర్థాల్లో పోలిక కనిపించడం లేదు. ***అందరాని పండుకు ఆశించడం*** (తృతీయాంకం, నాల్గవ స్థలం) అన్న సామెతకు 'గుడిసెల్లో ఉంటూ మహలుల కలలు కనడం' అనీ, ***యెద్దు పుండు కాకికి రుచి*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) సామెతకు 'పిల్లికి చెలగాటం, యలక్కి ప్రాణ సంకటం' అనీ హిందీ సామెతలు ఇచ్చారు. ఈ రెండు సందర్భాలలోనూ హిందీ సామెతలు తెలుగు సామెతల అర్థచ్ఛాయలకు దగ్గరగా ఉన్నాయి. ***చదవేస్తే ఉన్న మతి పోవడం*** (తృతీయాంకం, మూడవ స్థలం, చతుర్థాకం, మూడవ స్థలం) అనే సామెత రెండుసార్లు వచ్చినా అనువాదంలో వేరువేరు సామెతలను ఇచ్చారు. మొదట ఇచ్చిన హిందీ సామెత 'నాలుగు, అరు అవ్వడానికి వెళ్ళి, రెండై వచ్చాడు' తెలుగు సామెత ఇచ్చే అర్థాన్నే హిందీ సామెత ఇస్తోంది. కానీ రెండవసారి 'రామాయణమంతా విని సీత ఎవరి భార్య? అని అడిగాడట' అన్న సామెతను హిందీలో ఇచ్చారు. ఇది ఏ రకంగానూ తెలుగు సామెతకు పర్యాయం కాదు. ***తనకు మాలిన ధర్మమా?*** (షష్ఠాంకం, ఆరవ స్థలం) సామెతకు హిందీలో 'దీపం ముందు ఇంట్లో వెలిగించుకొని, తర్వాత గుడిలో వెలిగిస్తారు' అన్న సామెతను వాడారు. తెలుగు సామెత భావంతో హిందీ సామెత చాక్కగా సరిపోయింది. మొత్తంమీద ఈ విభాగంలోని సామెతలన్నింటినీ ఏదో ఒక వర్గంగా పరిగణించడం కుదరదు. సంస్కృతికి, మానవ మనస్తత్వాని, అనుభవాలకు సంబంధించిన సామెతలు ఈ విభాగంలో ఉన్నాయి. అయినా కూడా రూపంలోనూ, భావంలోనూ సారూప్యతలు

గల సామెతలు రెండు భాషల మధ్య కనిపిస్తున్నాయి. మొత్తం సామెతలలో ఇవి తక్కువైనా ఇంగ్లీషు అనువాదంతో పోల్చి చూసినపుడు వీటి సంఖ్య ఎక్కువనే చెప్పాలి.

### 4. 2. 2. b. భావానువాదం (Sense for Sense Translation):

ఈ విధానంలో తెలుగు సామెత ఇచ్చే అర్థాన్ని అనుసరించి హిందీ మాటలలోకి అనువదించారు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | హిందీ అనువాదం (कन्याशुल्क) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | తాంబోలం ఇచ్చేశాను ఇహ తన్నుకు చావండి | टीका भेज चुका हू, अब आपस में लड मरो | (ద్వితీయాంకం, ఒకటవ స్థలం) |
| 2. | కుంచం నిలువుగా కొలవడానికి వీల్లేనపుడు తిరగేశైనా కొలిస్తే నాలుగ్గింజలు నిలుస్తాయి | परिस्थिति देख कर पैंतरा बदलना पडता है | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 3. | పడు పడు అన్న నా సవితే గానీ పడ్డ నా సవితి లేదంది | डूबने की सलाह तो हर सौत देती है मगर साथ कूद पडने को एक भी तैयार नहीं होती | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 4. | పట్టిందల్లా బంగారమవడం | मिट्टी छुएगी तो सोना बन जायगा | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 5. | మాటలు నేర్చిన శునకాన్ని వేటకు | बातूनी कुत्ते को शिकार करने ही रह गया | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |



==========================================================
Language in India www.languageinindia.com ISSN 1930-2940 19:6 June 2019
AVVK CHAITANYA
A Study of Idioms and Proverbs Translation in *Kanyasulakm* Drama
(From English and Hindi Translations) – M.Phil. Dissertation in Telugu

| | | | |
|---|---|---|---|
| | పంపితే, ఉసుకోమంటే ఉసుకోమందిట | | |
| 6. | కోరి అడిగితే కొమ్మెక్కుతారు | हमारी तरफ से प्रस्ताव जाता है तो आसमान पर चढ बैठते है | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 7. | ముదిమికి ముచ్చట్లులావు | बुढापे के झमेले | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |
| 8. | కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది | बडी शर्मिंदगी कि बात | (చతుర్థాంకం, ఐదవ స్థలం) |
| 9. | రెడ్డొచ్చాడు మొదలాడు అన్నాట్ట | फिर वही हठ | (పంచమాంకం, ఐదవ స్థలం) |
| 10. | వెర్రి కుదిరింది తలకి రోకలి చుట్టమన్నాట్ట | यह कैसा पागलपन है? | (పంచమాంకం, ఆరవ స్థలం) |

***తాంబోలం ఇచ్చేశాను, ఇహ తన్నుకు చావండి*** (ద్వితీయంకం, ఒకటవ స్థలం) అన్న సామెతలో తాంబూలం ఇవ్వడం అనేది వివాహ నిశ్చయానికి సూచకంగా కనిపిస్తుంది. ఇది దాక్షిణాత్య సంప్రదాయం. ఉత్తర భారతంలో చందనంతో చేసిన తిలకాన్ని పంపడం వివాహ నిశ్చయానికి సంకేతం. దీనినే ’టీకా’ అంటారు. అందుకే హిందీ అనువాదంలో ’టీకా భేజ్ చుకా హూ’ అని అనువదించారు. ఇక్కడ సంస్కృతిలో సామ్యం కనిపిస్తున్నా ఆచరణలో తేడా ఉంది. ఇటువంటి చిన్న చిన్న అంశాలపై కూడా అనువాదకునికి అవగాహన ఉండడం అవసరం. ***కుంచం నిలువుగా కొలవడానికి వీల్లేనపుడు తిరగేశైనా కొలిస్తే నాలుగ్గింజలు నిలుస్తాయి*** (ద్వితీయాంకం, మూడవ స్థలం) సామెతకు చేసిన హిందీ అనువాదంలో పైంతరా బదల్నా(అభిప్రాయం మార్చుకోవడం) అన్న జాతీయాన్ని వాడారు. పరిస్థితిని బట్టి అబిప్రాయాలు మార్చుకోవాలనేది హిందీ వాక్యం అర్థం. గిరీశం పాత్ర స్వభావాన్ని సూచించే తెలుగు సామెత భావాన్ని, హిందీ అనువాదం బాగానే అనుసరించింది. ***పదు పదు అన్న నా***

***సవితే గానీ పడ్డ నా సవితి లేదంది*** (ద్వితీయాంకం, మూడవ స్థలం) సామెత హిందీ అనువాదం తెలుగు సామెత అర్థాన్ని పూర్తిగా అందిస్తోంది. ఇదే సామెతకు చేసిన ఇంగ్లీషు అనువాదంలోని లోపాలను కిందటి అధ్యాయంలో వివరించాను. ***ముదిమికి ముచ్చట్లు లావు*** (చతుర్థాంకం, నాల్గవ స్థలం) అన్న సామెతకు హిందీలో 'ముసలివారి చేష్టలు' అన్న అర్థం వచ్చేలా అనువదించారు. హిందీలో తెలుగు సామెతకు సరిపోయేలా मर्द साठे पर पाठे होते है।(మగవారు అరవైలో పడుచువారుగా మారతారు), बूढी घोडी लाल लगाम।(ముసలి గుర్రానికి అలంకారాలు) అన్న సామెతలు ఉన్నాయి. భావానువాదం చేసిన పై సామెతలన్నీ మానవ మనస్తత్వానికి చెందినవి. ఇటువంటి సామెతలకు ఇతర భాషల్లో సారూప్యత(అర్థంలో) కలిగిన సామెతలు దొరికే అవకాశం ఉంది. అందుకు ఉదాహరణను కూడా పైన వివరించాను. అనువాదకుడు హిందీ సామెతలను మరికొంత పరిశీలించి అనువదించి ఉండవలసింది.

**4. 2. 2. c. పదానువాదం (Word to Word Translation):**

మూలభాష సామెతలలోని విడి విడి పదాలను ఇంచుమించు అదే క్రమంలో లక్ష్యభాషలోకి అనువదించారు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | హిందీ అనువాదం (कन्याशुल्क) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | అట్నుంచి నరుక్కురమ్మనడం | उधर से काटते हुए इधर पहुंचना है | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 2. | నాతో మాట్లాడడవే ఒక ఎడ్యుకేషన్ | मेरे साथ बात करना ही एक एड्ुकेशन है | (ప్రథమాంకం, ఒకటవ స్థలం) |
| 3. | అధికస్య అధిక ఫలం | अधिकस्य अधिकं फलं | (ద్వితీయాంకం, మూడవ స్థలం) |
| 4. | ఆడది మెచ్చిందే అందం | सौंदर्य वही है जो स्त्री को लुभा दे | (తృతీయాంకం, రెండవ స్థలం) |

| | | | |
|---|---|---|---|
| 5. | బుద్ధికి అంతా అసాధ్యమేగాని, డబ్బుకి యక్కడా అసాధ్యం లేదు | बुध्दी केलिए तो असाध्य है लेकिन पैसे के लिए कुछ भी असाध्य नहीं है | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 6. | తొందరపడి హాజీ సాహేబు తురకల్లో కలిసి పోయినాడన్నట్లు | जल्दबाजी में हाजी साहब इस्लाम कुबूल कर बैठे | (తృతీయాంకం, మూడవ స్థలం) |
| 7. | మతిలేని మాటా సుతి లేని పాటా అనీ | मति रहित वचन और श्रुति रहित गीत | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 8. | స్త్రీ బుద్ధి: ప్రళయాంతక: | स्त्री बुध्दि: प्रलयांतक: | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 9. | నా నీడను చూసి నేనే బెదిరాను | अपनी ही परछाई देख कर डर जाना | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 10. | గాడిద అందిట- పాటకి నేను, అందానికి మా అప్పా అందిట | गधेने कहा, संगीत के लिए मैं हूं और सौंदर्य के लिए मेरी बडी बहन | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 11. | నీతికి పోలీసోణ్ణీ ఘూనానికి సాతానోణ్ణీ అడగమన్నాడు | नीति की बात पुलिसवाले से और ज्ञान की बात सातानियों से सीखो | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 12. | పెయ్యతోటొచ్చిన ఆవు మేలుకాదా? | बछडे के साथ मिलनेवाली गाय अच्छी हैं | (పంచమాంకం, నాల్గవ స్థలం) |
| 13. | మంచికి లోకం గుడ్డి,చెడ్డ వెతకడానికి వారెడు కళ్ళు | लोग अच्छाई के विषय में अन्धे बने रहते है। बुराई को ढूँढने में बडे होषियार होते हैं। | (సప్తమాంకం, ఆరవ స్థలం) |

సామెతలు నిర్మాణ పరంగా వాక్యాలు. సామెతలను పదానువాదం చేయడం అంటే వాటిలోని విడివిడి పదాలను అనువదించడం. తెలుగు, హిందీల మధ్య సాంస్కృతిక సన్నిహితత్వం ఉన్నందువల్ల ఈ పని కొంత సులభం అనిపించివచ్చు. కానీ రెండు భాషల్లోని పదాల ప్రయోగ సందర్భాలను తెలుసుకోకుండా పదానువాదానికి పూనుకోకూడదు. ఈ సందర్భంలో అనువాదకునికి 'False Friends' వంటి అంశాలపై అవగాహన ఉండాలి. ఒకే రూపంలో ఉండే ఒక పదం రెండు భిన్న భాషల్లో భిన్న అర్థాల్లో వాడుకలో ఉంటుంది. ఇటువంటి పదాలనే 'False Friends' అంటారు. ఉదా: తెలుగులో 'సంసారం'అనే పదానికి అర్థం కాపురం, కానీ హిందీలో సంసార్ అంటే ప్రపంచం. తెలుగు రాష్ట్రం అన్న పదానికి హిందీలో అర్థం దేశం. శర్మగారు పదానువాదం చేసిన పై జాతీయాలలో ఇలాంటి 'False Friends' ఏవీ లేవు. అందువల్ల ఇది ఒక సమస్య కాకపోయినా అనువాదకుని అవగాహనలో ఉండాల్సిన అంశం. ***నాతో మాట్లాడడవే ఒక ఎడ్యుకేషన్*** (ప్రథమాంకం, ఒకటవ స్థలం), ***నీతికి పోలీసోణ్ణి ఘానానికి సాతానోణ్ణి అడగమన్నాడు*** (పంచమాంకం, నాల్గవ స్థలం) అన్న సామెతలు గురజాడ సృష్టించినవి. అందువల్ల సారూప్యతగల సామెతలు హిందీలో దొరకడం కష్టం. అలాగే ***అధికస్య అధిక ఫలం*** (ద్వితీయాంకం, మూడవ స్థలం), స్త్రీ బుద్ధి: ప్రళయాంతక: (చతుర్థాంకం, ఒకటవ స్థలం) అన్నవి సంస్కృత లోకోక్తులు. వీటిని అదే రూపంలో తెలుగులోనూ, హిందీలోనూ వాడుతున్నారు. ***మతి లేని మాట సుతి లేని పాట*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం) అన్న సామెతలోని 'సుతి' శృతికి వైకృత రూపం. హిందీలో ఇటువంటి వైకృత రూపం లేదు. అందువల్ల శృతి అనే పదాన్నే వాడారు. ***పెయ్యతోటొచ్చిన ఆవు మేలు కాదా?*** (పంచమాంకం, ఆరవ స్థలం) తెలుగులో ఈ సామెత ప్రశ్నార్థక వాక్యం. హిందీలో సామాన్య వాక్యంగా అనువదించారు. ***తొందరపడి హాజీ సాహేబు తురకల్లో కలిసి పోయినాడన్నట్లు*** (తృతీయాంకం, మూడవ స్థలం), ***గాడిద అందిట- పాటకి నేను, అందానికి మా అప్పా అందిట*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం), ***మంచికి లోకం గుడ్డి,చెడ్డ వెతకడానికి వారెడు కళ్ళు*** (సప్తమాంకం, ఆరవ స్థలం) అన్న సామెతలు హాస్యం, వ్యంగ్యం కలగలిసినవి. ఇటువంటి సామెతలకు ఇతర భాషల్లో పోలికగల సామెతలను అన్వేషించడం కష్టం. ఒకవేళ రూపంలో కొంత సామ్యం ఉన్నా అంతే వ్యంగ్యాన్నీ, హాస్యాన్నీ అందిస్తాయని

చెప్పలేం. హిందీలోకి పదానువాదం చేసిన ఈ సామెతలన్నీ ఆ భాషలో సామెతల గౌరవాన్ని పొందుతాయా? లేదా? అనేది హిందీ వ్యవహర్తల వాడకంపై ఆధారపడి ఉంటుంది. కనుక ప్రస్తుతానికి హిందీ అనువాద రూపాలను పదానువాదం పొందిన తెలుగు సామెతలుగానే గుర్తించాల్సి ఉంటుంది.

### 4. 2. 2. d. తొలగింపు (Deletion):

ఈ విధానంలో మూలభాషా(తెలుగు) సామెతకు ఏ విధమైన లక్ష్యభాషా(హిందీ) అనువాదం చేయలేదు.

| S. No. | జాతీయం (కన్యాశుల్కం) | హిందీ అనువాదం (कन्याशुल्क) | అంకం, స్థలం |
|---|---|---|---|
| 1. | లోకవంతా కోడై కూయడం | ------ | (ప్రథమాంకం, రెండవ స్థలం) |
| 2. | చెట్లకి చావ నలుపు మనిషికి చావ తెలుపు | ------ | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 3. | చాప చిరిగినా చదరంతని | ------ | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 4. | వెట్టి కుదిరింది తలకి రోకలి చుట్టమన్నాట్ట | ------ | (తృతీయాంకం, ఒకటవ స్థలం) |
| 5. | అదే పతకవైతే అమ్ముకు బతకనా | ------ | (తృతీయాంకం, రెండవ స్థలం) |
| 6. | కీడెంచి మేలెంచడం | ------ | (చతుర్థాంకం, ఒకటవ స్థలం) |
| 7. | ఆడింది ఆటా పాడింది పాటా | ------- | (చతుర్థాంకం, నాల్గవ స్థలం) |

మిగిలిన పద్ధతులతో పోలిస్తే తొలగింపుకు గురైన సామెతల సంఖ్య తక్కువ. అనువాదకుడు కనీసం భావానువాద విధానంలోనైనా వీటిని అనువదించే అవకాశం ఉంది. ఉదాహరణకు ***లోకవంతా కోడై కూయడం*** (ప్రథమాంకం, రెండవ స్థలం) అన్న సామెతను सारी

दुनिया इस बात की चर्चा क रही है అనీ, ***చెట్టుకి చావ నలుపు, మనిషికి చావ తెలుపు*** (తృతీయాంకం, ఒకటవ స్థలం) అన్న సామెతకు पेड का सामर्थ उसकी धड के काले रंग से और इनसान का सामर्थ उसके बाल की गोर रंग से पता चलता है అనీ, ***కీడెంచి మేలెంచడం*** (చతుర్థాంకం, ఒకటవ స్థలం)కు कथिनाइयों को जानकर అనీ అనువాదం చేయవచ్చు. ***ఆడింది ఆటా, పాడింది పాట*** (చతుర్థాంకం, నాల్గవ స్థలం)కు अपना ही राग आलापना అన్న హిందీ సామెత సమానార్థకం. అనువాదకుడు ఈ సామెతలనే అనువదించకపోవడానికి గల కారణాలను వివరించడం కష్టం. ఏదేమైనా తొలగింపును ఒక అనువాద విధానంగా ఎంచుకోవడం అనేది చిట్టచివర చేయవలసిన పని. అనువాదంలో తొలగింపు వల్ల భావంలో, విషయావగాహనలో మార్పురాదు అనుకొన్నపుడు మాత్రమే ఈ విధానం అనుసరణీయం. తొలగింపు ఒక అనువాద విధానం అవుతుందా? అనేది కూడా విస్తృత స్థాయిలో చర్చించవలసిన అంశం.

కన్యాశుల్కంలోని సామెతలు చాలావరకూ నేటికీ సామాన్య ప్రజల వాడుకలో ఉన్నాయి. "कहावतों का प्रयोग किसी देश या काल विशेष पर अधारित ना रहने के कारण ये प्राचीन होते हुए भी नवीन हैं। उनमें आज भी वही आकर्षण है जो सहस्त्रों वर्षों पहले था। [సామెతల వాడకం ఒక ప్రాంతానికో, ఒక కాలానికో పరిమితం కాదు. కనుకనే సామెతలు ఎంత ప్రాచీనమైనవో అంతే నవీనమైనవి. వందల సంవత్సరాల నుండి వాటిలో ఉన్న ఆకర్షణ నేటికీ కనిపిస్తుంది.], (दक्षिणामुर्ती, एन. एस. 1966: 06). అందుకే సామెతలను ఒక జాతికి చెందిన వారసత్వ సంపదగా గుర్తిస్తారు.

మొత్తం మీద అనువాదకుడు a. మూలభాషా జాతీయాలు, సామెతలకు సమానార్థకత గల లక్ష్యభాషా జాతీయాలు, సామెతలను అందించడం, b. భావానువాదం అన్న రెండు అనువాద విధానాలకు ఒకే స్థాయిలో ప్రాధాన్యం ఇచ్చారు. ఇంగ్లీషుతో పోలిస్తే సారూప్యతలు గల జాతీయాలు, సామెతలు హిందీ, తెలుగులలో ఎక్కువగా ఉన్నాయి. దీనికి కారణం రెండు భాషా,

సంస్కృతుల మధ్య గల ఆదాన, ప్రదానాలు, సంస్కృతం అనుసంధాన భాషగా రెండు భాషల్లోనూ ఉండడం. అయినా కూడా ఇంకా ఎక్కువ సంఖ్యలో సమానార్థక జాతీయాలు, దొరికే అవకాశం ఉంది. అనువాదకుడు తొలగింపు విధానంలో అనువదించకుండా వదిలివేసిన జాతీయాలను పరిశీలించడం ద్వారా ఈ అంశాన్ని నిర్ధారించవచ్చు. తెలుగు మాండలిక శైలిని, ప్రాంతీయతను ఈ అనువాదం ప్రదర్శించకపోయినా, భారత దేశంలో సర్వసామాన్యంగా కనిపించే గ్రామీణ జీవన విధానాన్ని చిత్రించింది. ఈ విధమైన సార్వదేశికతను హిందీ రచనకు ఆపాదించింది అనువాదకుడు సారూప్యంగా వాడిన జాతీయాలు, సామెతలే. అనువాదకునికి అనువదించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉన్నా, కొన్నిమౌలిక సాధనాలను అందించడం ద్వారా అనువాద విధానాన్ని మరింత సులభతరం చేయవచ్చు. అనువాద రంగంలో ఆసక్తి ఉన్న వారికి ఈ సాధనాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. జాతీయాలు, సామెతల పరంగా అటువంటి సాధనాలలో ఒకటి ద్విభాషా నిఘంటువులు. హిందీ, తెలుగుల మధ్య జాతీయాలు, సామెతలపై తులనాత్మక పరిశోధనలు ప్రారంభం అయినాయనేది ఈ గ్రంథాంతంలో ఇచ్చిన హిందీ Referance పుస్తకాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఈ దిశలో మరిన్ని పరిశోధనలు జరిగి హిందీ, తెలుగులలోని జాతీయాలు, సామెతలకు చెందిన ద్విభాషా నిఘంటువులు తయారు కావాలి.

## ముగింపు

**కన్యాశుల్కం నాటకం - జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన (*హిందీ, ఆంగ్ల భాషల అనువాదాలలో*)** అనే శీర్షికతో ఉన్న ఈ పరిశోధన గ్రంథాన్ని నాల్గు అధ్యాయాలుగా విభజించాను. అవి: 1) పరిచయాలు, 2) పరిశీలనలు, 3) కన్యాశుల్కం నాటకం - ఇంగ్లీషు అనువాదం(Girls for Sale)లోని జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన, 4) కన్యాశుల్కం నాటకం - హిందీ అనువాదం(कन्याशुल्क)లోని జాతీయాలు, సామెతల అనువాద పరిశీలన. ప్రతి అధ్యాయాన్ని రెండు విభాగాలుగా చేశాను.

మొదటి అధ్యాయంలోని మొదటివిభాగంలో కన్యాశుల్కంలోని భాషను విశ్లేషించాను. ఈ పరిశోధన ప్రధానంగా జాతీయాలు, సామెతల అనువాదానికి సంబంధించింది. జాతీయాలు, సామెతలు వాడుక భాష లోని భాగాలు. వాడుక భాషలో చేసే రచనలు సమాజానికంతటికీ హితాన్ని చేకూర్చి, సాహిత్యాభిరుచిని అందిస్తాయి అని నమ్మిన గురజాడ ఆశయానికి ప్రత్యక్ష నిదర్శనం కన్యాశుల్కం. అందువల్లనే నాటకంలోని భాషా స్వరూపాన్ని వివరించాను. కన్యాశుల్కం నాటకంలోని భాష సందర్భానికి సరిపోయేట్టు సాగే, పాత్రోచితమైన, మాండలిక మిశ్ర శైలికి చెందింది. ఈ లక్షణాలన్నీ కన్యాశుల్కం నాటక భాషకు ఏవిధంగా అన్వయిస్తాయో వివరించే ప్రయత్నం చేశాను. నాటకంలోని జాతీయాలు, సామెతల ప్రత్యేకతను తరువాతి అధ్యాయంలో వివరించాను. రెండవ విభాగంలో జాతీయాలు, సామెతల నిర్వచనాలు, లక్షణాలు, వర్గీకరణ విధానాలను స్థూలంగా వివరించాను. జాతీయాలు, సామెతల సామాన్య లక్షణాలను వివరించడం ద్వారా వాటిని గుర్తించి, అర్థం చేసుకోవడమే కాక, వాటి అనువాద విధానాలలో ఏర్పడే సమస్యలను తెలుసుకోవచ్చు.

రెండవ అధ్యాయంలోని మొదటి విభాగంలో కన్యాశుల్కం నాటకంలోని జాతీయాలు, సామెతల ప్రత్యేకతను వివరించాను. కొన్ని పాత్రల స్వభావాలను ఆవిష్కరిస్తే, ఇంకొన్ని సన్నివేశానికి తగ్గ సునిశిత హాస్యాన్ని, వ్యంగ్యాన్ని ఇచ్చాయి. మరికొన్ని నాటక భాషకు

సొంతదనాన్ని, నిండుదనాన్ని కలిగించాయి. వీటి పుట్టుక వెనుక ఉన్న కథలను పరిశీలించినపుడు చరిత్ర నిర్మాణంలో కూడా వీటిని ఉపయోగంచుకునే వీలుందని అనిపించింది. జాతీయాలలా కనిపించే సన్నిహిత పదబంధాలను(Collocations) స్థూలంగా వివరించినా భాషలో వీటి స్థానాన్ని, ఉపయోగాన్ని గురించి మరింతగా పరిశీలించాలి. రెండవ విభాగంలో జాతీయాలు, సామెతల అనువాద విధానాలను వివరించాను. ఈ రెండింటికీ ఉన్న సామాన్య లక్షణాల కారణంగా రెండింటి అనువాద విధానాలు కూడా ఒకే రకంగా ఉన్నాయి. అయితే రెండింటి అనువాదంలో వచ్చే సమస్యలలో కొంత తేడా ఉంది. ఆలంకారికత, సాంస్కృతికత, ప్రాంతీయత జాతీయాలు, సామెతల అనువాదంలోని సామాన్య సమస్యలు కాగా పదబంధ లక్షణం జాతీయాల అనువాదానికీ, ప్రాస కలిగి ఉండడం సామెతల అనువాదానికీ ప్రత్యేకించినవి. ఆలంకారికత జాతీయాలు, సామెతలు ఏర్పడే సందర్భంలో ఉన్నా క్రమంగా వాడుకలో నలిగి వీటికి నిశ్చితమైన అర్థాలు ఏర్పడతాయి. అందువల్లనే ఆలంకారికతను జాతీయాలు, సామెతల అనువాదంలో ఒక సమస్యగా కొంతమంది అనువాదకులు అంగీకరించరు. జాతీయాలు, సామెతల అనువాదంలో వాడే 1. మూల భాషా జాతీయాలు, సామెతలకు లక్ష్యభాషలో రూపసామ్య లేదా భావసామ్య జాతీయాలను వాడడం, 2. భావానువాదం, 3. పదానువాదం, 4. తొలగింపు అన్న విధానాలను వివరించాను. తొలగింపును ఒక అనువాద విధానంగా పరిగణించడం ఎంత వరకు సబబు అన్న విషయాన్ని లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

మూడవ అధ్యాయం, మొదటి విభాగంలో కన్యాశుల్కానికి వెల్చేరు నారాయణరావు చేసిన ఇంగ్లీషు అనువాదం Girls for Sale గురించి వివరించాను. నారాయణరావుగారి అభిప్రాయం ప్రకారం గురజాడ సామాజిక దృక్పథాన్ని ఇంత వరకూ ఎవరూ సరిగా అర్థం చేసుకోలేదు. దానికిగల కారణాలను ఆయన అనువాద కన్యాశుల్కం చివరలో వివరించారు. ఈ వివరణలో ఇచ్చిన కొన్ని కారణాలు సహేతుకతకు దూరంగా ఉన్నాయి. వెల్చేరువారి అనువాదం ముఖ్యంగా అమెరికను ఇంగ్లీషును అనుసరించింది. అయినా కూడా తెలుగులో కన్యాశుల్కం చదివిన లేదా భారతీయ సంస్కృతితో పరిచయం ఉన్న పాఠకులకు ఈ అనువాదం సులభంగానే అర్థం అవుతుంది. రెండవ విభాగంలో Girls for Saleలో జాతీయాలు, సామెతలను

అనువదించిన విధానాలను పరిశీలించాను. నారాయణరావుగారు జాతీయాలను a.జాతీయం - జాతీయం, b.భావానువాదం, c.పదానువాదం, d. జాతీయాలు - పదబంధ క్రియలు, e. తొలగింపు అన్న పద్ధతుల్లోనూ, సామెతలను ప్రధానంగా a.సామెత - సామెత, b.భావానువాదం, c.పదానువాదం అన్న మూడు పద్ధతుల్లోనూ అనువదించారు. అన్ని విధానాలనూ ఉదాహరణలతో విశ్లేషించాను. జాతీయాలు, సామెతలు రెండింటి అనువాదాల్లోనూ భావానువాదమే ఎక్కువగా చేశారు. దీనికి కారణం సారూప్యతలు గల జాతీయాలు, సామెతలు భిన్న సంస్కృతులకు చెందిన భాషల మధ్య లభించడం కష్టంగా చెప్పవచ్చు. కానీ జాతీయాలు, సామెతల వాడకం గురజాడ కన్యాశుల్కానికి వన్నె తెచ్చిన అంశాలలో ఒకటి. అటువంటి అంశంపై అనువాదకుడు మరికొంత శ్రద్ధ పెట్టి వుంటే బాగుండేది. కొన్ని అనువాదాలు తెలుగు కన్యాశుల్కంలోని అర్థాన్ని అందించలేదు, మరికొన్ని విపరీతార్థాలను అందించాయి.

నాల్గవ అధ్యాయం మొదటి విభాగంలో కన్యాశుల్కం నాటకానికి ఎమ్. బి. వి. ఎ. ఆర్. శర్మగారు చేసిన హిందీ అనువాదం కన్యాశుల్క్ ను గురించి వివరించాను. శర్మగారి అనువాదం హిందీ భాషకు సహజంగా ఉన్నా, కొన్ని చోట్ల పాదసూచికలు ఇవ్వకపోవడం వల్ల నేరుగా హిందీలో చదివేవారికి అర్థావగాహనలో కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. రెండవ విభాగంలో కన్యాశుల్క్ లో జాతీయాలు, సామెతలను అనువదించిన విధానాలను పరిశీలించాను. శర్మగారు జాతీయాలను a.జాతీయం - జాతీయం, b.భావానువాదం, c.పదానువాదం, d. తొలగింపు అన్న నాల్గు పద్ధతుల్లోనూ, సామెతలను a.సామెత - సామెత, b.భావానువాదం, c.పదానువాదం, d. తొలగింపు అన్న నాల్గు పద్ధతుల్లోనూ అనువదించారు. ఇంగ్లీషు అనువాదంతో పోల్చితే హిందీ అనువాదంలో సమానార్థక జాతీయాలు, సామెతలు ఎక్కువగా కనిపిస్తాయి. ఈ రెండు భాషల మధ్య జన్యజనక సంబంధాలు లేకపోయినా, ప్రాదేశికంగా దగ్గరగా ఉండడం, సంస్కృతీ వినిమయం వంటి అంశాలు సమానార్థక జాతీయాలు, సామెతలు ఎక్కువగా కనిపించడానికి కారణం. భావానువాదం, తొలగింపు విధానాలను పరిశీలించినపుడు సమానార్థక రూపాలు మరికొన్ని చేర్చగల అవకాశం కనిపించింది.

అనువదించే ప్రతి అంశంపై అనువాదకుడు శ్రద్ధ తీసుకోవడం ముఖ్యమైనా కొన్ని సార్లు ఈ విధానం ఆలస్యానికి, అనువాదంలో నాణ్యత తగ్గడానికి కారణం అవుతుంది. అనువాదకునికి కొన్ని ప్రత్యేక సాధనాలను అందించడం ద్వారా అతడి శ్రమను తగ్గించి, ఇతర అంశాలపై మరింతగా దృష్టి కేంద్రీకరించే అవకాశం కలిగించవచ్చు. అటువంటి సాధనాలలో ఒకటి ద్విభాషా నిఘంటువులు. జాతీయాలు, సామెతలకు సంబంధించి (సారూప్య) సమానార్థక జాతీయాలు, సామెతలను అందించగల ద్విభాషా నిఘంటువులను ఏర్పరుచుకోవడం వల్ల తొలగింపు వంటి పద్ధతిని కొంత వరకు తగ్గించవచ్చు. ప్రస్తుత పరిశీలన కూడా ఇదే అంశాన్ని సూచిస్తుంది. ఈ అంశంలో కొంత పరిశోధన జరిగినా ఇంకా ఎన్నో పరిశోధనలు, నిఘంటు నిర్మాణాలు జరగవలసి ఉంది.

# అనుబంధం

## కన్యాశుల్కం నాటకం – జాతీయాలు, సామెతలు

### కన్యాశుల్కం నాటకం – జాతీయాలు:

ప్రథమాంకం, ఒకటవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 1. | పప్పువుడకదు | నీవేమీ చేయలేవు, నీ సంగతి నాకు తెలుసు, నేను చెప్పింది చేయి అనడం |
| 2. | దేహశుద్ధి | బాగా కొట్టడం |
| 3. | బిచాణా యెత్తి వేయడం | సామాన్లతో సహా ఒక చోటు నుండి వెళ్ళిపోవడం |
| 4. | వుడాయించడం | పారిపోవడం |
| 5. | తప్పుల తడక | అన్నీ తప్పులతో ఉన్నది |
| 6. | కడుపుడుకు | అసూయ |
| 7. | పాపాన్న పోవడం | నాశనం కావడం, చేసిన తప్పుకు శిక్ష అనుభవించడం |
| 8. | డంగయిపోవడం | ఆశ్చర్యపోవడం |
| 9. | వళ్ళు మండడం | కోపం రావడం |
| 10. | తఢాకా తీయడం | బాగా  కొట్టడం |
| 11. | చమ్డాలెక్కగొట్టడం | బాగా  కొట్టడం |
| 12. | యాకరువు పెట్టడం | వేగంగా చెప్పడం, వల్లె వేయడం |
| 13. | అణాపైసల్తో సహా | మొత్తం డబ్బు |
| 14. | నిల్చున్నపాట్న | వెంటనే |



==================================================================
Language in India www.languageinindia.com ISSN 1930-2940 19:6 June 2019
AVVK CHAITANYA
A Study of Idioms and Proverbs Translation in *Kanyasulakm* Drama
(From English and Hindi Translations) – M.Phil. Dissertation in Telugu

15. ఏకేయడం కోపం తీరే వరకూ తిట్టడం

## ప్రథమాంకం, రెండవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 17. | చెవిని పెట్టడం | వినడం |
| 18. | వుంచుకోవడం | పెళ్ళి కాకుండానే సంసారం చేయడానికి మనిషిని ఏర్పాటుచేసుకోవడం |
| 19. | లేవదీసుకు వెళ్ళడం | ప్రేమికుడు తన ప్రియురాలిని తీసుకుని పారిపోవడం |
| 20. | కోన్కిసాహేగాడు | స్నేహితులు, బంధువులు ఎవరూ లేనివాడు |
| 21. | బొట్లేరు ముక్కలు | దోషాలతో కూడిన ఇంగ్లీషు [తమిళ ప్రాంతంలోని బ్రిటీషు అధికారుల వంటవారి వల్ల ఏర్పడింది.] |
| 22. | దప్పికక్కి చేరడం | తిండి కోసం ఒకరిని ఆశ్రయించడం |
| 23. | అరవచాకిరీ | ఒళ్ళు అలిసేలా పనిచేయడం [అరవలు బాగా పనిచేస్తారనా, లేక వొకప్పుడు తెలుగువారి పాలన క్రిందవున్నప్పుడు అరవవాళ్ళ చేత చేయించుకున్న చాకిరీ అనా? ఎట్లా వచ్చిందో మరి? నెల్లూరు వైపు అరవ అయ్యంగార్ల బ్రాహ్మలు కొందరు చేయించుకునే సర్వాంగ క్షవరానికి 'అరవ |

| | | |
|---|---|---|
| | | చాకిరీ' అని కూడా అంటారని నేలటూరి పార్థసారథయ్యంగారు, హాలికుడూ చెప్తుంటారు. (బం. గో. రె. 262)]. |
| 24. | తెగతెంపులు | అన్ని సంబంధాలు వదులు కోవడం |
| 25. | డబ్బు కక్కుర్తి | పిసినారితనం |
| 26. | విజయం చెయ్యడం | రావడం లేదా వెళ్ళడం |
| 27. | కర్ణ పిశాచి | ఎదుటివారి మనసులో ఏముందో తెలుసుకొనే విద్య |
| 28. | మైల పడడం | ఋతుస్నాత కావడం |
| 29. | తలంటుకోవడం | తలస్నానం చేయడం |
| 30. | చాడీకోర్ కబుర్లు | చాడీలు లేదా పితూరీలు చెప్పడం |
| 31. | పెట్టి పుట్టడం | పుట్టుకతోనే ధనవంతులు కావడం |
| 32. | గోతాలు కొట్టడం | లేని గొప్పలు చెప్పడం |
| 33. | తప్పటడుగు | పొరపాటు, పిల్లలు చిన్నతనంలో తడబడుతూ వేసే అడుగులు |
| 34. | గుటుక్కుమనడం | చనిపోవడం |
| 35. | తఢాకా చూడ్డం | సామర్థ్యం చూపడం |
| 36. | తెల్లపోవడం | ఆశ్చర్యపోవడం |
| 37. | కన్యాదానం | పెళ్ళి |
| 38. | దొబ్బడం | దొంగతనం, కాజేయడం |

| | | |
|---|---|---|
| | | [కొన్ని ప్రాంతాల్లో ఈ మాటకు నెట్టడం అని అర్థం ఉంది] |
| 39. | జొరబడ్డం | బలవంతంగా ప్రవేశించడం |
| 40. | దెబ్బకి దెబ్బ తీయడం | పగ తీర్చుకోవడం |

## ద్వితీయాంకం, ఒకటవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 1. | కళ్ళు కాయలు కాయడం | ఎదురు చూచు |
| 2. | కడతేరిపోవడం | చనిపోవడం |
| 3. | ముందూ వెనకా చూడ్డం | బాగా ఆలోచించడం |
| 4. | చెవికోసుకోవడం | వినేందుకు ఆసక్తి చూపడం |
| 5. | ముక్క అబ్బడం | చదువు రావడం |
| 6. | కడుపులో పెట్టుకోవడం | శ్రద్ధగా చూడడం లేదా రహస్యం దాచడం |
| 7. | టోపీ వ్యవహారం | మోసపూరిత వ్యవహారం [పూర్వకాలంలో డేగకు టోపీ పెట్టి, మొఖానికి ముసుగు వంటిది, కళ్ళు కనపడకుండా గంత గట్టి పక్షులను వేటకు పంపే పద్ధతి నుండి ఈ జాతీయం వచ్చింది.] |
| 8. | మంచం మీంచి దించెయ్యడం | చావుకు దగ్గరగా ఉండడం |
| 9. | అవకతవక | అసమర్థపు లేదా తప్పుడు |
| 10. | తోవపెట్టడం | వెనక్కు పంపించడం, వెళ్ళగొట్టడం |

| | | |
|---|---|---|
| 11. | చిర్రూకొర్రూ మనడం | కోపంతో అరవడం |
| 12. | నుయ్యో, గొయ్యో చూసుకుంటాను | చనిపోతానని చెప్పడం |
| 13. | రొమ్ముమీద కుంపటి | తెచ్చిపెట్టుకున్న బాధ |
| 14. | చర్మం చెప్పులు కుట్టి ఇవ్వడం | కృతజ్ఞత తెలియజేయడం |
| 15. | కత్తీ కఠారు నూరడం | సిద్ధం కావడం, పూనుకోవడం |
| 16. | బ్రహ్మభేద్యంగా వుండడం | అర్థం కాకుండా ఉండడం |
| 17. | తల చెడడం | భర్త చనిపోవడం, విధవ కావడం |
| 18. | ఊసుపోకపోవడం | ఏమీ తోచక పోవడం |
| 19. | తలపెంట్రుక వాసిలో | కొద్దిలో |

## ద్వితీయాంకం, రెండవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 20. | రాచకార్యం | ముఖ్యమైన పని |
| 21. | పీక తెగడం | చని పోవడం |

## ద్వితీయాంకం, మూడవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 23. | పోకెట్లో వేయడం | బుట్టలో వేయడం |
| 25. | కత్తు కలపడం | స్నేహం చేయడం |

| | | |
|---|---|---|
| 26. | తిరుపతి మంగలాడి క్షవరం | అసంపూర్తి పని చేయడం |
| 27. | ఇల్లు గుల్ల చేయడం | బాగా ఖర్చు చేయడం |
| 28. | బంగారు పిచ్చిక | డబ్బున్నవాడు |
| 29. | బాల్చీ తన్నేయడం | చనిపోవడం |
| 30. | ధుమ ధుమ లాడడం | కోపంగా ఉండడం |
| 31. | దేవులాడడం | అర్థించడం, దైన్యంతో యాచించడం |
| 32. | ముక్కునులిపి | బలవంతంగా |

## తృతీయాంకం, ఒకటవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 1. | జుట్లు ముడేసి బతకడం | తగవులు పెట్టి జీవించడం |
| 2. | గుండె రెండు చెక్కలవడం | బాధపడడం |
| 3. | ఉద్యోగ ధర్మం | పనిపట్ల నిబద్ధత |
| 4. | సత్యకాలపుది | అమాయకురాలు |
| 5. | విశ్వప్రయత్నం | గట్టి ప్రయత్నం |
| 6. | మోటసరసం | దెబ్బలు వంటివి కలిగిన సరసం |
| 7. | పీకల మీదికి తేవడం | ప్రమాద స్థితికి లేదా ప్రాణాపాయ స్థితికి తేవడం |

| | | |
|---|---|---|
| 8. | ఆటకట్టడం | పని పూర్తిచేయడం |
| 9. | టోపీ వేయడం | మోసగించడం |

## <u>తృతీయాంకం, రెండవ స్థలం</u>

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 10. | వొడ్డుకాయడం | సమస్య నుండి రక్షించడం |
| 11. | వొగటివేషం | మారువేషం |
| 12. | యటామొటీగా వుండడం | డబ్బు లేక ఇబ్బంది పడడం |
| 13. | పైనుండడం | వేరే ప్రాంతంలో ఉండడం |
| 14. | ఉద్వాసన చెప్పడం | స్థాన భ్రంశం చేయడం, పని నుండి తొలగించడం |
| 15. | ఋజాలు వొంగడం | వొగడ్డకు లొంగడం |
| 16. | నంగనాచి | పైకి మంచిగా కనిపిస్తూ వంచించేది |
| 17. | చంకలు గుద్దుకుని | ఆనందంగా |
| 18. | ప్రాణం తినడం | ఒత్తిడి చేయడం |
| 19. | మాట అడుగుదాటకపోవడం | చెప్పిన మాట వినడం |
| 20. | పప్పులేని పులగం | ఒకరి ప్రమేయం లేకుండా ఏమీ జరగదని చెప్పడం |
| 21. | చక్రం అడ్డేయడం | సమస్య నుండి కాపాడడం |

| | | |
|---|---|---|
| 22. | మించిపోవడం | ఆలస్యం కావడం, చేయిదాటి పోవడం |
| 23. | తాతలు దిగిరావడం | అధిక శ్రమతో పనిచేయడం |
| 24. | నాలుక్కాలాలు చల్లగా వుండడం | ఎల్లప్పుడు సుఖంగా ఉండడం |
| 25. | గ్రంథం నడిపించడం | కోర్టు కేసు నడిపించడం |
| 26. | కొసచూడడం | పరిణామం లేదా ఫలితం తెలుసుకోవడం |
| 27. | అంటగాగి వుండడం | ఎప్పుడు ఒకరి వెంట ఉండడం |
| 28. | పతకం తిరగాలి | విషయాన్ని మార్చివేయడం |
| 29. | కట్టుదప్పడం | నీతి తప్పడం, చెడు నడవడిక |
| 30. | పాపపుసొమ్ము | చెడ్డ పనులు చేసి సంపాదించిన డబ్బు |
| 31. | భీష్మించుకూచ్చోడం | పట్టుపట్టడం, మొండిగా, పట్టుదలగా |
| 32. | చేపట్టడం | పెళ్ళి చేసుకోవడం |

## <u>తృతీయాంకం, మూడవ స్థలం</u>

| **S. No.** | **జాతీయం** | **అర్థం** |
|---|---|---|
| 33. | గుడ్డిగవ్వంత | ఏమీ విలువ లేదు |
| 34. | చెడగొట్టడం | పాడు చేయడం |



================================================================
Language in India www.languageinindia.com ISSN 1930-2940 19:6 June 2019
AVVK CHAITANYA
A Study of Idioms and Proverbs Translation in *Kanyasulakm* Drama
(From English and Hindi Translations) – M.Phil. Dissertation in Telugu

| | | |
|---|---|---|
| 35. | బహిష్కారం | వెలివేయడం |
| 36. | మిన్నుముట్టడం | బాగా వ్యాప్తి లేదా ప్రచారం పొందడం |
| 37. | సత్య హరిశ్చంద్రుడు | అబద్ధాలకోరు |
| 38. | బుద్ధి దాట్లేయడం | బుద్ధి తక్కువ పనులు లేదా చెడు పనులు చేయడం |
| 39. | బుర్రకెక్కించడం | అర్థమయ్యేట్లు చెప్పడం |
| 40. | పాచిక పారడం | అనుకొన్నది జరగడం |
| 41. | హృదయం కరిగిపోవడం | బాధపడడం |
| 42. | పునిస్త్రీలు | పెళ్ళైన ఆడవారు |
| 43. | కుమ్మక్కు వుండడం | సహాయం చేయడం |

## <u>తృతీయాంకం, నాల్గవ స్థలం</u>

| **S. No.** | **<u>జాతీయం</u>** | **<u>అర్థం</u>** |
|---|---|---|
| 44. | బ్రహ్మరథం పట్టడం | ఘనంగా స్వాగతించడం |
| 45. | నెత్తికెక్కకపోవడం | అర్థం కాకపోవడం |
| 46. | కర్రుచ్చుకోవడం | కొట్టడం |
| 47. | ఏకాకి | ఎవరూ లేని వాడు, పెళ్ళికానివాడు |

| | | |
|---|---|---|
| 48. | మనసు పట్టలేకపోవడం | తట్టుకోలేకపోవడం, ఆలస్యం భరించలేకపోవడం |
| 49. | మాట తోసేయడం | మాట వనకపోవడం |
| 50. | విర్రవీగడం | అహంకారంతో ప్రవర్తించడం |
| 51. | కుందనపు బొమ్మ | అందమైన అమ్మాయి |
| 52. | మాటవరసకి | సంగతి తెలిసేందుకు, విషయం వివరంగా చెప్పడం |
| 53. | తన్ని తగలేయడం | బాగా కొట్టి బయటికి నెట్టడం |
| 54. | బూజెక్కించడం | పట్టించుకోక పోవడం |

## చతుర్థాంకం, ఒకటవ స్థలం

| **S. No.** | **జాతీయం** | **అర్థం** |
|---|---|---|
| 1. | ఫెళఫెళ లాడించడం | అట్టహాసంగా |
| 2. | మాటచెల్లించడం | ఇచ్చిన మాటను నెరవేర్చడం |
| 3. | కీడెంచి మేలెంచడం | బాగా ఆలోచించి చేయడం |
| 4. | చెయిముట్టు సరసం | మోటు సరసం |
| 5. | పైలా పచ్చీసు | యవ్వనం |
| 6. | ప్రాణాలు కొరకడం | వేధించడం, బాధించడం |
| 7. | కట్టిపెట్టడం | ఆపడం, నిలుపుదల చేయడం |

| | | |
|---|---|---|
| 8. | ఏకవచన ప్రయోగం | గౌరవం లేకుండా మాట్లాడడం |
| 9. | ఒక యింటివారు కావడం | పెళ్ళి చేసుకుని స్థిరపడడం |
| 10. | కన్నుల పండుగ | ఆనందం, సంతృప్తి |
| 11. | మించిపోవడం | ఆలస్యం కావడం |
| 12. | ముడిపెట్టడం | పెళ్ళి చేయడం |
| 13. | పోగవడం | ఒకచోటికి చేరడం |
| 14. | అగ్గెత్తుకురావడం | కోపం రావడం |
| 15. | గుటుక్కుమనడం | చనిపోవడం |
| 16. | కరరావుడు చుట్టడం | ఉన్నదంతా ఖర్చు చేసేయడం |
| 17. | రంకుమొగుడు | విటుడు |
| 18. | అంటగట్టడం | వదిలించుకోవడం, అమ్మివేయడం |
| 19. | పుట్టి ములిగిపోవడం | ప్రమాదంలో పడడం |
| 20. | కన్నేయడం | ప్రేమించడం |
| 21. | ఘంటాపథంగా చెప్పడం | జంకు బొంకు లేకుండా చెప్పడం |
| 22. | మంగళ స్నానాలు | పెళ్ళి సమయంలో చేసే స్నానాలు |
| 23. | వొళ్ళెరగకపోవడం | స్వాధీనం తప్పడం |
| 24. | డబడబలాడించేయడం | తొందరగా, కొద్ది ఖర్చుతో చేయడం |

## చతుర్థాంకం, రెండవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 25. | నెత్తిమీద వేసుకోవడం | అభిమానించడం, అతి మర్యాద చేయడం |

## చతుర్థాంకం, మూడవ స్థలం

| | | |
|---|---|---|
| 26. | గావుకేకలు | బాగా అరవడం |

## చతుర్థాంకం, నాల్గవ స్థలం

| | | |
|---|---|---|
| 27. | కాళ్ళు పీక్కురావడం | కాళ్ళ నొప్పులు |
| 28. | కూనిరాగం | చిన్న రాగం |
| 29. | గోతాలుకోయడం | గొప్పలు చెప్పుకోవడం |
| 30. | టోపీ అల్లడం | మోసం చేయడం |
| 31. | పేలుడుగాయ | బాగా మాట్లాడే వ్యక్తి |

## చతుర్థాంకం, ఐదవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 32. | బకధ్యానం | దొంగ జపం |
| 33. | ఒక ఆకు ఎక్కువ చదువుకున్నట్టు | తెలివి మీరి ఉండడం, ఎక్కువ తెలివితో ఉండడం |
| 34. | కంటనీరు పెట్టడం | ఏడవడం |

| | | |
|---|---|---|
| 35. | మనసు కరగడం | జాలి పడడం, బాధ పడడం |
| 36. | అరవ చాకిరీ | ఎక్కువగా పనిచేయడం |
| 37. | కట్టుగా వుండడం | ఐక్యంగా ఉండడం |
| 38. | కాలుజారడం | పొరపాటు చేయడం, తప్పు చేయడం |
| 39. | కాలతన్నడం | వద్దని చెప్పడం |
| 40. | బతుకు బుగ్గి చేయడం | జీవితం నాశనం చేయడం |
| 41. | వెళ్ళిపోయిరావడం | లేచిపోవడం |
| 42. | వాకిట వుండడం | ఋతుస్నాత అయి ఉండడం |
| 43. | ఆడుతూ పాడుతూ | ఆనందంగా |
| 44. | నెత్తీ నోరూ కొట్టుకోవడం | బాధ పడడం, ఆక్రోశించడం |

## పంచమాంకం, ఒకటవ స్థలం

| **S. No.** | **జాతీయం** | **అర్థం** |
|---|---|---|
| 1. | వెనకేసుకు మాట్లాడ్డం | సమర్థించడం |
| 2. | నోట్లో గడ్డిపెట్టడం | బుద్ధి చెప్పడం |
| 3. | కళ్ళుగప్పడం | మోసం చేయడం |
| 4. | తంబళ అనుమానం | ఆధారం లేని అనుమానం |
| 5. | బెడిసిగొట్టడం | వ్యతిరేకం కావడం |
| 6. | ఇల్లుతినేయడం | ఉన్నదంతా ఖర్చు చేయడం |

| | | |
|---|---|---|
| 7. | విరగడైపోవడం | వదిలిపోవడం |
| 8. | నక్కవినయాలు | మోసపు వినయం, అతి వినయం |
| 9. | గుండుగొమ్ముల అనుమానం | |
| 10. | చెయిజేసుకోవడం | కొట్టడం |

## పంచమాంకం, రెండవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 11. | కుదేలెట్టడం | ఉన్నదంతా తనఖా పెట్టడం |
| 12. | లంకకే రాజా | గెలిచిన వాడు |
| 13. | బుల బులాగా కలపడం | పైపైన కలపడం |
| 14. | తోలుచేయి | దురదృష్టపు చేయి |
| 15. | ఇనపచేయి | దురదృష్టపు చేయి |
| 16. | శని విరగడైపోవడం | శని వదలడం, దురదృష్టానికి దూరం కావడం |
| 17. | మనసు చివుక్కుమనడం | బాధ పడడం |
| 18. | వుక్కిరిబిక్కిరి | ఊపిరి ఆడకపోవడం |
| 19. | మేలుకొలుపు | నిద్రలేపేందుకు పాడే పాట |

| | | |
|---|---|---|
| | | [దేవాలయాలలో సుప్రభాత సమయంలో పాడతారు] |
| 20. | నంగనాచి | పైకి మంచి దానిలా కనిపిస్తూ మోసపుచ్చేది |

<u>పంచమాంకం, మూడవ స్థలం</u>

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 21. | పెద్దమనిషవడం | రజస్వల కావడం |
| 22. | కడతేర్చడం | ముగించేయడం, చంపడం |
| 23. | పోయేకాలం | చనిపోయే సమయం |
| 24. | భీష్మించుకు కూచోడం | పట్టు పట్టడం, మొండిగా వాదించడం |
| 25. | యెగరేసుకుపోవడం | లేవదీసుకు వెళ్ళడం |
| 26. | ఇల్లు గుల్లచేయడం | ఉన్నదంతా ఖర్చు చేయడం |
| 27. | పనిపట్టడం | కసి తీర్చుకోవడం, దండించడం |
| 28. | పాలుపోకపోవడం | ఏమి చేయాలో తెలియ పోవడం, తికమకగా ఉండడం |

## పంచమాంకం, నాల్గవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 29. | సుక్కేసేవాళ్ళు | మద్యం తాగేవారు |
| 30. | పరమపదించడం | చనిపోవడం |
| 31. | రండాగర్భాలు | అక్రమ సంబంధాల వల్ల వచ్చే గర్భాలు |
| 32. | చెయ్యి తడవ్వడం | లంచం ఇవ్వడం |
| 33. | కళ్ళకు కట్టినట్టు కనపడ్డం | కళ్ళముందే జరిగినట్టు కనపడడం |

## పంచమాంకం, ఐదవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 34. | తాళం పట్టడం | కసి తీర్చుకోవడం, దండించడం |
| 35. | ఆకాశరామన్న | సంతకం లేకుండా ఉత్తరాలు రాసేవాడు, ఊరు పేరు లేని మనిషి |

## పంచమాంకం, ఆరవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|

| | | |
|---|---|---|
| 36. | బుద్ధితక్కువచేత | తెలివి తక్కువగా |
| 37. | దిగదుడుపుకూడు | దిష్టి తీయడానికి వాడిన ఆహారం |
| 38. | సొమ్ముతగలెట్టడం | డబ్బు వృథాగా చర్చు చేయడం |
| 39. | మాట నిలబెట్టుకోవడం | ఇచ్చిన మాటను పాటించడం |

## <u>షష్ఠాంకం, ఒకటవ స్థలం</u>

| S. No. | <u>జాతీయం</u> | <u>అర్థం</u> |
|---|---|---|
| 1. | దయచెయ్యడం | ఇవ్వడం |

## <u>షష్ఠాంకం, రెండవ స్థలం</u>

| S. No. | <u>జాతీయం</u> | <u>అర్థం</u> |
|---|---|---|
| 2. | ఆరితేరడం | బాగా అనుభవం సంపాయించడం |
| 3. | ముక్క తగిలించడం | కోర్టులో కేసు వేయడం |
| 4. | మించిపోవడం | ఆలస్యం కావడం |

## షష్ఠాంకం, మూడవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 9. | వుడాయించడం | పారిపోవడం |
| 10. | చిత్తగించడం | పరిశీలించడం |
| 11. | సమాధానం లేదు | బాధ్యత లేదు |

## షష్ఠాంకం, నాల్గవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 12. | కాని తిరుగులు | చెడు తిరుగుళ్ళు, చెడు నడత |
| 13. | చక్రం అడ్డువేయడం | సమస్య నుండి కాపాడడం |
| 14. | గుండె నీరైపోవడం | బాధ పడడం |
| 15. | చెవినిపెట్టడం | వినడం, అంగీకరించడం |
| 16. | తాడుతెగడం | వైధవ్యం ప్రాప్తించడం, చనిపోవడం |
| 17. | చెవొగ్గడం | జాగ్రత్తగా వినడం |
| 18. | కర్కోటకుడు | జాలి, దయ లేనివాడు |
| 19. | హృదయం కరగడం | బాధ పడడం |

## షష్ఠాంకం, ఐదవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 20. | నెత్తిన కొట్టడం | ఇచ్చి వేయడం |

| | | |
|---|---|---|
| 21. | మెడకి చుట్టుకోవడం | లేనివి మీదబడడం, తగుల్కోవడం |

## షష్ఠాంకం, ఆరవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 22. | మఠప్రవేశం | జైలుకి వెళ్ళడం |
| 23. | చెవిలో గూడు కట్టుకుని చెప్పడం | పదే పదే చెప్పడం |
| 24. | చేతికి యెమిక లేకపోవడం | విరివిగా దానం చేయడం |
| 25. | తిలోదకాలు | నువ్వుల నీళ్ళు, సంబంధం తెపోయిందని చెప్పడం [చనిపోయిన వారి కర్మకాండ సమయంలో వారికి తిలోదకాలు వదలడం హిందూ మత సంప్రదాయం.] |
| 26. | విజయం చెయ్యడం | రావడం |
| 27. | కంట్లో బుగ్గిపోయడం | మోసం చేయడం |

## షష్ఠాంకం, ఏడవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 28. | గ్రంథం నడపడం | కోర్టులో కేసు నడపడం |

## సప్తమాంకం, ఒకటవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 1. | సదావృత్తి | |
| 2. | దయచెయ్యడం | వెళ్ళడం |
| 3. | తాగి పేలడం | మద్యం తాగిన మత్తులో మాట్లాడ్డం |
| 4. | పీకల మీదికి రావడం | ప్రమాద స్థితికి రావడం |
| 5. | నాలుగు రాళ్ళు తడువుకోవడం | లంచం తీసుకోవడం |
| 6. | పతకం తిరిగిపోవడం | సన్నివేశం మారిపోవడం |

## సప్తమాంకం, రెండవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 7. | పరంపదం వేంచేయడం | చనిపోవడం |
| 8. | లేవదీసుకు వెళ్ళడం | ప్రియుడు ప్రియురాలిని తీసుకుని పారిపోవడం |
| 9. | గడ్డి తినడం | లంచం తీసుకోవడం |
| 10. | అడ్డంగా తిరగడం | ఫలితం వ్యతిరేకం కావడం |
| 11. | కొంపతీయడం | నాశనం చేయడం |

## సప్తమాంకం, మూడవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
| --- | --- | --- |
| 12. | చేతులు, కాళ్ళు ఆడకపోవడం | ఏమీ చేయలేని అయోమయ స్థితి |
| 13. | ప్రాణం యెగిరిపోవడం | చనిపోవడం |
| 14. | నెత్తికొట్టడం | ప్రమాణం చేయడం, ఒట్టు వేయడం |

## సప్తమాంకం, నాల్గవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
| --- | --- | --- |
| 15. | నీళ్ళధార | శాస్వతంగా వదులుకోవడం |
| 16. | మీదపడి యేడవడం | నిందించడం, అడగడం |

## సప్తమాంకం, ఐదవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
| --- | --- | --- |
| 17. | ఉత్తరగతి | మరణానంతర గతి |
| 18. | గొలికి ఇవ్వడం | రాసి ఇవ్వడం |
| 19. | గడ్డితినడం | లంచం తీసుకోవడం |
| 20. | యెత్తిపెట్టడం | దాచి పెట్టడం |
| 21. | శల్యసారథ్యం | తెలిసి అన్యాయం చేయడం |

| | | |
|---|---|---|
| 22. | తగులుకు పోవడం | లేవదీసుకుపోవడం |
| 23. | తిరగేసి కొట్టడం | అబద్ధాలు చెప్పడం |
| 24. | తేలగొట్టడం | పనికిరాకుండా చేయడం, నాశనం చేయడం |
| 25. | చర్మం చెప్పులుకుట్టి ఇవ్వడం | కృతజ్ఞత చూయించడం |
| 26. | మాటవరసకి | సంగతి తెలిసేందుకు విషయం వివరంగా చెప్పడం |
| 27. | వొడ్డెక్కడం | సమస్య నుండి బయటపడడం |
| 28. | నీళ్ళుకారించేయడం | బలహీన పరచడం |

## సప్తమాంకం, ఆరవ స్థలం

| S. No. | జాతీయం | అర్థం |
|---|---|---|
| 29. | వొడిగట్టడం | చెడ్డపని చేయడం |
| 30. | వొళ్ళుమరవడం | తెలివి లేదా ఆలోచన లేకుండా |
| 31. | కట్టుదిట్టమైనవాడు | బలమైనవాడు, సంపన్నుడు |
| 32. | శెలవివ్వడం | చెప్పడం |
| 33. | వుంచుకోవడం | పెళ్ళికాకుండానే చేసే సంసారం |
| 34. | గండగత్తెర | మధ్యలోకి లాగడం |
| 35. | తునితగవు | తప్పించుకునే మార్గం |
| 36. | తెల్లబియ్యం, పాటిమానికా | సులభం అని చెప్పడం |
| 37. | యెత్తుయెత్తడం | వ్యూహం లేదా ఉచ్చులు పన్నడం, పన్నాగం |

| | | |
|---|---|---|
| 38. | మైమరవడం | ఆదమరిచి, ఒళ్లుమరిచి, తెలివి లేదా ఆలోచన లేకుండా |
| 39. | ఆషాడభూతి | మోసగాడు, ఎలాగైనా చేజిక్కించుకోవాలనుకొనే వ్యక్తి |
| 40. | కథ అడ్డంగా తిరగడం | అనుకొన్న దానికి వ్యతిరేకంగా జరగడం |

## కన్యాశుల్కం నాటకం - సామెతలు:

### ప్రథమాంకం, ఒకటవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 1. | అట్నుంచి నరుక్కురమ్మనడం | ఒక పనిని ఒక పద్ధతిలో చేయడం కంటే వేరే పద్ధతిలో చేయడం మంచిది అనే అర్థంలో ఈ సామెతను వాడుతున్నారు. |
| 2. | నాతో మాట్లాడడవే ఒక ఎడ్యుకేషన్ | ఇది గురజాడ సృష్టి. పండితులతోడి ప్రసంగమే ఒక పాఠం వంటిది అన్న అర్థంలో ఈ మాటను వాడారు. |
| 3. | తలప్రాణం తోకకి రావడం | ఒక పని కోసం బాగా కష్టపడడం అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. |
| 4. | మేక్ హే వైల్ది సన్ షైన్స్ | దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న తెలుగు సామెత దీనికి సమానార్థకం. యూరపులోని చాలా చలి దేశాల్లో సూర్యరశ్మి కొన్ని మాసాలు మాత్రమేఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలోనే పంటలు పండించి, |

| | | |
|---|---|---|
| | | పశుగ్రాసంవంటివి నిల్వ చేసుకుంటారు. దీనిననుసరించే సూర్యుడుండగానే గడ్డి తయారు చేసుకో అన్న ఈ సామెత తయారయింది. |

## ప్రథమాంకం, రెండవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 5. | లోకవంతా కోడై కూయడం | ఒకే విషయాన్ని గురించి చుట్టుపక్కల వారంతా మాట్లాడుకుంటున్నారు అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. |
| 6. | దెబ్బకి దెబ్బ తీయడం | పగ తీర్చుకోవడం, ఒకరు చేసిన మోసానికి లేదా అపకారానికి బదులు చెల్లించడం అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. |

## ద్వితీయాంకం, ఒకటవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 1. | పుచ్చకాయల దొంగెవరంటే బుజాలు తడువుకున్నట్టు | తప్పుచేసి దొరికిపోతారనే కంగారును ఈ సామెత గుర్తు చేస్తుంది. |
| 2. | తాంబోలం ఇచ్చేశాను ఇహ తన్నుకు చావండి | ఇది కూడా గురజాడ సృష్టే. నాటకంలో అగ్నిహోత్రావధాన్లు ఈ సామెతను ప్రయోగించాడు. చెయ్యవలసింది చేశేశాను, ఇక మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి. (ఏమీ |

| | | |
|---|---|---|
| | | చేయలేరు) అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. |

## ద్వితీయాంకం, మూడవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 3. | థ్రోయింగ్ పెర్ల్స్ బిఫోర్ స్వైన్ | పంది ముందు ముత్యాలు విసరడం. గాడిదకేం తెల్సు గంధపొడి వాసన అన్నట్లు లేక పంది బురద నీరును మెచ్చుగానీ పన్నీరు మెచ్చునా అన్నట్లు. (బం. గో. రె. 259) |
| 4. | కుంచం నిలువుగా కొలవడానికి వీల్లేనపుడు తిరగేశైనా కొలిస్తే నాలుగ్గింజలు నిలుస్తాయి | లాభసాటి మార్గంలో పని జరగనపుడు కొంత నష్టంతోనైనా సరే పని పూర్తి చేసుకోవడం మంచిది అని ఈ సామెత అర్థం. కుంచం అనేది బియ్యం వంటి ధాన్యాల్ని కొలిచే ఒక పొడవాటి డబ్బా. నాలుగు మానికలు ఒక కుంచము నిండుకు వస్తాయి. |
| 5. | పడు పడు అన్న నా సవితే గానీ పడ్డ నా సవితి లేదంది | రెండో భార్యకు మరో పేరే సవితి. ఇది మాండలిక భాషలో ప్రచురంగా ఉన్న పదం. నిందార్థంలో ఎక్కువగా వాడతారు. ఇక్కడ కూడా నిందార్థంలోనే కనిపిస్తుంది. సలహా ప్రతి ఒక్కరూ ఇచ్చే వారేగాని స్వయంగా పాటించేవారు తక్కువ అని ఈ సామెత అర్థం. |
| 6. | అధికస్య అధిక ఫలం | శ్రమకు తగిన ఫలితం, అర్హతకు తగిన గుర్తింపు అన్న అర్థాల్లో ఈ సామెతను వాడతారు. |

| | | |
|---|---|---|
| 7. | రామాయణంలో పిడకలవేట | ముఖ్యమైన విషయాలను చర్చిస్తున్నపుడు అనవసర విషయాల ప్రసక్తి తేరాదనే అర్థంలో ఈ సామెతను వాడతారు. [రామాయణ కథా కాలక్షేపం రసవత్తరముగా జరుగుచున్న సమయంలో ఎవరో అనవసర ప్రసంగములతో విసిగించగా, ఈసామెత ఏర్పడి ఉండవచ్చును. (రామ నరసయ్య, టి. వి. 2006: 249.), బౌద్ధ వేదముల వంటివి త్రిపీటకాలు వినయపిటకం వగైరాలు. ఆ పీటకాలసారం రామాయణంలో వెతికితే ఎట్లా దొరుకుతుంది? అనే అర్థంలో యిది పుట్టిక్రమేణా భ్రష్టమై వుండొచ్చు(బం. గో. రె. 260). |

## <u>తృతీయాంకం, ఒకటవ స్థలం</u>

| S. No. | <u>సామెత</u> | <u>వివరణ</u> |
|---|---|---|
| 1. | పైకి పటారం లోన లొటారం | పైకి గొప్పగా కనిపిస్తూ లోపల నిస్సారంగా ఉంటుంది. డాబు, దర్పాలతో సంపద లేపపోయినా ఉన్నట్లు నటించడం అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. లొటారం అంటే బొక్క, బిలము, నిస్సారము అని బ్రౌణ్య నిఘంటు అర్థాలు. Big without, empty within (బ్రౌన్, సి. పి. 2012: 670). |
| 2. | చెట్లకి చావ నలుపు మనిషికి చావ తెలుపు | వయసు పెరిగే కొద్దీ అనుభవం, విజ్ఞత, తెలివి వంటివి పెరుగుతాయనే అర్థంలో ఈ సామెతను వాడతారు. చెట్లు పెరిగే కొద్దీ వాటి కాండం |

| | | |
|---|---|---|
| | | నలుపెక్కుతుంది. మనిషి వయసు పెరిగే కొద్దీ అతని జుట్టు తెలుపెక్కుతుంది. చావ చేవకు మాండలిక రూపం. చేవకు సామర్థ్యం, ధైర్యము అన్న అర్థాలున్నాయి (బ్రౌన్, సి. పి. 2012: 268). |
| 3. | చావ చిరిగినా చదరంతని | బలవంతుడి బలం కొంత తగ్గినా నిరంతరం బలహీనంగా ఉండే వాడి కంటే గొప్పవాడే అని ఈ సామెత అర్థం. |
| 4. | వెఱ్ఱి కుదిరింది తలకి రోకలి చుట్టమన్నాట్ట | వెఱ్ఱి అంటే పిచ్చి లేదా బుద్ధి హీనత. పిచ్చివారు తమకి తాము పిచ్చి లేదనే చెప్పుకుంటారు. కానీ వారి మాటల్లో వారిలోని లోపం తెలిసిపోతుంది. ఈ సందర్భంలో ఏర్పడిందే పై సామెత. |
| 5. | పట్టిందల్లా బంగారమవడం | పడిన కష్టానికి ప్రతీసారీ అనుకున్నదానికంటే ఎక్కువ ప్రతిఫలం లభించడం, మొదలు పెట్టిన ప్రతి పనిలోనూ విజయం లభించడం అన్న అర్థాల్లో ఈ సామెతను వాడతారు. |

## తృతీయాంకం, రెండవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 6. | ఆడది మెచ్చిందే అందం | ఆడవారి అందాన్ని మగవారు మెచ్చుకోవడం పెద్ద వింతేమీ కాదు. అది ప్రకృతి ధర్మం. ఆడువారు కూడా మెచ్చుకునే అందం ఉన్న |

| | | |
|---|---|---|
| | | అమ్మాయే నిజమైన అందగత్తె. ఈ భావాన్నే ప్రస్తుత సామెత తెలుపుతుంది. |
| 7. | బుద్ధికి అంతా అసాధ్యవేగాని, డబ్బుకి యక్కడా అసాధ్యం లేదు | మనిషి జీవితంలో డబ్బు ఎంత ప్రాధాన్యాన్ని సంతరించుకుందో తెలిపే సామెత ఇది. డబ్బుంటే ఏమైనా చేయవచ్చనే అర్థంలో ఈ సామెతను వాడతారు. ఈ అర్థంలోనే తెలుగులో 'ధన మూలమిదం జగత్', 'డబ్బు ఉంటే కొండమీది కోతి అయినా దిగి వస్తుంది' వంటి సామెతలు వాడుకలో ఉన్నాయి. |
| 8. | ఉప్పులేకనే ముప్పందం | -------- |
| 9. | అదే పతకవైతే అమ్ముకు బతకనా | తన దగ్గర ఉన్నది విలువైనది అయితే దానిని అమ్ముకునైనా బతుకుతాను అని ఈ సామెత అర్థం. పతకం అనేది బంగారం లేదా విలువైన రత్నాలతో చేసిన బిళ్ళ వంటిది. |

## తృతీయాంకం, మూడవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 10. | టూ బర్డ్స్ ఎట్ వన్ షాట్ | ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న తెలుగు సామెతకు ఆంగ్ల రూపం. ఒకే ప్రయత్నంతో రెండు పనులు సాధించడం అని అర్థం. |
| 11. | తొందరపడి హాజీ సాహేబు తురకల్లో కలిసి పోయినాడన్నట్లు | ముందు ఆలోచన లేకుండా, ముందు, వెనకా చూసుకోకుండా పనులు చేయడాన్ని ఈ సామెత వివరిస్తుంది. హిందువులకు కాశీలా |

| | | |
|---|---|---|
| | | ముస్లిములకు మక్కా పవిత్ర క్షేత్రం. జీవితంలో ఒక్క సారైనా మక్కా సందర్శించాలనేది ముస్లిము మత నియమాలలో ఒకటి. అలా సందర్శించి తిరిగి వచ్చిన వారిని హాజీ అంటారు. |
| 12. | చదవేస్తే వున్న మతి కూడా పోవడం | చదివినవారికి లోకజ్ఞానం తగ్గుతుందని ఈ సామెత అర్థం. చదివినవాడి కంటే చాకలి మేలు అన్న సామెతను కూడా ఈ అర్థంలో వాడతారు. |

## తృతీయాంకం, నాల్గవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 13. | అందరాని పండుకు ఆశించడం | పంచతంత్ర కథల్లోని నక్క- ద్రాక్షపళ్ళు కథను గుర్తుకు తెచ్చే సామెత ఇది. అందని ద్రాక్ష పుల్లన అన్న సామెత కొద్ది రూపాంతరం పొంది ఈ సామెత ఏర్పడింది. |
| 14. | కీడెంచి మేలెంచమన్నారు | ఒక పని చేసే ముందు ఆ పని వల్ల కలిగే లాభ నష్టాలను, పని చేసేప్పుడు ఏర్పడే సమస్యలను ముందుగానే తెలుసుకుని చేయాలని ఈ సామెత అర్థం |

## చతుర్థాంకం, ఒకటవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 1. | మాటలు నేర్చిన శునకాన్ని | ఉసుకో అనేది కుక్కలను ఎదుటివారిపై దాడి చేయమని చెప్పడానికి చేసే ధ్వని. లోకజ్ఞానం |

| | | |
|---|---|---|
| | వేటకు పంపితే, ఉసుకోమంటే ఉసుకోమందిట | లేని పాడిత్యం ఎందుకూ పనికిరాదు. అటువంటి పాండిత్యం ఇంకొకరికి నేర్పడం వల్ల ప్రయోజనం లేదనేది ఈ సామెత అర్థం |
| 2. | మతిలేని మాటా సుతిలేని పాటా అనీ | సుతి అనేది శృతికి వికృతి. ఆలోచించకుండానే చెప్పే సలహా (మాట), శృతి సుభగంగా లేని పాట వ్యర్థమని ఈ సామెత అర్థం. |
| 3. | స్త్రీ బుద్ధి: ప్రళయాంతక: | ఆడవారి బుద్ధి ఆపదలు తెస్తుంది. కనుక వారి సలహాలు పాటించకూడదనే అర్థం ఈ సామెతలో ఉంది. [స్త్రీ స్వభావాన్ని గురించిన మరొక ఆరోపణ ఇది! కష్ట సుఖాలలో ఒకటే మాటగా, ఒకటే బాటగా కలసి నడుస్తామని పెళ్ళినాడు ప్రమాణం చేసిన మగవాడు ఆ తరువాతి కాలంలో తన అర్ధ భాగానికి ఇచ్చిన గౌరవం ఇది! రాముడిని వలచి విఫలం పొంది, సీత మీద అసూయతో గ్రంథం సృష్టించిన శూర్పణఖను మనసులో పెట్టుకుని మనవాళ్ళు ఈ సామెతను వాడుకలోకి తెచ్చుకొని ఉంటారు. కుటుంబ జీవితంలో కలతలు లేవదీసి, సమైక్య జీవనానికి అడ్డుపుల్లలు వేసే ఆడవాళ్ళూ ఉంటారు, మగవాళ్ళూ ఉంటారు. కానీ అందరు ఆడవాళ్ళూ ఏ శూర్పణఖ వంటివారో అని అనుకోవడం అన్యాయం. విద్యతోపాటు వివేకమూ, విద్వత్తుతోపాటు విచక్షణ జ్ఞానమూ పెంచుకొన్న నేటి విదుషికి ఈ సామెత |

| | | |
|---|---|---|
| | | అన్వయించ బోవటం దుస్సాహసమే అవుతుంది. (వేదవతి, సి. 1983: 35)]. |
| 4. | నా నీడను చూసి నేనే బెదిరాను | చీకట్లో కొన్నిసార్లు మనిషికి తన నీడే భయం కలిగిస్తుంది. మనిషి మనసులో ఉన్న భయమే అందుకు కారణం, నీడ కాదు. అలాగే చాటుగా చెడ్డ పనులు చేసే వారి మనసులో ఎప్పుడు బయటపడి పోతామో అనే భయం ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. అలాంటి వ్యక్తులను ఉద్దేశించిందే ఈ సామెత. |
| 5. | యెద్దు పుండు కాకికి రుచి | ఒకరి కష్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవడం అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. ఎద్దు మూపురంపై ఏర్పడిన గాయాన్ని కాకి తినడాన్ని, క్షణానికోసారి గాయాన్ని కదిలించి పొడుచుకు తినే కాకిని తరమలేక ఎద్దు పడే అవస్థను చూచిన ఏ మనిషో ఈ సామెతను సృష్టించి ఉంటాడు. |
| 6. | గాడిద అందిట - పాటకి నేను, అందానికి మా అప్పా అందిట | ‘అప్ప’ అన్న పదానికి కళింగాంధ్ర మాండలికంలో అక్క అన్న అర్థం ఉంది. లేని గొప్పలు చెప్పుకునేవారు, తామే అందరిలోకీ అధికులమని చెప్పుకునే వారిపట్ల హేళన ధ్వనించే విధంగా చెప్పడానికి ఈ సామెతను వాడతారు. |

| | | |
|---|---|---|
| 7. | రెడ్డొచ్చాడు, మొదలాడన్నాట్ట | పూర్వం గ్రామాల్లో నాట్య ప్రదర్శనలు, హరికథలు వంటివి చేసేప్పుడు ఆ సభకు వచ్చిన ఊర్లోని పెద్దల పేర్లు చెప్పి, వారిని పొగిడి ప్రారంభించేవారు. ఎవరైనా పెద్దలు మధ్యలో వస్తే మళ్ళీ మొదటి నుండి ప్రారంభించమనేవారట. పై సందర్భంలో పుట్టిందే ఈ సామెత. సాగుతున్న పనిని మధ్యలో ఆపి మళ్ళీ కొనసాగించడం అన్నది ఈ సామెత అర్థం. |
| 8. | కోరి అడిగితే కొమ్మెక్కుతారు | డిమాండ్ అండ్ సప్లై అన్న ఆర్థిక సూత్రానికి ఈ తెలుగు సామెతను వ్యాఖ్యానంగా చెప్పవచ్చు. కొనేవారి అవసరాన్ని బట్టీ అమ్మేవారు ధరలను పెంచుతారు. అవతలివారి అవసరాన్ని తమ స్వలాభం కోసం వాడుకునే వారిని ఉద్దేశించి ఈ సామెతను వాడతారు. |

## చతుర్థాంకం, మూడవ స్థలం

| **S. No.** | సామెత | వివరణ |
|---|---|---|
| 9. | చదవేస్తే ఉన్న మతి పోయిందన్నాట్ట | చదివినవారికి లోకజ్ఞానం తగ్గుతుందని ఈ సామెత అర్థం. చదివినవాడి కంటే చాకలి మేలు అన్న సామెతను కూడా ఈ అర్థంలో వాడతారు. |

## చతుర్థాంకం, నాల్గవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 10. | ముదిమికి ముచ్చట్లులావు | ఈ సామెతలో లావు అన్న పదానికి ఎక్కువ అని అర్థం. పూర్వ కాలంలో అరవై ఏండ్లు వచ్చిన దంపతులకు షష్టిపూర్తి, ఎనభై నిండినవారికి సహస్ర చంద్ర దర్శన ఉత్సవం వంటివి ఎక్కువగా చేసేవారు. బహుశా ఈ సందర్భంలోనే ఇటువంటి సామెత ఏర్పడి ఉంటుంది. అరవై లో ఇరవై అన్న సామెతను కూడా ఇదే అర్థంలో వాడతారు. |
| 11. | ఆడింది ఆటా పాడింది పాటా | ఊహ కూడా సరిగా రాని చిన్న పిల్లలు ఏమి చేసినా ముద్దుగానే ఉంటుంది. ఆ వయసులో వారు ఏ ఆట ఆడినా, ఒక కూని రాగం తీసినా పెద్దలకు సంతోషంగానే ఉంటుంది. ఈ సందర్భాన్ని అనుసరించే అవతలివారు ఏమి చేసినా అమోదిస్తారు అన్న అర్థంలో ప్రస్తుత సామెతను ప్రయోగిస్తారు. |

## చతుర్థాంకం, ఐదవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 12. | అడిగితేగాని అమ్మయినా పెట్టదు | ఏ పని సాధించడానికైనా ప్రయత్నం ముఖ్యం. ఫలితం ఏమైనా ముందు ప్రయత్నం చేయడం ముఖ్యం. పిల్లలను ప్రాణంలా చూసుకునే తల్లైనా వారు అడిగితే అన్నం పెడుతుంది. |

| | | |
|---|---|---|
| | | పసిపిల్లలైతే వారి ఏడుపే వారి ఆకలిని తెలియజేస్తుంది. ప్రయత్నం విలువను తెలియజెప్పే సామెత ఇది. |
| 13. | కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది | నిజంగా కడుపు చించుకుంటే పడెది మనకాళ్ళ మీదనే. తనకు తానుగానే నష్టాన్ని కొని తెచ్చుకోవడం అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. |

## పంచమాంకం, ఒకటవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 1. | వల్లకాట్లో రామనాథాయ | ఇదిగో పులి అంటే అదిగో నక్క అనే వార్తొకటి ఆనోటా, యీనోటా ప్రచారంలో కొచ్చి, కడకు అది వట్టి నీలివార్తే అని తేలిం తర్వాత, దెన్ని పుట్టించింది మొదట ఎవరూ అంటే ఎవరు చెప్పగలరు. - ఏ దారిన బొయ్యే, ఏ ఆకాశరామన్నో అనే అర్థానికి సమీపంలో వుండే సామెతగా వుండొచ్చు. (బం. గో. రె. 261). |

## పంచమాంకం, రెండవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 2. | మబ్బులేని పిడుగు పడడం | అనుకోకుండా లేదా ఊహించని ఆపద వచ్చే సందర్భాన్ని ఈ సామెత తెలియజేస్తుంది. |

కొన్నిసార్లు ఆకాశంలో ఏవిధమైన వర్ష సూచన లేకుండానే పిడుగులు పడతాయి. ప్రకృతిని పరిశీలించే మానవ అనుభవాల నుండి ఈ సామెత పుట్టి ఉంటుంది.

## పంచమాంకం, నాల్గవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 3. | నీతికి పోలీసోణ్ణీ ఘూనానికి సాతానోణ్ణి అడగమన్నాడు | సాతాని తమిళం నుండి తెలుగులో చేరిన పదం. "శిఖా యజ్ఞోపవీతములు లేని విష్ణు భక్తులు. సాతిన వాండ్లు or చాతినవాండ్లు" (బ్రౌన్, సి. పి. 2011 : 793). వీరు వేరు వేరు కులాల నుండివచ్చి వైష్ణవులుగా మారినవారు. బ్రాహ్మణాధిక్యం గల ప్రాచీన భారతదేశంలో అన్ని కులాలు కలిసిన ఇటువంటి వారిని తక్కువగా చూసేవారు. అలాగే ఆ కాలానికే పోలీసు శాఖలో అవినీతి పెరిగిపోయింది. ఈ రెండు సందర్భాలు ప్రస్తుత సామెతలో కనిపిస్తాయి. |
| 4. | పెయ్యతోటొచ్చిన ఆవు మేలుకాదా | పెయ్య అంటే "పాలు విడిచిన ఆడు దూడ". (బ్రౌన్, సి. పి. 2011 : 484). ఇటువంటి దూడతో సహా ఆవు దొరికితే అది రైతుకు లాభమే. ఇటువంటి దూడల్ని రైతులు కొంత కాలం పెంచి వయసుకు రాగానే అమ్మేస్తారు. ఇటువంటి అర్థంలోనే నాటకంలో ఈ సామెతను వాడారు. లాభంతోపాటు ఖర్చు చేసిన ధనం |

| | | |
|---|---|---|
| | | కూడా వెనక్కు రావడం అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. |

## పంచమాంకం, ఐదవ స్థలం

| **S. No.** | సామెత | వివరణ |
|---|---|---|
| 5. | తలప్రాణం తోకకిరావడం | ఒక పని సాధించడానికి బాగా కష్ట పడడం అన్న అర్థంలో ఈ సామెతను వాడతారు. |

## పంచమాంకం, ఆరవ స్థలం

| **S. No.** | సామెత | వివరణ |
|---|---|---|
| 6. | తెగించినదానికి సగుడు మోకాలుబంటి | 'కామాతురాణాం న భయం న లజ్జ' అన్న సంస్కృత లోకోక్తికి ఇది తెలుగు రూపం. కాని పనులు చేసే వారికి భయం, సిగ్గు ఉండవనేది ఈ సామెత అర్థం. కాకపోతే తెలుగు రూపం ఆడవారికి సంబంధించిగా మాత్రమే కనిపించడం శోచనీయం. ఇది మగవారి విషయంలోనూ వర్తిస్తుంది. |
| 7. | పిల్లికి చెలగాటం యలక్కి ప్రాణం పోకటా | ఆపదలో ఉన్న వ్యక్తి అసహాయతను, కష్టాన్ని చూసి ఆనందించే వారిని గురించి చెప్పే సామెత ఇది. |

## షష్ఠాంకం, మూడవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 1. | చేసేవి మాఘ స్నానాలూ, దూరేవి దొమ్మరి కొంపలూ | మాఘ మాసంలో చేసే స్నానంతో పాపాలు పోతాయని హిందూ పురాణాలు చెప్తాయి. అటువంటి స్నానం చేస్తూ కూడా రాత్రయితే వేశ్యల ఇళ్ళ(దొమ్మరి కొంపలు)కు వెళ్ళేవారు అని ఈ సామెత అర్థం. పైకి గొప్ప వ్యక్తిలా కనిపిస్తూ చెడుపనులు చేసే వ్యక్తులను ఉద్దేశించి ఈ సామెతను వాడతారు. |

## షష్ఠాంకం, ఆరవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 2. | తనకు మాలిన ధర్మమా? | ముందు తనవారు, తన కుంటుంబం సంగతి ఆలోచించుకుని తరువాత ఇతరుల సంగతి పట్టించుకోమని ఈ సామెత అర్థం. ఒక రకంగా స్వార్థం మనిషికి అవసరమని చెప్తే, మరొక రకంగా తన ఊరు, ప్రాంతం బాగు చేసుకుని తరువాత దేశ ప్రగితికి పాటుపడాలనే రెండర్థాలనూ ఇస్తుంది. |



==================================================================
Language in India www.languageinindia.com ISSN 1930-2940 19:6 June 2019
AVVK CHAITANYA
A Study of Idioms and Proverbs Translation in *Kanyasulakm* Drama
(From English and Hindi Translations) – M.Phil. Dissertation in Telugu

## సప్తమాంకం, ఆరవ స్థలం

| S. No. | సామెత | వివరణ |
|---|---|---|
| 1. | మంచికి లోకం గుడ్డి,చెడ్డ వెతకడానికి చారెడు కళ్ళు | లోక స్వభావాన్ని వివరించే సామెత ఇది. సాధారణంగా చెడును గుర్తించినంత తొందరగా సమాజం మంచిని గుర్తించదు. ఈ విషయాన్నే ప్రస్తుత సామెత వివరిస్తుంది. |

# వాడుకున్న పుస్తకాల పట్టిక: (Bibliography)


1. కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014 . ***తెలుగు భాషా చరిత్ర***. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
2. గోపాలకృష్ణ, పడాల. 2009. ***ఇంగ్లీషులోని పదబంధ క్రియలు – పరిశీలన***. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యలయానికి సమర్పించిన సిద్ధాంత గ్రంథం.
3. గోవిందరాజు, చక్రధర్. 1998. ***అనువదించడం ఎలా?*** హైదరాబాదు: మీడియా హౌస్ పబ్లికేషన్స్.
4. చక్రధరరావు, ఎల్. 1992. ***కన్యాశుల్కం – విజయనగర మాండలికం(వ్యాసం)***. విశాఖపట్నం: వెలుగు ప్రచురణ- నూరేళ్ళ కన్యాశుల్కం సంకలనం, పేజీ నెం. 88-92.
5. చార్లెస్ ఫిలిప్, బ్రౌన్. 2012. ***బ్రౌణ్య తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు***. విజయవాడ: విక్టరీ పబ్లికేషన్స్.
6. నరసింహమూర్తి, యు. ఎ. 2014. ***తెలుగు వచన శైలి***. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ.
7. నారాయణరావు, వెల్చేరు. 2008. ***తెలుగులో కవితా విప్లవాల స్వరూపం***. హైదరాబాదు: తానా ప్రచురణ.
8. నారాయణరావు, వెల్చేరు. జనవరి 2006. ***అనువాదాలు - అపవాదాలు***. ఈమాట ఆన్‌లైన్ జర్నల్(వ్యాసాలు), 1-3.
9. భార్గవీరావు. 2006. ***సాహిత్యానువాదం- ఒక పరిశీలన***. హైదరాబాదు: పాంచజన్య పబ్లికేషన్స్.
10. భీంసేన్, నిర్మల్. 2000. ***అనువాదశాస్త్రం***. హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.

11. యజ్ఞన్నశాస్త్రి, సోమంచి. 1992. ***కన్యాశుల్కం నాటక ప్రదర్శన – కొన్ని సమస్యలు(వ్యాసం).*** విశాఖపట్నం: వెలుగు ప్రచురణ- నూరేళ్ళ కన్యాశుల్కం సంకలనం, పేజీ నెం. 83-85.
12. రవి కళ్యాణ చక్రవర్తి, ఆరేమండ. 2006. ***కోస్తాజిల్లాల సామెతలు- నుడికారాలు: పరిశీలన.*** హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత గ్రంథం.
13. రవికృష్ణ, మోదుగుల(సంపా.). 2012. ***నా యెఱుక(శ్రీ ఆదిభట్ల నారాయణదాసు స్వీయ చరిత్ర).*** గుంటూరు: మిత్రమండలి ప్రచురణలు.
14. రాధాకృష్ణ, బూదరాజు. 2006. ***అనువాద పాఠాలు.*** హైదరాబాదు: మీడియాహౌస్ పబ్లికేషన్స్.
15. రామకృష్ణ, తుమ్మల. 2013. ***గిరీశం అద్భుతసృష్టి*** (మూడు యాభయిల మన గురజాడ సంకలనంలోని వ్యాసం).
16. రామచంద్రారెడ్డి, రాచమల్లు. 2011. ***అనువాద సమస్యలు.*** హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
17. రామనరసయ్య, టి. వి. 2006. ***తెలుగు సామెతలు.*** హైదరాబాదు: తెలుగువిశ్వవిద్యాలయము.
18. విజయలక్ష్మి, మూలె. 1999. ***తెలుగు జాతీయాల కోశం.*** తిరుపతి: యమ్బి యమ్మార్ పబ్లికేషన్స్.
19. వెంకటరమణ, జి. 2009. ***కన్యాశుల్కం పద ప్రయోగ వైచిత్రి.*** హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం.
20. వెంకటప్పయ్య, వెలగా. 2013. ***తెలుగు జాతీయాలు.*** విజయవాడ: నవరత్న బుక్ హౌస్.
21. వేంకటావధాని, దివాకర్ల. యశోదారెడ్డి, పి. కోదండరామిరెడ్డి, మరువూరు. 2007. ***తెలుగు సామెతలు.*** హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం.

22. వెంకటేశ్వరరావు, నార్ల. విద్వాన్ విశ్వం. కోదండరామయ్య, తిమ్మావజ్ఝల. 1963. ***పదబంధ పారిజాతము.*** హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.
23. వెంకటేశ్వర రావు, వేలూరు. సెప్టెంబరు 2007. ***కన్యాశుల్కం మళ్ళీ ఎందుకు చదవాలంటే.*** ఈమాట ఆన్‌లైన్ జర్నల్(సమీక్షలు), 1 - 6.
24. వేదవతి, సి. 1983. ***సామెత.*** హైదరాబాదు: స్పందన సాహితీ సమాఖ్య ప్రచురణ.
25. శ్రీ శ్రీ. 1951. ***మన గురజాడ.*** హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
26. శేషేంద్రశర్మ, గుంటూరు. మారుతిరావు, గొల్లపూడి. 1960. ***విశ్వసాహిత్యంలో కన్యాశుల్కం(వ్యాసం).*** ఆంధ్రప్రభ-అక్టోబరు 27, పేజీ నెం. 5-6.
27. సీతారామాచార్యులు, బహుజనపల్లి. 2012. ***శ్రీ శబ్దరత్నాకరము***. Chennai: Asian Educational Servic.

ఇంగ్లీషు నుండి:

28. Ayoto, J. 2006. ***Idioms***. Elseveir Ltd. 518-521.
29. Burton Egbert Stevenson. 1948. ***The Home Book of Proverbs, Maxims and Familiar Phrases***. New York: Macmillan Company.
30. Catford, J. C. 1965. ***A Linguistic Theory of Translation***. London: Oxford University Press.
31. Langenscheidt-Longman. 1995. ***Longman Dictionary of Contemporary English***. Harlow: Longman Group Ltd.
32. Larson, L. 1984. Meaning based Translation. New York: University Press of America.

33. Meider, W. 1985. ***Proverbs: A Handbook***. London: Greenwood Press.

34. Merriam-Webster. 2003. ***Merriam-Webster's Collegiate Dictionary***. U.S.A.: Merriam-Webster, Incorporated.

35. Mohammad Reza Bateni. December 2010. ***Collocations and Idioms and their Translatability***. Iran: Iraniyan Studies, Vol. 43, number 5.

36. Monireh Akbari. 2013. ***Strategies for Translating Idioms***. Iran: Journal of Academic and Applied Studies. (Vol. 3/8).

37. Moon Rosamund. 1998. ***Fixed Expressions and Idioms in English: A Corpus based approach***. Oxford: Clarendon Press.

38. Narayana Rao, Velcheru. 2011. ***Girls for Sale (Kanyasulkam)***. New Delhi: Penguin Classics.

39. Newmark, P. 1988. ***A Textbook of Translation***. New York: Prentice Hall.

40. Norick, N. R. 1985. ***How Proverbs Mean? Semantic Studies of Proverbs.*** Amsterdam: Mouton.

41. Raymond Van Den Broeck. 1981. ***The Limits of Translatability Exemplified by Metaphor Translation***. Poetics Today, Vol. 2:4, 73-87.

42. Trench, C. R. 1853. ***On the Lessons in Proverbs***. New York: Redfield Publishing.

## హిందీ నుండి:

43. दक्षिणामूर्ती, एन. एस. 1966. ***हिन्दी और तेलुगु कहावतों का तुलनात्मक अध्ययन***. मैसूर: लेकख का प्रकाशन.

44. नरसिंहाराव, के. वी. वी. एल. 1975. ***तेलुगु और हिन्दी लोकोक्तियाँ.*** मैसूर: भारतीय भाषा संस्थान.

45. प्रतिभा अग्रवाल. 1988. ***हिन्दी मुहावरे.*** दिल्ली: नेशनल पब्लिषिंग हाउस.

46. मृत्युंजाय कुमार सिंह. 2011. ***छातेओपयोगी मुवहारा कोश.*** दिल्ली: कल्पना प्रकाशन.

47. शर्मा, एम. बी. वि. ऎ. आर.1988. ***कन्या शुल्क.*** हैदराबाद: आन्ध्र प्रदॆश हिन्दी अकादमी.